సమావేశము – VIII
వాల్యూము – 2
నెం. 3

వెల : రూ. 27-00
7 నవంబరు, 2017
మంగళవారం,
(శక సం. 1939,
కార్తీక – 4)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 17
1. వాయిదా ప్రతిపాదన
2. ప్రత్యేక ప్రస్తావనలు
3. పిటిషన్
4. ప్రకటన

III. లఘు చర్చ : ... 19
"కె.సి.ఆర్. కిట్ల" గురించి

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము - ఎనిమిదవ రోజు)

## మంగళవారం, నవంబరు 07, 2017

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైంది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

**మిస్టర్ ఛైర్మన్ :-** సభకు నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్.

**శ్రీ ఎన్. రామచంద్రరావు (పట్టభద్రుల నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, తమరికి వాయిదా తీర్మానం ఒకటి అందజేశాను. ఈరోజు నిరుద్యోగ సమస్య మీద బయట చాలా మంది యువకులు ధర్నాలో ఉన్నారు. నిన్న రాత్రి నుంచి వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారు. దయచేసి ఆ వాయిదా తీర్మానం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:-** మొన్న జరిగిన బిఏసి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకే సభ జరగవలసి ఉంటుంది. కాబట్టి, ప్రశ్నోత్తరాల తరువాతనే ఏదైనా సబ్జెక్టు గురించి మాట్లాడాలి.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు:-** అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య. రాత్రి నుంచి చాలా మందిని అరెస్టు చేస్తున్నారు.

**మిస్టర్ ఛైర్మన్:-** ఏదైనా క్వశ్చన్ అవర్ తరువాతే.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు :** అధ్యక్షా, నాకు వాయిదా తీర్మానానికి అనుమతి ఇవ్వనందుకు నేను వాకౌట్ చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ ఎన్. రామచంద్రరావు గారు సభ నుండి వాకౌట్ చేయడం జరిగింది.)

### I. ప్రశ్నోత్తరాలు

**మిస్టర్ ఛైర్మన్ :** ప్రశ్న నెం.2185...

**హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ జామ్‌లు**

ప్రశ్న నెం.2185(71)

సర్వశ్రీ ఎన్. రామచంద్ర రావు,కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, పూల రవీందర్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు నగరంలోని అనేక ప్రాంతాలలో రోజు రోజుకి భారీగా ట్రాఫిక్ జాములు పెరుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి;

(ఇ) సమస్యను పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యల వివరాలేమిటి?

గౌరవనీయులైన హోంశాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) ప్రతీ రోజు దాదాపు 850 కొత్త వాహనాలను అదనంగా చేర్చడం, రవాణా మార్గాలు తగినన్ని లేకపోవడం, పాడయిపోయిన రోడ్లు, కొనసాగుతున్న మెట్రో రైలు పనులు మొదలైనవి ట్రాఫిక్ రద్దీకి ప్రధాన కారణాలు.

(ఇ) ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి అనేక చర్యలను తీసుకోవడమయింది. రద్దీ సమయాలలో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను అదుపు చేయడానికి బదులు ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేయడంపై దృష్టి సారిస్తున్నారు. రవాణా మార్గాల విస్తరణ, రోడ్ల మరమ్మత్తులు మున్నగు పనులను చేపట్టడానికి సంబంధిత శాఖలకు విషయాన్ని తెలియజేయడమయింది.

**శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజకవర్గం- వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):-** అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందరం చూస్తూనే ఉన్నాం. ఈ మూడున్నర సంవత్సరాలలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు గౌరవ మంత్రిగారు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. గత సమావేశాలలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళినప్పుడు వెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు గౌరవ మంత్రిగారు ఎల్.బి.నగర్‌లో అండర్‌పాసింగ్ కొరకు ప్రయత్నాలు చేస్తున్నారు. మన హైదరాబాద్‌లో చాలా చోట్ల ట్రాఫిక్ జంక్షన్లు

ఉన్నాయి. ఉదాహరణకు ఉప్పల్, కొంపెల్లి చౌరస్తాలలో బాగా రద్దీగా ఉండడం వల్ల కాలుష్య సమస్య వస్తుంది. కాబట్టి, రోడ్ల వెడల్పును పెంచుతూ, రోడ్డును ఫుట్‌పాత్ వరకు విస్తరించాలని, అదేవిధంగా కొత్త టెక్నాలజీని ఉపయోగించి, ఎక్కడైతే వాటర్ మ్యాన్‌హోల్స్ ఉన్నాయో, వాటిని నీరు నిలిచే ప్రదేశంలో ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:-** అధ్యక్షా, జిహెచ్‌ఎంసి పరిధిలో దాదాపు 53 లక్షల వాహనాలు ఉన్నాయి. రోజుకు దాదాపు 850 కొత్త వాహనాలు రోడ్డు పైకి వస్తున్నాయి. ప్రతి సంవత్సరం 10 శాతం వాహనాలు పెరుగుతున్నాయి. ఈ రద్దీని తట్టుకోవడానికి, ట్రాఫిక్ సులభంగా సాగడానికి ట్రాఫిక్ పోలీస్ అనేక చర్యలు తీసుకుంటోంది. అవసరం లేని జంక్షన్లు మూసివేయడం, యు-టర్న్‌లు పెట్టడం జరిగింది. దానివల్ల ట్రాఫిక్ చౌరస్తాలలో ఆగకుండా యు-టర్న్ తీసుకొని సాఫీగా పోయే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. జిహెచ్‌ఎంసి సమన్వయంతో ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ఫుట్‌పాత్‌ల మీద ఉన్న అక్రమ దుకాణాలను తొలగించే విధంగా చేస్తున్నారు. ట్రాఫిక్, ఫుట్‌పాత్‌లను క్లియర్ చేస్తున్నాం కాని, ఉద్యోగాలు లేక కొన్ని సెంటర్లలో కొంతమంది ఫుట్‌పాత్‌ల మీద జీవనోపాధి చేసుకొని బ్రతుకుతున్నారు. ఇవ్వాళ వారి దుకాణాలను తీసివేయాల్సిన పరిస్థితి వస్తోంది. వారి కొరకు వేరే స్థలాన్ని కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

అలాగే రెగ్యులర్‌గా రోడ్లపై అక్రమ పార్కింగులను తొలగించడం జరుగుతోంది. రద్దీ సమయాలలో ట్రాఫిక్ సాఫీగా సాగించడానికి ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనల అమలు కంటే, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. చాలా వరకు 80శాతం సిసి కెమెరాల ద్వారానే గుర్తించడం జరుగుతోంది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నగరంలో వాహనాలను రోడ్డుపై ఆపి, జరిమానాలను కట్టించుకునే పద్ధతికి పూర్తిగా స్వస్తి చెప్పడం జరిగింది. ఇంతకుముందు రోడ్డుపై ట్రాఫిక్‌ను ఆపి, చలానా వేసే పద్ధతి ఉండేది. ఇవ్వాళ అటువంటి పరిస్థితి లేదు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి జంపింగ్ చేసినట్లయితే, వారిని సిసి కెమెరాల ద్వారా గుర్తించి, ఇంటికి చలానా పంపించడం జరుగుతుంది. తర్వాత వారు బ్యాంకులకు వెళ్లి చలానా కట్టుకుంటారు.

ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి Hyderabad Traffic Integrated Management System ను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ విభాగం ఆధునికీకరణ కొరకు తగిన నిధులు కూడా కేటాయించడం జరిగింది. దాదాపు రూ.700 కోట్ల అంచనాలతో సిటీ వైడ్ నిఘా వ్యవస్థను, ఇంటలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. జిహెచ్‌ఎంసి దాదాపు రూ.1,200 కోట్ల అంచనాలతో రోడ్ల అభివృద్ధిని చేసే కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది.

జంక్షన్లలో మల్టిపుల్ రోడ్ల మార్గాలను, ముఖ్యమైన రోడ్లపై స్కైవేస్, ఫ్లైఓవర్‌లను ఏర్పాటు చేసే, ప్రతిపాదనలను తయారు చేయడం జరిగింది. కొన్ని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు తీసుకున్న వివిధ చర్యల వల్ల, ఒక సంవత్సర కాలంలో గంటకు 18 కిలోమీటర్లుగా ఉన్న వాహనాల సరాసరి వేగం, గంటకు 27 కిలోమీటర్ల సరాసరి వేగానికి పెరిగిందని ఓలా క్యాబ్ వారి సర్వే ద్వారా తెలిసింది. మిగిలిన మెట్రో పాలిటన్ నగరాలతో పోల్చి చూస్తే చాలా మెరుగ్గా ఉన్నది. ఈ మధ్యనే నేను, లేబర్ మినిస్టర్ గారితో మీటింగు ఉంటే బెంగుళూరు వెళ్లడం జరిగింది. అక్కడ ఎక్కువ ట్రాఫిక్ ఇబ్బంది ఉంది. దానికన్నా మన రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో చాలా మెరుగ్గా ఉంది. బొంబాయి 21.6, బెంగుళూరు 21.4, పూణే 21.9, కోల్‌కత్తా 21.2, చెన్నై 19.6, న్యూఢిల్లీ 26.6 సరాసరి వేగం ఉంటే, మన తెలంగాణలో గంటకు 27 కిలోమీటర్ల స్పీడులో వాహనాలు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయంలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు అమెరికాలో ఉన్న డల్లాస్ పట్టణం మాదిరిగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఫ్లైఓవర్, స్కైవేలను కట్టి సిగ్నల్ లేని ట్రాఫిక్ చేయడానికి పూర్తిగా ప్రయత్నాలు ప్రభుత్వం తరఫున జరుగుతున్నాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ట్రాఫిక్ సాఫీగా సాగడానికి అవరోధాలు ఉన్న ప్రాంతాలు 70, రోజుకు హైదరాబాద్‌లో కొత్తగా వస్తున్న వాహనాలు 850, రోడ్డుపై గుంతలు 191, దెబ్బతిన్న రోడ్లు 172, నీరు నిలుస్తున్న రోడ్డు మార్గాలు 116, మెట్రో రైలు పనులు 16 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న చర్యలకు విస్తరించిన రోడ్లు 8, అభివృద్ధి చేసిన జంక్షన్లు 20, 7 జంక్షన్లలో 8 ఫ్రీ లెఫ్ట్ టర్న్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. క్లోజ్ చేసిన స్నిగల్స్ మరియు జంక్షన్లు 14, మొట్టమొదటిసారిగా యు-టర్న్ తీసుకున్నవి 28,

క్లోజ్ చేసిన సిగ్నల్ లేని జంక్షన్లు 15, మొదలు పెట్టిన యు-టర్న్‌లు 19.

అధ్యక్షా, మెహిదీపట్నం రోడ్డు మార్గంలో సెట్‌విజన్ ఆప్టికల్స్ వద్ద, నాంపల్లి రైల్వేస్టేషన్ వెళ్లే మార్గంలో ఏక్‌మినార్ మసీదు వద్ద, హైదరాబాద్ వెళ్లే మార్గంలో చంచల్‌గూడ వద్ద, బేగంపేట్‌లోని షాపర్స్ స్టాప్ వద్ద, సికింద్రాబాద్ నుండి బేగంపేట్ వెళ్లే మార్గంలో St. Ann's హైస్కూల్ వద్ద, అమీర్ పేట వెళ్లే మార్గంలో షాలీమార్ జంక్షన్ వద్ద, గాంధీ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ముషీరాబాద్ జంక్షన్ వద్ద, తిరుమలగిరి క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద అవరోధంగా ఉన్న హైటెన్షన్ ఎలక్ట్రికల్ టవర్‌ను ట్రాన్స్‌కో వారితో వేరే ప్రాంతానికి మార్చడం ద్వారా ట్రాఫిక్ సులభంగా వెళ్లడానికి ఆ జంక్షన్లను అభివృద్ధి చేయడం జరిగింది. ఈ ప్రాంతాలలో రోడ్ల విస్తరణ పనులు చేపట్టడానికి GHMC వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కో-ఆర్డినేషన్‌తో పని చేయడం కూడా జరుగుతోంది.

అదేవిధంగా ఇతర అవసరమైన ప్రాంతాలలో ఆర్ & బి వారితో విస్తరణ పనులు చేపట్టాలని కంటోన్మెంట్ బోర్డును కోరడం జరిగింది. మలక్‌పేట, రాణిగంజ్ వద్ద బ్రిడ్జీల క్రింద ఉన్న రోడ్ల విస్తరణను కూడా చేపట్టాలని కోరడం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ వారి చొరవతో GHMC వారు 20 జంక్షన్లను అభివృద్ధి చేయడం జరిగింది. రోడ్డుపై నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేపట్టడం, గుంతలు పూడ్చడం, దెబ్బతిన్న రోడ్లను రిపేరులు చేసే పనులను GHMC చేపట్టింది. ఆ విధంగా ప్రత్యామ్నాయ మార్గాలను, బస్ స్టేషన్లను ఫ్రీ లెఫ్ట్ అభివృద్ధి కూడా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ విధంగా దేశంలో ఉన్న పెద్ద నగరాలలో కన్నా, మన హైదరాబాద్‌లో ట్రాఫిక్ సాఫీగా పోతోంది. ఎవరైనా చలాను వేసిన కానిస్టేబుల్ లేదా సబ్‌ఇన్‌స్పెక్టర్‌తో వాదనకు దిగితే, అది బాడీ కెమెరాలో నోట్ అవుతుంది. సబ్‌ఇన్‌స్పెక్టర్ గనుక మిస్‌బిహేవ్ చేస్తే, అదికూడా బాడీకెమెరాలో నోట్ అవుతుంది. ఆ విధంగా స్లిప్పులు ఇచ్చే సిస్టంని తీసేసి సిసి కెమెరాల ద్వారా వచ్చిన దానిమీదనే వారు కోర్టుకు వెళ్లి చలాన కట్టుకుంటారు. ఈ విధంగా హైదరాబాద్ నగరాన్ని ఒక పెద్ద విశ్వ నగరంగా మార్చేందుకు మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. క్యాబినెట్‌లో నిర్ణయం కూడా తీసుకొని రోడ్లను వెడల్పు చేసి, సిగ్నలింగ్ వ్యవస్థను అభివృద్ధి పరచి, అన్ని విధాల ట్రాఫిక్ సాఫీగా సాగేలా కృషిచేయడం జరుగుతోందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ టి. సంతోష్ కుమార్ (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో ఉన్న చైతన్య, నారాయణ వంటి ప్రైవేటు కళాశాలలు చాలా ఉన్నాయి. అవి మెయిన్ రోడ్ మీద కాకుండా సందులలో ఉన్నాయి. అక్కడ విద్యార్థులు, ఉపాధ్యాయులు వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల వచ్చి పోయే వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతోంది. కాబట్టి, వచ్చే అకాడమిక్ ఇయర్‌కు ముందు పార్కింగ్ చేసుకోవడానికి స్థలం ఉంటేనే వారికి అనుమతి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

**SRI MOHAMMED ALI SHABBIR (ASSEMBLY CONSTITUENCY):-**

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب بہت بہت شکریہ! ہوم منسٹر صاحب نے ہمارے بہت ہی سینئر قائد نے کہا کہ حیدرآباد میں Traffic Per Hour 27km کی اسپیڈ سے چل رہی ہے، یہ بہت خوشی کی بات ہے۔ اگر آپ اجازت دیں تو میں منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ ہم کونسل سے نکل کر بنجارا ہلز آپ کے گھر تک جائیں گے اور اس دوران اگر دس کلومیٹر کی اسپیڈ سے کاٹا دوڑتا ہے تو ہوم منسٹر صاحب جو سزا دینگے اس بھگتنے کیلئے میں تیار ہوں۔ کوئی ایک ایسی سڑک کی نشاندہی کریں جو بغیر گڑھے والی ہو؟ ہوم منسٹر صاحب نے خود ہی کہا کہ سی ایم صاحب اس شہر کو Dallas کے type کا انٹرنیشنل سٹی بنانا چاہتے ہیں۔ ساڑھے تین سال ہو گئے Dallas کہاں ہے؟ کسی کو نہیں معلوم۔ اور پرانے شہر کو استمبول بنائیں گے، پھر استمبول کدھر گیا؟ Dallas کدھر گیا؟ ابھی یہ مہینے میں ہم نے سنا کہ چارمینار کو گولڈن ٹیمپل بنایا جائیگا۔ وہ گولڈن ٹیمپل کب بنے گا؟ کیسے بنے گا؟ چارمینار جا کر گولڈن ٹیمپل کیسے ہوگا؟۔ اس کے بعد موسی کے بارے میں کہا کہ موسی ندی کو سابرمتی کی طرح بنائیں گے، تو یہ تمام باتیں صرف سننے کے لئے بہت اچھی ہیں، لیکن عمل میں کہاں ہے؟۔ ساڑھے تین سال میں ایک فلائی اُوور نہیں بنا، ایک اسکائی اُوور نہیں بنا، ایک سڑک نہیں بن سکی۔ ایک سڑک تک صحیح ہے اور نہ بغیر گڑھے والی کوئی سڑک ہے تو یہ کیسے شہر develop ہوگا؟ حیدرآباد شہر کے لیے تعلق سے آپ جانتے ہیں ہم لوگوں نے آج ORR آوٹر رنگ روڈ پورے ہندوستان کے اندر دس بارہ 4+4 سروس روڈ دو اور دو چار، بارہ روڈ یعنی 162 km کی سڑک بنا کر ہسٹری بنائے ہیں اور تین سال کے اندر راجیو گاندھی انٹرنیشنل ایرپورٹ بنایا گیا۔ P.V Narsimha Rao Flyover گیارہ کیلومیٹر یہ بھی پورے تلنگانہ میں کہیں نہیں ہے اس طریقہ سے برج بنائے گئے۔ تو میں یہ چاہتا ہوں کہ صرف بولتے بولتے تین سے ساڑھے تین سال ہو گئے، وہ Dallas کہاں ہے؟ Dallas کے روڈ اور استمبول کی خوبصورتی یہاں کب آئے گی؟ یہی ہمارا سوال ہے۔

**SRI SYED AMINUL HASAN JAFRI (LOCAL BODIES-HYDERABAD):-**

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): شہر میں ہر جگہ Traffic Problem ہے جہاں میٹرو کے بڑے پیمانے پر کام چل رہے ہیں وہاں پر دقت پیش آرہی ہے اور ایک چیز Traffic Police Station اور دوسرے جو پولیس اسٹیشن ہیں ان کے پاس اور Major Roads کے اوپر Peek hours میں، Brackets لگا کر پولیس Special drive کر رہی ہے جس سے Traffic flow متاثر ہو رہا ہے مگر پولیس اس کا لحاظ کئے بغیر Road Challans کرتے ہوئے ہزاروں میں رقم اکٹھا کر رہی ہے ۔ اس طریقہ سے 9,000-10,000 چالان ہر دن ہو رہے ہیں اور اس کیساتھ ساتھ روزانہ 9-10 Lakhs points collect ہو رہے ہیں ۔ ٹرافک پولیس خود Special Drive کے نام پر ٹرافک مسائل پیدا کر رہی ہے ۔ دوسری چیز یہ ہے کہ Traffic Management ج ٹرافک کانسٹبل اور ہوم گارڈس کر رہے ہیں ۔

جس جگہ میٹرو ریل کا کام چل رہا ہے وہاں پر میٹرو کے ورکرس ہوم گارڈ کے یونیفارمس پہن کر ٹرافک regulate کر رہے ہیں ۔ اگر کوئی Accident ہوا تو کون ذمہ دار ہوگا؟ اس لئے ان مقامات پر Traffic Constables رہنا چاہئے ۔ ہر کس و نہ کس کو Traffic Management کی ذمہ داری دینا ٹھیک نہیں ہے ۔ penality system یہاں پر introduce کیا گیا ۔ اگر 12 penalties جمع ہوتے ہیں تو آپ کا یکم جولائی سے launch ہوا ۔ penality system کے تحت اب تک کتنے لوگوں کے Driving Licence Suspend کئے گئے؟ اور اس پر کیا Action لیا گیا؟ اس سے واقف کرائیں ۔ شکریہ!

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ ఎల్‌ఓపి గారు అమెరికాలో డల్లాస్ పట్టణం గురించి ప్రస్తావించారు. తరువాత వారు నాతో వస్తే, ఇద్దరం కలిసి బంజారాహిల్స్‌కు వెళ్లి, రోడ్ల మీద వాహనాలు ఎంత స్పీడుగా వెళుతున్నాయో చూపిస్తాను. భారతదేశంలో ఓలా క్యాబ్ పెద్ద సంస్థ. ఇప్పటికే హైదరాబాద్‌లో ఓలా క్యాబ్‌లు తిరుగుతున్నాయి. ఓలా క్యాబ్ వారు చేసిన సర్వే ద్వారా ప్రభుత్వం చెప్పడం జరిగింది.

تم لوگ دس سال تک سرکار میں رہے مگر کیا' کچھ نہیں ۔ آج ہم لوگ کر رہے ہیں' اس کے باوجود آپ ہم پر تنقید کر رہے جبکہ سابق میں آپ راج شیکھر ریڈی کی گورنمنٹ میں منسٹر رہ چکے ہیں ۔ اس وقت آپ نے کیا کیا؟ ہم نے کیا کیا؟ اس کو پبلک اچھی طرح سے جانتی ہے ۔ یہاں پر political کرتب بازیاں کرنا ٹھیک نہیں ۔ حیدرآباد بھر میں گھوم کر آئیں گے ۔ سب کچھ اچھا ہے تو ٹھیک ہے ورنہ میں Resign کرتا ہوں ۔ I challenge ۔ آپ سب کے ساتھ میں بھی چلتا ہوں، چلو ہم دونوں پورے ملک کا دورہ کریں گے ۔ تمام شہروں میں گھومیں گے کلکتہ، بنگلور، ممبئی جائیں گے ۔ حیدرآباد سے بدتر ہے یا حیدرآباد سے اچھا ہے دیکھیں گے ۔۔۔

شبیر علی صاحب سے یہ کہنا چاہتا ہوں کہ گورنمنٹ آتے ہی سب کام ایک دم سے نہیں ہو سکتے ۔ ہماری حکومت تو تین سال کی ہے ۔ ابھی پائے، پائے چل رہی ہے ۔ تم لوگوں نے تلنگانہ کو (xxx) کر کے رکھ دیا تھا' ہم کیا کریں گے؟ پھر بھی ہم ریاست کو Dallas کی طرح develop کرنے کی کوشش کر رہے ہیں' اس کیلئے تو وقت لگے گا ہی ۔۔۔

**10.20 ఉ.** నా వైపు ఒక వేలు చూపిస్తే వారి వైపు నాలుగు వేళ్లు చూపిస్తాయి. ఈ విషయాలన్నీ ఎవరికీ తెలియని విషయాలు కావు. వారు అప్పుడు అధికారంలో ఉన్నారు, మేము ఇప్పుడు అధికారంలో ఉన్నాము. ఎవరు ఏం చేశారో రేపు ప్రజలు ఇచ్చే తీర్పును బట్టి అర్థం అవుతుంది.

**మిస్టర్ ఛైర్మన్:–** నిన్నటి రోజు కూడా సభలో విజ్ఞప్తి చేశాను. సభ్యులు ఆవేశాలు పెంచుకొని రాజీనామా చేస్తాననడం మంచి పద్ధతి కాదు. ప్రజల చేత ఎన్నుకోబడ్డారు కాబట్టి, ప్రజా సమస్యల కోసం ప్రయత్నం చేయండి. ఇలాంటి ఛాలెంజ్‌లు సభలో చేయవద్దని తెలియజేస్తున్నాను.

*** అనే పదాన్ని ఒకరి మీద ఒకరు ఉపయోగించడం మంచిది కాదు. దానిని నేను పరిశీలించి వాడకూడని పదం అయితే రికార్డుల నుండి తొలగించబడుతుందని మీకు తెలియజేస్తున్నాను.

**(అంతరాయం)**

మినిస్టర్‌గారు ఛాలెంజ్ చేసింది అన్ పార్లమెంటరీ పదమా లేక వ్యక్తిగత ఆరోపణ అన్న విషయాన్ని రికార్డులను పరిశీలించి దానిని తొలగించడం జరుగుతుంది. దాని గురించి మరలా మాట్లాడవద్దు.

## కంతనపల్లి బ్యారేజి ప్రదేశాన్ని తుపాకుల గూడెంకు మార్చుట

ప్రశ్న నెం. 2292 (72)

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు:–గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కంతన పల్లి బ్యారేజీ ప్రదేశాన్ని తుపాకులగూడెంకి తరలించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి;

(ఇ) ఆ విధంగా తరలించడంలో సమకూరారే ప్రయోజనాలు ఏమిటి;

(ఈ) ఎప్పటిలోగా పనులను పూర్తి చేయడమవుతుంది?

*** Expunged as ordered by the Hon'ble Chairman.

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు):- (అ) అవునండీ.

(ఆ) కంతనపల్లిలో మొదట తలపెట్టిన బ్యారేజీ ప్రదేశం వద్ద ఈ క్రింద తెలిపిన గ్రామాలు, భూములు ముంపుకు గురి అయ్యే అవకాశం ఉన్నది.

(1) ముంపుకు గురి అయ్యే గ్రామాలు - 4 పూర్తిగాను, 13 పాక్షికంగాను

(2) భూసేకరణ - 11,000 ఎకరాలు

(3) అటవీ భూమి - 250 ఎకరాలు

గ్రామాలు ముంపుకు గురి కాకుండా, భూసేకరణను వీలైనంత వరకు తగ్గించడానికి, అటవీ ప్రాంతాన్ని మళ్లించడానికి గాను తుపాకులగూడెం ప్రాంతానికి బ్యారేజీని తరలించడమయింది.

(ఇ) బ్యారేజి ప్రదేశాన్ని మార్చినందువల్ల, ఆదివాసీల జీవనానికి హాని కలిగే భూసేకరణ ప్రక్రియను మరియు పునరావాస చర్యలను నివారించవచ్చు. అంతేకాకుండా రూ.224.00 కోట్ల మొత్తం ప్రభుత్వానికి మిగులుతుంది.

(ఈ) ఒప్పందం ప్రకారం బ్యారేజి పనులు సెప్టెంబరు, 2018 నాటికి పూర్తి అవుతాయని ఆశించడమయింది.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా వివరంగా సమాధానం ఇచ్చారు. సంతృప్తికరంగా ఉందని తెలియజేస్తున్నాను. ప్రధానంగా 11000 ఎకరాల ముంపు తగ్గించారు కదా! దీని వలన ఎన్ని కుటుంబాలు రక్షించబడినవి? తుపాకులగూడెం దగ్గర తీసుకోవడం వలన బ్యారేజ్ పొడవు ఏమన్నా తగ్గిందా? దీని వలన వరద వచ్చినప్పుడు ఏమన్నా ఇబ్బందులు కలుగుతాయా?

**డా. పల్లా రాజేశ్వర రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రీ-డిజైనింగ్ ద్వారా వేగంగా జరుపుతున్న పనులకు టిఆర్ఎస్ ప్రభుత్వం తరఫున స్వాగతిస్తూ వారు ఇచ్చిన సమాధానాలలో కొన్ని అనుమానాలు ఉన్నాయి. వాటిని తీర్చవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

గతంలో అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. వాటిని వివరిస్తే బాగుంటుంది. ఛత్తీస్‌ఘడ్‌తో మనకు అంతర్‌రాష్ట్ర వివాదం ఉందని తెలిపారు. ఇంతకు ముందు ఉన్న కంతనపల్లి 11,000 ఎకరాలకే కాకుండా వారు పోరాటాలు చేస్తున్నారని చెప్పినారు. పోలవరంతో అనేక గ్రామాలు ముంపునకు గురవుతుంటే ఈ కంతనపల్లి ద్వారా ఎన్ని గ్రామాలు, ఎన్ని కుటుంబాలు ముంపునకు గురవుతున్నాయి? ఎంతమందిని రక్షించగలుగుతారని శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లుగారు అడగడం జరిగింది. ఆయకట్టు పెరుగుతుందని చెప్పారు ఎంత ఆయకట్టు పెరుగుతుంది? ఆయకట్టు పెరుగుదల కోసం గతంలో 38.5 టిఎంసి.ల నీటిని మాత్రమే ఉపయోగించే అవకాశం ఉండేది. ఇప్పుడు 60 టిఎంసిల వరకు తీసుకుపోవడం అనేది వాస్తవమేనా? 38.5 టిఎంసి.ల నుండి 60 టిఎంసిల వరకు పెంచడానికి ఏవిధంగా కృషి చేస్తున్నారు? అదే విధంగా విద్యుత్తును ఉత్పత్తి చేస్తారనే వార్త పేపర్లలో రావడం జరిగింది. ఏ శాఖ దానిని ఉత్పత్తి చేస్తుంది? 2018వ సంవత్సరం వరకు అన్నారు. అప్పటి వరకు ఏమన్నా ప్రత్యామ్నాయం చేశారా?

**శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానికసంస్థలు - ఖమ్మం):-** అధ్యక్షా, పాత వరంగల్ యొక్క ఎడమవైపున జయశంకర్ భూపాల్‌పల్లి వస్తుంది. అదే విధంగా కుడివైపున వాజేడు మండలంలోని కొన్ని గ్రామాలొస్తాయి. ఎందుకంటే కంతన పల్లి కట్టినప్పుడు కూడా కొన్ని గ్రామాలుండేవి. ఇప్పుడు దానిని మార్చి తుపాకుల గూడానికి తీసుకొచ్చారు కాబట్టి, కుడివైపున ఉన్న గ్రామాలు ముంపునకు గురవుతాయా? అదే విధంగా అటు పక్కన ఉన్న గ్రామాలకు నీటిని అందించడానికి అవకాశం ఉందా? 2018వ సంవత్సరానికి పూర్తి అవుతుందని మంత్రిగారు అన్నారు. అసలు పనులు ప్రారంభించారా? లేదా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, మొత్తం భూసేకరణ ఎంత తగ్గిందని శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కంతనపల్లి దగ్గర 11000 ఎకరాల భూమి మునిగేది. దానిని11000 ఎకరాల నుండి 233 ఎకరాలకు తగ్గించడం జరిగింది. కంతనపల్లి దగ్గర అక్కడ ప్రతిపాదించిన సైట్ దగ్గర 826 ఆదివాసీ కుటుంబాలు మునిగిపోయే అవకాశం ఉంది. కానీ దానిని తుపాకుల గూడెం దగ్గరకు రీ-ఇంజనీరింగ్‌లో మార్చడం వల్ల భూసేకరణ 11,000 నుండి 236 ఎకరాలకు తగ్గింది. ముంపునకు గురయ్యే 826 కుటుంబాల నుండి ఒక్క కుటుంబం కూడా మునిగిపోకుండా ఉండే విధంగా రీ-ఇంజనీరింగ్ చేయడం జరిగింది. ఇక అంతర్‌రాష్ట్ర వివాదాల విషయానికి వస్తే అప్పుడు 85 మీ. దగ్గర బ్యారేజీ కట్టాలనే ప్రతిపాదన

ఉండటంతో ఛత్తీస్‌ఘడ్ భూభాగంలో కూడా వెళ్లే నీటిలో అంతర్‌రాష్ట్ర వివాదం ఉండేది. దానిని 83 మీటర్లకు తగ్గించడం వలన అంతర్‌రాష్ట్ర సమస్యను కూడా పరిష్కరించుకోగలిగాం.

అదే విధంగా శ్రీ బలసాని లక్ష్మీనారాయణగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇంకొకవైపు గతంలో ఖమ్మం జిల్లాలో ఉండేది. ఇప్పుడు భూపాల్‌పల్లి జిల్లాలోకి వచ్చింది. ఇండ్లు, గ్రామాలు మునుగుతాయా అని అడిగినారు. గోదావరికి ఎడమ, కుడి వైపులలో ఒక్క గ్రామం కానీ ఒక్క ఇల్లు కానీ ముంపునకు గురి కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అదే విధంగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను తగ్గించడం జరిగింది. అదే విధంగా బ్యారెజ్ పొడవు ఏమన్నా తగ్గిందా అన్న ప్రశ్నకు సమాధానంగా 1900 మీ. నుండి బ్యారేజ్ పొడవు 1132 మీ. తగ్గించుకోవడం జరిగింది. తద్వారా ప్రాజెక్టు కాస్ట్ కూడా తగ్గిందని తెలియజేస్తున్నాను. బ్యారేజ్ పొడవు తగ్గడం వల్ల వరద ప్రవాహం వచ్చినప్పుడు ఏమన్నా ఇబ్బందులు జరుగుతాయా అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా దానికి పూర్తి జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. కంతన పల్లి దగ్గర 30 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉండేది. తుపాకుల గూడెం దగ్గర అదే 30 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహానికి అవసరమైన గేట్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

అదే విధంగా డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు ఆయకట్టు, అంతర్ రాష్ట్ర వివాదాలు ఏమన్నా ఉన్నాయా, ఆయకట్టు ఏ విధంగా ఇస్తారు అన్న ప్రశ్నకు సమాధానంగా వాస్తవానికి దేవాదుల ప్రాజెక్టు క్రింద మనకు 5,50,000 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉండేది. కానీ దానికి ఉండే నీటి కేటాయింపులు 38 1/2 టి.ఎం.సి.లు మాత్రమే. అందులోనే వరంగల్ పట్టణాలకు సాగునీరు, త్రాగునీరు అదే విధంగా 5,50,000 ఎకరాలకు పైగా సాగునీరు అందించవలసిన అవసరం ఉంది. కానీ ఈ 38 1/2 టి.ఎం.సి.లు సరిపోవు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిని రెవ్యూ చేసి, పూర్తి స్థాయిలో దీని గురించి ఆలోచించి దేవాదుల నీటి కేటాయింపులను 38 1/2 టి.ఎం.సి.ల నుండి 60 టి.ఎం.సి.లకు పెంచిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది, ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారిది.

అంతేకాకుండా కేటాయింపులను పెంచడంతోపాటు నీటిని ఏవిధంగా పెంచాలనే ప్రశ్నను డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు అడిగారు. అయితే, ఈ తుపాకుల గూడెం బ్యారేజ్ కట్టుకున్నప్పుడు మనం 10 నెలల పాటు నీటిని తీసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పుడు మూడున్నర నుండి నాలుగు మాసాలు మించి దేవాదుల నుండి నీళ్లు తీసుకోవడం లేదు. 71.2 మీటర్ల కంటే ప్రవాహం తగ్గిపోయినప్పుడు దేవాదుల నీళ్లు పంప్ చేసుకునే అవకాశం మనకు ఉండటం లేదు. అయితే, ఈ బ్యారేజ్‌ను పూర్తి చేస్తే పది నెలల పాటు నీళ్లు తీసుకునే అవకాశం ఉంటుంది. నెలకు ఆరు టి.ఎం.సీల చొప్పున పది నెలల్లో 60 టి.ఎం.సీల నీళ్లు దేవాదుల ద్వారా లిఫ్ట్ చేసి వరంగల్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఆ జిల్లాను సస్యశ్యామలం చేసే అవకాశం తుపాకుల గూడెం బ్యారేజ్ ద్వారా జరుగుతుందని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. దేవాదుల లిఫ్ట్-3 చాలా ముఖ్యమైనది. ఈ పనులను కూడా చాలా వేగంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

బ్యారేజీ 2018 లోగా పూర్తి చేస్తారా అనే ప్రశ్నకు సమాధానంగా అగ్రిమెంటు ప్రకారంగా సెప్టెంబర్ 2018వ సంవత్సరంలో పూర్తి అవుతుందని అన్నాను అయితే, దానిని ఎప్పటికప్పుడు రెవ్యూ చేసి వేగంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఒకవేళ ఆలస్యం జరిగితే, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేస్తున్నాము. మొత్తం బ్యారేజీ పూర్తి కాకపోయినా 72 మీ. లెవల్లో షీట్ పైల్స్ చేసినట్లైతే మనకు 71.2 మీటర్లకే పంపులు పనిచేస్తాయి. దీనిని రెండు, మూడు నెలల్లో పూర్తి చేయాలనే ఆలోచిస్తున్నాము. జనవరి నాటికే షీట్ పైల్స్ పూర్తి చేస్తే ఎప్పుడో 2018-19 వరకు ఆగవలసిన అవసరం లేకుండా వచ్చే మూడు నెలల్లోనే ఈ వేసవి కాలంలోనే దేవాదుల నుండి నీళ్లను లిఫ్ట్ చేయడం జరుగుతుంది. లిఫ్ట్ చేసి వచ్చే ఎండాకాలంలో యాసంగి పంటకు నీళ్లు ఇవ్వడం కోసం కూడా ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తుందనే విషయం తెలియజేస్తున్నాను.

అదే విధంగా విద్యుత్ ఉత్పత్తి గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం... కంతనపల్లి, తుపాకుల గూడెం దగ్గర కూడా పవర్ జనరేషన్ ఉంది. అక్కడ 240 మెగావాట్లు ఉత్పత్తి జరుగుతుంది, అంటే 10 x 24 = 240 మెగావాట్లు ఉత్పత్తి చేసే పవర్ జనరేషన్ స్టేషన్‌ను ఇక్కడ కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే, బ్యారేజ్ వరకు దీనిని ఇరిగేషన్ శాఖ వారు కడుతున్నారు. జూరాల, లోయర్ జూరాలలో పంప్ హౌజ్‌ను జెన్‌కోనే కట్టింది, కాబట్టి, ఇక్కడ కూడా పంప్ హౌజ్ నిర్మాణాన్ని జెన్‌కోకు అప్పగించడం జరుగుతుంది.

## కార్మికుల అదనపు వేతనాల చెల్లింపు

ప్రశ్న నెం. 2389 (73)

శ్రీ సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన హోం, కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని కొనసాగుతున్నట్టి వివిధ ప్రాజెక్టులలో అనేకమంది కార్మికులు పనిచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అట్టి కార్మికులు అదనపు పనిని చేసినపుడు వారికి ఏదేని అదనపు చెల్లింపు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను కల్పించడమవుతున్నదా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఈ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

గౌరవనీయులైన హోం, కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) 1948 కనీస వేతనాల చట్టంలోని 14వ విభాగంతో పాటు 1950 తెలంగాణ కనీస వేతనాల నియమావళిలోని 29వ నియమం ప్రకారం, వ్యవసాయం కాకుండా అనుసూచిత ఉపాధులకు వేతనాల సాధారణ ధరకు రెండింతలు తమ ఉద్యోగులకు యాజమాన్యం ఓవర్ టైం వేతనాలను చెల్లించాలి.

(ఈ) ఎటువంటి ఉల్లంఘనలు నివేదించలేదు. ఏదేని ఫిర్యాదు అందినట్లయితే చట్టం ప్రకారం చర్య తీసుకోవడమవుతుంది.

**శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్):-** అధ్యక్షా, ప్రజావసరాల కోసం ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టులు మెట్రో రైలు ప్రాజెక్టు, సాగునీటి, త్రాగునీటికి సంబంధించిన మిషన్ భగీరథ ప్రాజెక్ట్, కాళేశ్వరం మొదలగు ప్రాజెక్టుల కోసం కార్మికులు రేయింబగళ్లు కష్టపడి పనిచేస్తున్నారు. 8 గంటల నుండి 12 గంటల వరకు కూడా చేస్తున్నారు. హైదరాబాదులో కొనసాగుతున్న మెట్రో రైలు ప్రాజెక్టులో సుమారు పది వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. బీహార్, మహారాష్ట్ర, ఝూరండ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, రాజస్థాన్ మొదలగు రాష్ట్రాల నుండి కూడా కార్మికులు ఇక్కడికి వచ్చి పని చేస్తున్నారు. కనీస వేతనాలు, ఓటి డబ్బులను మన ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించడం జరుగుతుంది. వీరు కార్మికులకు సక్రమంగా చెల్లించడం లేదు. 8 గంటలు చేయవలసిన పనిని 12 గంటలు చేస్తున్నారు.

కొద్ది రోజుల క్రితం రాత్రి 10 గంటల సమయంలో ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేటలో పని చేస్తున్న కార్మికుల దగ్గర నా కారును ఆపి వారికి ఎంత వేతనాలు చెల్లిస్తున్నారని అడిగాను. అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ. 8,000 - 9000, సెక్యూరిటీ గార్డులకు రూ. 8,000 - 10,000, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.9,000 - 10,000, స్కిల్డ్ కార్మికులకు రూ.11,000 - 12,000, క్రేన్లు, లారీలు నడిపే డ్రైవర్లకు రూ.14,000 - 18,000. అయితే, వీరిలో 12 గంటలు పని చేస్తున్నవారికి ఓటి డబ్బులు ఇవ్వాలనే నిబంధన చట్టంలో ఉంది. కానీ ఓటీ ఇవ్వకుండా సింగిల్ పేమెంట్ ఇస్తున్నారు. మంత్రిగారు నగరాన్ని పర్యవేక్షిస్తున్నప్పుడు అక్కడ ఉన్న కార్మికులను అడిగి తెలుసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి మంచి పేరు రావాలని ముఖ్యమంత్రులు, మంత్రులు రాత్రింబగళ్లు పనిచేస్తున్నారు. ప్రభుత్వం కార్మికుల పక్షపాతి. ఈనాడు జి.హెచ్.ఎం.సిలో కొన్ని ఖాళీలు ఉన్నాయి. ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీ వర్కర్లకు, సింగరేణిలో పనిచేసేవారికి మొదలగు వారందరికీ వేతనాలు పెరిగినాయి. హైదరాబాదులో మెట్రో రైలు ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వడం లేదు. టెండర్ల ప్రకారం కనీస వేతనాలను ఇవ్వాలని ఈ విషయాన్ని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

10.40 ఉ. **శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, మంత్రిగారికి తమరి ద్వారా నా విజ్ఞప్తి ఏమిటంటే వలస కూలీలు ఎంతమంది వచ్చారు, వారు ఇతర రాష్ట్రాలనుండి వచ్చినప్పటికీ, కార్మిక శాఖ దగ్గర వారు తమ పేర్లు నమోదు చేసుకోవలసి ఉంటుంది. ఆ రిజిస్ట్రేషన్ అనేది జరుగుతున్నదా, లేదా? ఎందుకంటే ఇటీవల రెండు దుర్ఘటనలు జరిగాయి. ఒకటి కాళేశ్వరం 10వ ప్యాకేజీలో ప్రమాదం జరిగి, పదిమంది కార్మికులు చనిపోయారు. అక్కడ పనులను ముంబైకి చెందిన ఒక ఏజెన్సీకి అప్పగించారు. దాని మీద తీసుకున్న చర్యలు ఏమిటి? రెండవ సంఘటన మా పాల్వంచ దగ్గర జగన్నాథపురం దగ్గర మిషన్ భగీరథ పనులలో 15 రోజుల క్రితం సూర్యాపేట ప్రాంతానికి చెందిన ముగ్గురు కూలీలు చనిపోయారు. కాబట్టి నేను ఏమంటున్నానంటే ఆ ఏజెన్సీల మీద నియంత్రణ అనేది ఉందా? కూలీలకు సంబంధించిన పూర్తి సమాచారం తప్పనిసరిగా సేకరించి, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారా, లేదా? చెయ్యకపోతే తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఈ రెండు సంఘటనల గురించి గౌరవ మంత్రిగారు హోం మినిస్టర్‌గా మరియు కార్మిక

శాఖ మంత్రిగా తీసుకుంటున్న చర్యల గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (శాసనసభ నియోజక వర్గం):–** అధ్యక్షా, నేను సప్లిమెంటరీ గురించి అడగడం లేదు. కాని క్వశ్చన్ అవర్ కొరకు మనం పదకొండున్నర వరకు సమయాన్ని నిర్ధారించుకున్నాము. సమయం అయిపోతే మిగిలిన ప్రశ్నలు చర్చకు రావడం లేదు. ప్రతి ప్రశ్నకు సమయాన్ని నిర్ధారించుకున్నట్లయితే అన్ని ప్రశ్నలు చర్చకు వస్తాయి. అన్ని ప్రశ్నలూ ముఖ్యమైనవే. అన్నిటికి న్యాయం చేయవలసి ఉంది. కాబట్టి ఒక్కొక్క ప్రశ్నకు పది నిమిషాలు కేటాయిస్తూ, అన్ని ప్రశ్నలూ పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:–** గౌరవ సభ్యులు చాలా చక్కటి అంశాన్ని లేవనెత్తారు. ఇది బిఎసిలో చర్చకు వచ్చింది. ప్రతి ప్రశ్నకు బిఎసిలో సమయాన్ని కేటాయించారు. ఆ విషయం గురించి మంత్రిగారు చెబుతారు.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ యాదవ రెడ్డిగారు చెప్పింది వాస్తవం. అన్ని ప్రశ్నలూ ముఖ్యమైనవే. శాసన సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ జానారెడ్డిగారు కూడా ఇదే సూచన చేశారు. 9, 10 నిముషాల్లో ప్రతి ప్రశ్నను పూర్తి చేయాలి, సప్లిమెంటరీ క్వశ్చన్ వేసిన వారికి అవకాశం ఇవ్వాలి. మిగతా వారికి ఇచ్చినట్లయితే సమయం చాలని పరిస్థితి ఉంటుంది. మంత్రులం కూడా సమాధానం చాలా క్లుప్తంగా చెప్పడానికి ప్రయత్నం చేస్తాము. మొత్తం పది ప్రశ్నలు చర్చకు వచ్చే విధంగా అందరం కలిసికట్టుగా కృషి చేద్దాము. మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పుదాం. యాదవరెడ్డి గారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! یادو ریڈی صاحب نے جو سوال اٹھایا ہے۔ بی اے سی میں بھی عزت مآب چیف منسٹر صاحب' آپ سب اور ہم بھی تھے، یہی decision ہوا کہ زیادہ سے زیادہ، پہلا Question پندرہ منٹ کا لیکن بعض منسٹرس ایسے ہیں جو اتنا لمبا جواب دے رہے ہیں' ابھی ہمارے سینئر منسٹر صاحب آج بہت غصّے میں ہیں، کشتی لڑنے کے موڈ میں ہیں، انہوں نے آج سوال سے لمبا جواب دیا ہے۔ اس سے supplementries کا وقت ہو رہا ہے' آپ کو نہیں کہہ رہا ہوں اگر ممبرس کے ساتھ ساتھ منسٹرس کو بھی بولیں، اس کو تھوڑا short کرنے سے دس کے دس Questions پورے ہو سکتے ہیں۔

**మిస్టర్ ఛైర్మన్:–** నేను మంత్రులందరికీ, గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రశ్నకు 9 నిమిషాలు కేటాయించుకున్నాము. మీరు ప్రశ్న అడిగిన తరువాత మంత్రిగారు ఒకవేళ 9 నిమిషాల్లో జవాబు పూర్తి చేయలేకపోతే క్వశ్చన్ అవర్ కట్ చేసినట్లుగానే, దాన్ని కూడా కట్ చేస్తాము. అలాంటప్పుడు సభ్యుడికి ఆన్సర్ పూర్తిగా అందకపోతే, దయచేసి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, సభ్యులు ప్రశ్నను క్లుప్తంగా అడిగితే, మేము సమాధానం కూడా క్లుప్తంగా చెబుతాము. లంబా ప్రశ్నలు వేస్తే, సమాధానం కూడా అదే విధంగా వస్తుంది.

గౌరవ సభ్యులు శ్రీ రాములునాయక్‌గారు, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు, యాదవ రెడ్డిగారు రోడ్ ప్రాజెక్టు, మౌలిక వసతుల కల్పన, ఇరిగేషన్ మరియు మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులలో పనిచేస్తున్న కార్మికుల గురించి ప్రస్తావించారు. 1948 కనీస వేతనాల చట్టంలో మరియు 1950 కనీస వేతనాల చట్టంలో 29వ నిబంధన ప్రకారం, వ్యవసాయ కార్మికులు కాకుండా, అనుసూచిత ఉపాధులకు సాధారణ వేతనంతో పాటు, ఓవర్ టైం ఇవ్వవలసిన అవసరం ఉంది. రూల్ 29, క్లాజ్–1 ప్రకారం ఒక రోజులో 9 గంటలు, లేదా వారంలో 45 గంటల కంటే ఎక్కువ పని చేయించడానికి వీలు లేదు. ఎక్కువ సమయం పనిచేసినట్లయితే కార్మికులు ఎక్కువ వేతనం పొందడానికి అర్హులు. వ్యవసాయ రంగంలో ఉపాధికి సంబంధించి ఒకటిన్నర రెట్లు ఎక్కువ వేతనం చెల్లించాలి. ఇతర షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్లలో ఓవర్ టైం రెట్టింపు వేతనం చెల్లించాలి. రూల్ 29, క్లాజ్ 22 ప్రకారం ఓవర్ టైం చెల్లింపు విషయమై తనిఖీలు నిర్వహించాము.

సభ్యులు శ్రీ రాములు నాయక్‌గారు చెప్పినట్లు నేను కూడా స్వయంగా సంజీవరెడ్డి నగర్‌లో కొందరు కార్మికులతో మాట్లాడాను. కొందరు కార్మికులు 12 గంటలు చేస్తున్నారు. కాని వారికి సరైన వేతనాలు చెల్లించడం లేదు. రాములు నాయక్‌గారు చెప్పిన విషయం గురించి కూడా ఎంక్వైరీ చేయిస్తాము. కార్మికులకు న్యాయం జరిగేటట్లు చూస్తాము.

నేను కూడా దాదాపు యాభై ఏళ్లు ట్రేడ్ యూనియన్‌లో పని చేశాను. నేను కూడా కార్మిక రంగంలో తిరిగి, పోరాటాలు చేసినవాణ్ణే. వివిధ ప్రాజెక్టులలో ఓవర్ టైం వేతనాలు ఇవ్వడం లేదని కార్మికుల దగ్గర నుండి మాకు ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ఒకవేళ మా దృష్టికి వస్తే తప్పకుండా మా కార్మిక శాఖ చర్యలు తీసుకుంటుంది. ఎంత పెద్ద కాంట్రాక్టరైనా ఎవరిని వదిలిపెట్టే సమస్యే లేదు. కార్మికులకు న్యాయం చెయ్యాలని ప్రభుత్వం కట్టుబడి ఉంది. మెట్రో ప్రాజెక్టు గురించి కూడా సభ్యులు చెప్పారు. దాని గురించి కూడా ఎంక్వైరీ

చేయిస్తాము. అది కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికుల గురించి కూడా సభ్యులు చెప్పారు. ఆ సమాచారం కూడా తెప్పించుకుంటాము. మైగ్రేటెడ్ లేబర్ ఉంటే వారికి కూడా తప్పకుండా న్యాయం చేస్తాము. సభ్యులు శ్రీ సుధాకర్ రెడ్డిగారు కాళేశ్వరం మరియు పాల్వంచలో ప్రమాదాలు జరిగి, కార్మికులు చనిపోవడం గురించి ప్రస్తావించారు. సమాచారం తెప్పించుకుని, వారికి న్యాయం జరిగేటట్లు ప్రభుత్వం తరఫునుండి ప్రయత్నం చేస్తాము.

**ఐ.పి.సి.లోని 498(ఎ) సెక్షన్ దుర్వినియోగం**

ప్రశ్న నెం.2217 (74)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) భారత శిక్షాస్మృతిలోని 498(ఎ) విభాగ దుర్వినియోగాన్ని నివారించడానికి భారత సుప్రీం కోర్టు కొత్త ఆదేశాలను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) రాష్ట్రంలో సదరు ఆదేశాలను అమలుచేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన హోం శాఖామాత్యులు (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) గౌరవ భారత సుప్రీం కోర్టు భారత శిక్షాస్మృతిలోని 498(ఎ) విభాగ దుర్వినియోగాన్ని నివారించడానికి 27-7-2017వ తేదీనాడు రాజేష్ శర్మ వర్సెస్ యు.పి. రాష్ట్ర విషయంలో మార్గదర్శకాలను జారీ చేసింది.

(ఇ) సదరు ఆదేశాలను అమలు చేయడానికిగాను యూనిట్ అధికారులందరికీ గౌరవ అపెక్స్ కోర్టు మార్గదర్శకాలను పంపడమయింది. 498(ఎ) కేసులకు సంబంధించి గౌరవ సుప్రీం కోర్టు పాటించవలసిన మార్గదర్శకాలను ఇచ్చింది. ప్రతి జిల్లాలో ముగ్గురు సభ్యులు ఉండేటట్లు ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలు ఏర్పాటు చెయ్యాలి. ఇట్టి కమిటీలు ఏర్పాటు చేయడానికి, వాటి పనితీరును సంవత్సరానికి ఒకసారి జిల్లా సెషన్ జడ్జిగారు సమీక్షించాలి. పారా-లీగల్ వాలెంటీర్లను, సోషల్ వర్కర్లను రిటైరయిన వ్యక్తులు, సర్వీసులో ఉన్న అధికారులు మరియు ఇతర పౌరులతో ఈ కమిటీలు ఉండవచ్చును.

కమిటీ మెంబర్లను సాక్షులుగా స్వీకరించకూడదు. 498(ఎ) ఐపిసి క్రింద వచ్చిన ప్రతి ఫిర్యాదును పోలీసు ద్వారాగానీ, మెజిస్ట్రేట్ ద్వారాగాని ఈ కమిటీకి పంపాలి. ఇట్లు పంపబడిన క్లయింట్లను ఇరు పార్టీలకు ఫోన్ ద్వారాగాని, వ్యక్తిగతంగా గాని సంప్రదించి, ఒక నెలలోపు కేసును వాస్తవాలను పొందుపరుస్తూ, మరియు కమిటీ యొక్క అభిప్రాయాలను పేర్కొంటూ రిపోర్టు ఇవ్వాలి. ఇట్టి రిపోర్టు వచ్చే వరకు ఎట్టి అరెస్టు చేయరాదు. ఇట్టి రిపోర్టును సదరు మెజిస్ట్రేట్‌గాని, పోలీసు అధికారులుగాని పరిశీలించాలి.

కమిటీవారికి కావలసిన కనీస లీగల్ ట్రైనింగు వారు ఇవ్వాలి. కమిటీ వారికి పారితోషికం ఇవ్వాలి. 498(ఎ) కంప్లయింట్లను, దానికి సంబంధించిన నేరాలను నియమిత అధికారి ద్వారా దర్యాప్తు చేయించాలి. సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత ఇట్టి నియమిత అధికారిని ప్రకటించాలి. ఇట్టి నియమిత అధికారి కనీసం వారం రోజుల ట్రైనింగ్‌ను ఇట్టి జడ్జిమెంటు వచ్చిన నాలుగు నెలలలోపు పూర్తి చేయాలి. ఒకవేళ పెళ్లికి సంబంధించిన వివాదం జరిగి, ఒక వర్గం సెటిల్‌మెంటుకు వస్తే, District and Session Judge కేసును క్లోజ్ చేయవచ్చును. పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేదా ఫిర్యాదుదారుడికి ఒక రోజు క్లియర్ నోటీసు ఇచ్చి, బెయిల్ పిటిషన్ ఇచ్చినట్లయితే అదే రోజు బెయిల్ పై నిర్ణయం తీసుకోవాలి. అన్ని విషయాలు, సాక్షులను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఇతర దేశాలలో నివసిస్తున్న వారి పాస్‌పోర్టులను జప్తు చేయడం, రెడ్‌కార్నర్ నోటీసు ఇవ్వడం వంటివి రొటీన్‌గా చేయవద్దు. ట్రయల్ కొరకు, ముఖ్యంగా ఔట్ స్టేషన్లలో నివసిస్తున్న కుటుంబ సభ్యులను వ్యక్తిగత హాజరు నుండి మినహాయించి, అవసరమైతే ట్రయల్ పురోగతిపై ప్రతికూల ప్రభావం పడకుండా, వీడియో కాన్ఫరెన్సు పద్ధతిలో హాజరుకు అనుమతి ఇవ్వాలి. పరిగణించబడిన భౌతిక గాయాలు లేదా మరణానికి సంబంధించిన నేరాలకు ఈ ఆదేశాలు వర్తించవు.

**మిస్టర్ ఛైర్మన్:-** ఆన్సర్ ఇంత పెద్దగా ఉన్నప్పుడు, సభ్యుడికి కాపీలు పంపిస్తే సరిపోతుంది. ఇప్పుడు సమయం అయిపోయింది. ఇప్పటికి 12 నిమిషాలు పూర్తయింది. ఇప్పుడే సమయ పాలన గురించి మాట్లాడుకున్నాము. దానిని మనం పాటించకపోతే ఎలా?

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజక వర్గం - మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్):-** అధ్యక్షా, ప్రతి ప్రశ్నకు 9 నిమిషాలు కేటాయించుకున్నాము. ఇప్పుడు తమరే చెప్పారు. అనుబంధ ప్రశ్నలను ఒక్కరే, సూటిగా అడగాలి అని. మేము సూటిగానే అనుబంధ ప్రశ్న వేస్తున్నాము. వారి సమాధానంలో

సంతృప్తికరంగా జవాబు ఉన్నప్పటికి కూడా, మాకు రెండు అనుమానాలు ఉన్నాయి.

వరకట్న వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి వాటిని పరిశీలించిన తరువాత సుప్రీం కోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. వాటి ప్రకారంగా ప్రతి జిల్లాలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఒక కుటుంబ సంక్షేమ కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారనే మాట వాస్తవం. ఆ ముగ్గురు సభ్యులు ఎవరెవరు? వారు ఎంత గడువులోగా పరిష్కారం చెయ్యాలి. అంతవరకు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదు. ఈ విషయంలో ప్రజల్లో కొన్ని అపోహలు ఉన్నాయి కాబట్టే, సుప్రీం కోర్టు ఇంటర్‌ఫియర్‌రై, గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. దేశంలో అంతటా వరకట్న వేధింపులు ఉన్నాయి. సమాజంలో మొత్తం ఇవే సమస్యలు ఉన్నాయి. కాబట్టి ఏ, ఏ జిల్లాలలో ఈ కుటుంబ సంక్షేమ కమిటీల నియామకం చేశారు? ఆ కమిటీ సభ్యులు సమస్యను ఎప్పటిలోగా పరిష్కరించడం జరుగుతుంది?

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:-** అధ్యక్షా, సుధాకర్ రెడ్డిగారి అనుమానాలకు నేను పూర్తిగా సమాధానం చెప్పడం జరిగింది. ఈ కమిటీ వేయడానికి జిల్లా జడ్జి, ఎస్పీ కలిసి నిర్ణయం తీసుకుంటారు. నాలుగు నెలల లోపు కమిటీ సమస్యను పరిష్కరించాలి. నిజం చెప్పాలంటే ఈ సెక్షన్ సుప్రీం కోర్టు జడ్జిమెంటు తరువాత నిర్వీర్యం అయిపోయింది. ఇంతకుముందు వరకట్న కేసులలో మొత్తం ఫ్యామిలీనే అరెస్టు చేసేది. కాని నేడు కేవలం భర్తను మాత్రమే అరెస్టు చేస్తున్నారు. మిగిలిన ఎవ్వరినీ అరెస్టు చేయడం లేదు. ఎవరి బాధలు వాళ్లు చెప్పుకుంటారు. మేము సుప్రీం కోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం చేస్తాము. దాని ప్రకారమే చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

### కేంద్ర ప్రభుత్వం మరియు ఆర్థిక సంస్థల నుండి అప్పులు

ప్రశ్న నెం. 2198 (75)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కేంద్ర ప్రభుత్వం, ఇతర ఆర్థిక సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న రుణాల పరిమాణం వివరాలు ఏమిటి;

(ఆ) ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ అప్పుల పరిమాణం ఎంత;

(ఇ) 2016-17 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఖజానాపై పడే వడ్డీ ప్రభావం వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్) :- (అ) కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న రుణాల పరిమాణం -రూ.8448.12కోట్లు, NSSFతో పాటు ఇతర ఆర్థిక సంస్థల నుండి తీసుకున్న రుణాల పరిమాణం- రూ.14044.94కోట్లు.

(ఆ) రూ.1,35,554.03కోట్లు.

(ఇ) రూ.8609.19కోట్లు.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు అప్పుల పరిమాణం రూ.70వేల కోట్లు. ఇప్పుడు ఆల్‌మోస్ట్ డబుల్ అయింది. 2018 చివరికి ఈ అప్పులు రూ.1.80 లక్షల కోట్లకు చేరుకుంటుంది. ఈ సంవత్సరం చివరికి 1.50లక్షల కోట్లకు చేరుకుంటుంది. నేను గౌరవ మంత్రిగారికి మనవి చేసేది జిఎస్‌టి అమలులోకి వచ్చిన తరువాత, ఆ బిల్లును మనం మొట్టమొదటి రాష్ట్రంగా సమర్థించినప్పటికీ, మన వాణిజ్య పన్నుల శాఖకు జరిగిన నష్టం ఎంత? మొత్తం మీద జిఎస్‌టి వల్ల జరిగిన నష్టం ఎంత అనేది ఒక అంశం. ఇటీవల FRBM రేటు 3.5కి పెంచారు. దానివలన మనం రూ.3500కోట్లు అదనంగా అప్పు తెచ్చుకోవచ్చు. కాని సగటున ఈ రోజున ఉన్న అప్పు రూ.35,000 ఉంది. నేను గౌరవ మంత్రిగారికి మనవి చేసేది ఎస్టిమేటెడ్ స్టేట్ బడ్జెట్‌లో అంచనా వేసిన ఆదాయం రూ.72,411 కోట్ల పైచిలుకు. కాని రెండు నెలల సగటు తీసుకుంటే రూ.7687కోట్లు వచ్చింది. కాని రావలసింది రూ.12,068కోట్లు. అంటే దాదాపు రూ.4382కోట్లు ఎస్టిమేషన్ తగ్గింది.

11.00 ఉ. ఇంత లాస్ వస్తున్న నేపథ్యం ఉంది. ప్రాధాన్యత క్రమంలో ఆరోగ్యశ్రీ, నీటిపారుదల రంగం, ఫీజు రీయింబర్స్‌మెంటు, అనేకసంక్షేమ కార్యక్రమాలకు ఎఫెక్ట్ ఉంది. సెక్యూరిటీ బాండ్స్ ద్వారా, ఆర్‌బిఐ ద్వారా మనకు వచ్చే ఆదాయం ఎంత? ఇన్‌కమ్ జనరేటింగ్‌కి మీముందున్న తక్షణ ప్రత్యామ్నాయ ప్రణాళిక ఏమిటన్నది చాలా ముఖ్యం. నీతి అయోగ్ వచ్చిన తర్వాత మనం ట్యాక్సుల రూపంలో కేంద్రానికి ఎక్కువ కడుతున్నాం. కానీ మన పట్ల ఎంత వివక్ష అంటే, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చింది 2.44 శాతం మాత్రమే. అదే ఉత్తరప్రదేశ్‌కి రూ.17.9శాతం, మధ్యప్రదేశ్‌కి 7.55శాతం, రాజస్థాన్‌కి 5.5శాతం, మహారాష్ట్రకి 5.5శాతం వెస్ట్ బెంగాల్‌కి 7.3శాతం వచ్చింది. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తే,

13వ ఆర్థిక సంఘం ప్రకారం పన్నులలో 17.5శాతం వెయిటేజీ ఇస్తారు. కానీ 14వ ఆర్థిక సంఘం వచ్చిన తర్వాత వెయిటేజీ తీసేశారు. అనేక ఇబ్బందులున్న నేపథ్యం, కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున మనకి నిధులు రావలసిన అవసరం ఉంది. 2016-17లో ఖజానాపై వడ్డీ భారం రూ.8వేల కోట్లని మీరు అంటున్నారు. కానీ నాకున్న సమాచారం ప్రకారం రూ.10వేల కోట్లకు పైనే వడ్డీ కడుతున్న పరిస్థితి ఉంది. అప్పులు చేయవద్దని నేను అనడం లేదు. రిటర్న్స్ సంగతేమిటి? చివరికి ప్రజల మీద భారం పడుతుంది. కాబట్టి స్టేట్ ఓన్డ్ రెవెన్యూస్‌కి సంబంధించి మీకున్న ఆల్టర్‌నేటివ్ మెకానిజం ఏమిటో మంత్రిగారి ద్వారా తెలుసుకోదలచాను.

జియస్‌టి కి సంబంధించి మీముందున్న ప్రణాళిక ఏమిటి? ఎందుకంటే చాలా లాస్ వచ్చిందని తెలుస్తోంది. మొదట రూ.4వేల కోట్లని అనుకున్నారు. కానీ నాకు తెలిసిన ఎకనామిస్టులను అడిగితే రూ.14వేల కోట్లకు పైగా లాస్ వచ్చే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇది alarming situation. దీన్ని ఎలా అధిగమిస్తారు? వడ్డీ చెల్లించడానికి కూడా అప్పు చేయవలసిన పరిస్థితి ఉంది. అప్పు చేయవద్దని నేను చెప్పడం లేదు. ఏ గవర్నమెంటున్నా చేయాల్సిందే. కానీ రీపేమెంటు ఎలా చేస్తారు, స్టేట్ ఓన్డ్ రెవెన్యూస్‌ని పెంచుకోవడానికి మీకున్న మెకానిజం ఏమిటో చెప్పాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, ఇది చాలా పెద్ద సబ్జెక్టు. అంకెలు చెప్పాలంటే గంట సరిపోదు. సుధాకర్ రెడ్డి గారు చాలా సీనియర్ సభ్యులు, చాలా సమాచారంతో సభకి వస్తారని నాకు తెలుసు. ఒకటి – Loans from market .. దీనికి సంబంధించి నాబార్డు ఉంటుంది, యన్‌సిడిసి, loans from LIC, Loans from GIC, power bonds,small savings and others.... వీటితోబాటు external aided projects ఉన్నాయి. ఇలా రకరకాల సంస్థలు, పద్ధతుల్లో లోన్లు తీసుకుంటామని తమరికి తెలుసు. రెండు – రాష్ట్రాలకు ఎలా పడితే అలా అప్పు తీసుకునే అధికారం లేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే అప్పు తీసుకునే అవకాశం ఉంటుందని తమరికి తెలుసు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం అడ్డగోలుగా అప్పు చేస్తోందనే భావన సరైనది కాదని మాత్రం చెప్పదలుచుకున్నాను. ఈరోజు దేశంలో అతిగొప్ప ఆర్థిక ఎదుగుదల ఉన్న రాష్ట్రాలలో మన రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని ఇంతకు ముందే ప్రకటించాం. దేశంలో 2015-16 సంవత్సరంలో రెండు రాష్ట్రాలకు ఎఫ్‌ఆర్‌బియం లిమిట్ 3.5శాతం ఉంటే అందులో మన రాష్ట్రం ఒకటి. 2016-17లో మూడు రాష్ట్రాలుంటే అందులో మన రాష్ట్రం ఒకటి. 2017-18లో నాలుగు రాష్ట్రాలకు 3.5శాతం ఎలిజిబిలిటీ ఉంటే అందులో మన రాష్ట్రం ఒకటి. ఇందుకు మనం గర్వం పడాలి. ఎఫ్‌ఆర్‌బియం లిమిట్ 3.5శాతం రావాలంటే ఒకటి- రెవెన్యూ సర్‌ప్లస్ ఉండాలి. రెండు- జియస్‌డిపిలో రాష్ట్రం చేసే అప్పులు 25శాతం మించకూడదు, అది మించలేదు. మనది ఈనాటికి 17.2శాతం మాత్రమే. మూడు- మనం చెల్లిస్తున్న వడ్డీ గానీ, అసలు కానీ, ఈ రెండూ కూడా ఉన్న రెవెన్యూ రిసీట్స్‌లో పదిశాతానికి మించకూడదు. ఈ మూడు నిబంధనలకు లోబడి మనం ఉన్నాం కాబట్టి 3.5శాతం వచ్చిందని తమరికి తెలుసు.

అధ్యక్షా, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభించినపుడు గౌరవ యల్‌ఓపి గారు మంత్రిగా ఉన్నారు, ప్రారంభించినపుడు దాని అంచనా వ్యయం రూ.16200కోట్లు. కానీ ఇన్‌టైములో పూర్తి కాకపోవడం వల్ల కాస్ట్ ఎస్కలేషన్‌లో అది రూ.34వేల కోట్లకు పెరిగిన విషయం తమరికి తెలుసు. యంయండి కి సంబంధించి రూ.300కోట్లకు టెండర్లు పిలిస్తే, అది చివరికి ఎన్ని వేల కోట్లకు పోయిందో చూశాం. అప్పు చేయడం అన్ని రాష్ట్రాలకు అనివార్యం కావడమే గాకుండా, మారిన పరిస్థితుల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచన ఉంటే తప్పకుండా అప్పులు చేసే అవసరం వస్తుంది. రూ.16200 కోట్లకు బదులు రూ.34వేల కోట్లను ఖర్చు చేస్తూ అప్పులు చేయడం కాదు. ఈరోజు ఎస్టిమేషన్ వేసుకుంటే, రెండు, మూడు సంవత్సరాలలో పూర్తి చేసుకుంటే అప్పులు చేసిన దాని కంటె ఎక్కువ మిగులుబాటు ఉండే ఆస్కారం ఉంటుంది. ఆ కోణంలో మాత్రమే తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈరోజు ప్రతి ఇంటికీ నీళ్లు ఇవ్వాలనే ఆలోచన ఏదైతే ఉందో అది ఈదేశంలోనే అతి గొప్ప ప్రయత్నం. పేద ప్రజలకు రక్షిత మంచినీళ్లు ఇచ్చే ప్రయత్నం, దానికోసం రూ.40వేల కోట్ల అప్పు చేశాం. రూ.1.35లక్షల కోట్ల అప్పులలో..., రాష్ట్రం విడిపోయినప్పుడు మన వాటాగా వచ్చిన రూ.70వేల కోట్లు, మిగిలిన రూ.65వేల కోట్లలో కాళేశ్వరానికి రూ.20వేల కోట్ల అప్పు తీసుకున్నాం. వాటర్‌గ్రిడ్ కోసం రూ.40 వేల కోట్ల అప్పు తీసుకున్నాం. ఈరోజు అప్పు చేసి పప్పుకూడు తినొద్దు, అప్పు చేసి ప్రాజెక్టులు కట్టుకోవాలి, అప్పు చేసి తాగునీరు ఇవ్వాలి, అప్పు చేసి

మానవ సంపదను పెంచుకోవాలి, అప్పు చేసి అసెట్స్ పెంచుకోవాలనే గొప్ప సంకల్పంలో భాగంగా ఈ అప్పులు చేస్తున్నామే తప్ప, ఇందులో నెగెటివ్ ఓపీనియన్ ఉండనవసరం లేదని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాదు, ఈ దేశంలో కొత్త రాష్ట్రం అయినప్పటికీ, చిన్న రాష్ట్రం అయినప్పటికీ అనేక రాష్ట్రాలకు అనేక స్కీముల్లో ఎందుకు ఆదర్శవంతంగా నిలిచింది తెలంగాణ? మిషన్ కాకతీయ కావచ్చు, మిషన్ భగీరథ కావచ్చు, రెండు పడక గదుల ఇళ్లు కావచ్చు, ఇరిగేషన్ ప్రాజెక్టులు కావచ్చు, కులవృత్తుల వారికి యన్సిడిసి నుంచి లోన్లు తీసుకొని, గొర్రెల కాపరులకు ఇచ్చిన రూ.4వేల కోట్ల రుణాలు కావచ్చు, మత్స్య సంపదను పెంచుకోవడానికి ఇచ్చిన వెయ్యి కోట్లు కావచ్చు, ఒక్క మాటలో చెప్పాలంటే, ఇది అవినాభావ సంబంధం ఉండే సబ్జెక్టు. ప్రజల ఆర్థికపరిపుష్టితోటే రాష్ట్రఎదుగుదల ఉంటుంది, రాష్ట్ర ఆర్థిక పరిపుష్టి ఆధారపడి ఉంటుంది. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టితో దేశ అభివృద్ధి ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి వేరు, దేశాభివృద్ధి వేరు, వ్యక్తిగతమైన అభివృద్ధి వేరు అనే కోణంలో ఎక్కడా కూడా చూడకూడదు. ఇది మార్వాడీ కంపెనీలా ఉండదు. ఎకానమీ అన్నది ప్రజల్లోకి పంప్ చేస్తూనే ఉండాలి. మళ్లీ వాళ్లనుంచి రాబట్టుకునే పద్ధతి ఉండాలే తప్ప ఎకానమీని దిగ్బంధం చేయడం, ఎకానమీని పెద్ద ఎత్తున కంట్రోల్ చేసే పద్ధతి అభివృద్ధి సూచిక కాదు. ప్రపంచం మొత్తం వేగంగా ప్రయాణిస్తోంది. ఈనాడు మనం ఇంకా సంకుచితంగా ఆలోచించి అప్పులు చేయడమా అని అనుకుంటే అభివృద్ధి కుంటుపడుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినప్పటికీ అనేక సమస్యలు కళ్ల ముందు కదలాడాయి కాబట్టి, ఆ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈరోజు నీళ్ల ప్రాజెక్టులు నిర్మించే ప్రయత్నం, కరెంటు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం. దీన్ని తప్పుకుండా స్వాగతించాలే తప్ప విమర్శించే ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. నేను చూస్తున్నాను, రాష్ట్రాన్ని మొత్తం అప్పుల గుంతల్లో ముంచేస్తున్నారు, మొత్తం అప్పులమయం చేయబోతున్నారని ప్రచారం చేస్తున్నారు. ఇది సరైంది కాదని మాత్రమే నేను మీకు మనవి చేస్తున్నాను.

(ఈ దశలో చీఫ్ విప్ శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నం చేశారు.)

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:** అధ్యక్షా, ఆయన టైము కూడా నాకు ఇవ్వాలి. సుధాకర్ రెడ్డి గారూ, సభను నడిపే చీఫ్ విప్ పదవి మీకుంది. మీకు ఓపిక ఉండాలి. మీ సమయం కూడా మాకు ఇవ్వాలి, అప్పుడే మీ చీఫ్ విప్ పదవి ఔన్నత్యం పెరుగుతుంది. అధ్యక్షా, రాజేందర్ గారు బాగా ప్రజెంట్ చేస్తారు. మాకేమీ ఈర్ష్య లేదు, అప్పుల్లో ముంచేస్తున్నారనే ప్రచారం కాదు. మీరు ఇంత గొప్పగా చెబుతున్నపుడు ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు ఎందుకున్నాయి? ఇంత పెద్ద ఎత్తున అప్పులు చేస్తున్నపుడు ఇరిగేషన్ ప్రాజెక్టుల బిల్లులు ఎందుకు క్లియర్ చేయడం లేదు? కాళేశ్వరం ప్రాజెక్టుకి సంబంధించి ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి అప్పులు తీసుకొస్తున్నారు. దీనికి ఎంత ఇంట్రెస్టు కడుతున్నారు? వేరియేషన్ ఎంత వస్తోంది? అంతర్జాతీయ సంస్థ బ్రిక్స్‌కి కూడా వెళ్లారు. అప్పులు చేయవద్దని అనడం లేదు. ఆరోగ్యవంతమైన అప్పులు చేయాలి. భారం తగ్గించే అప్పులు, వడ్డీ తక్కువ ఉండే అప్పులు చేయాలి. ఇన్‌కమ్ వచ్చేలా చేయమని చెబుతున్నాం. మీ రాజకీయపరమైన రిప్లై మేము ఆశించలేదు. మీరు చాలా క్రింది నుంచి వచ్చిన వారు. ఈ టైపులో మామీద ఎదురు దాడి చేయడం కాదు. ఈరోజు ఆర్థిక క్రమశిక్షణ ఎందుకు పెట్టారు? బిల్లులు ఎందుకు రిలీజ్ చేయడం లేదు? ఆరోగ్యశ్రీ లో ఎందుకు కోతలు పెడుతున్నారు?

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, నేను ముందే చెప్పాను, సుధాకర్ రెడ్డిగారు అపారమైన అనుభవం ఉన్న వారని. ఇంత గొప్ప యాంబిషన్‌తో ప్రభుత్వం ముందుకు పోతున్నపుడు కొన్ని ఇబ్బందులుంటాయి. అందులో అనుమానం ఉండనక్కర్లేదు. ఎంత కడుతున్నారని సుధాకర్ రెడ్డి గారు అడిగారు. అసలు మరియు వడ్డీ కలిపి 2014-15 సంవత్సరంలో రూ.5226.85కోట్లు మనం పేమెంటు చేశాం. 2015-16లో రూ.7557.54కోట్లు పే చేశాం. 2016-17లో రూ.8609.19కోట్లు కడుతున్నాం. రెవెన్యూ రిసీట్స్‌లో ఇప్పటి వరకు ప్రిన్సిపల్ మరియు ఇంట్రెస్టు కడుతున్నది పది శాతానికి లోబడి ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. మన జియస్‌డిపి గ్రోత్ రూ.7.17లక్షల కోట్లు. అందులో 3.5శాతం అంటే ఎన్ని అప్పులు వస్తాయో

మీకు తెలుసు. మసిపూసి మారేడుం కాయ చేస్తున్నారని,అంతర్జాతీయ సంస్థలకు పోతున్నారని చెప్పడం తప్పు. ఈరోజు 7.15 శాతానికి మనం అప్పులు తెస్తున్నాం. ఇంత తక్కువ వడ్డీ రేటుతో అప్పు తెచ్చుకున్న రాష్ట్రం దేశంలో ఏదీ లేదు. మన రాష్ట్రం మాత్రమే తెచ్చుకోగలిగింది. ఈరోజు కార్పోరేషన్లలో లోన్లు తెచ్చినప్పటికీ, ఇతరత్రా లోన్లు తెచ్చినప్పటికీ 10.5శాతం కంటే ఎక్కడా ఎక్కువ వడ్డీ రేటు లేదు. తెలంగాణ ప్రభుత్వానికి – ఇది మా రాష్ట్రం, దీన్ని బాగా డెవలప్ చేసుకోవాలనే కోణం ఉంటుందే తప్ప వేరే ఏమీ లేదు. ఇంటి పని కోసం ఎలా కాంక్రీట్‌గా ప్లాన్ చేసుకొని, ప్రతి పైసా పొదుపుగా వాడుకుంటామో, రాష్ట్రానికి కూడా అదే పాలసీ అప్లై చేసుకొని ఒక్కొక్క పని మీద, ఒక పద్ధతి మీద నిగ్రహం పెట్టుకొని, ఓనర్‌లాగా పని చేసే విధానం ఉంది. కాబట్టి మీరు దీన్ని అభినందించాలి. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చెందిన గుజరాతు రాష్ట్రం కూడా ఒక్క సౌరాష్ట్రకి నీళ్లు ఇవ్వలేకపోయింది. ఈదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల తర్వాత కూడాఎందుకు పేదరికం పెరుగుతోంది? ఎందుకు ప్రజలు అభద్రతాభావంతో బతుకుతున్నారో ఆలోచించవలసిన అవసరం ఉంది. Most of the diseases దేని వల్ల వస్తున్నాయో ఆలోచించవలసిన అవసరం ఉంది. సుధాకర్ రెడ్డిగారూ, నేను ఒకటే చెబుతున్నాను. గతంలో నాలుగు స్కూల్స్ ఇవ్వాలంటే నాలుగు నెలలు పట్టేది. ఈరోజు 500 పైచిలుకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఇచ్చామంటే దేని కోసం? మానవ సంపద క్వాలిటేటివ్‌గా ఉండాలంటే విద్య మీద ఖర్చు పెట్టాలని ఈరోజు వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. మైనారిటీస్‌కోసం 200 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసిన రాష్ట్రం ఈదేశంలో ఎక్కడైనా ఉందా? 20కోట్ల జనాభా ఉన్న యుపి ని తీసుకోండి, బీహార్‌ని తీసుకోండి, ఇంత అభివృద్ధి చెందిన మహారాష్ట్రని తీసుకోండి. ఇవన్నీ మన రాష్ట్రంలా లేవు. హాస్పిటల్ వ్యవస్థని చూడండి, మీరు లెక్కలు తీసుకోండి సుధాకర్ రెడ్డి గారూ. కెసిఆర్ కిట్లు వచ్చిన తర్వాత, ఒక్కొక్క ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ని నార్మల్ డెలివరీస్ జరిగాయో, ఎంత గొప్పగా హాస్పిటల్స్‌కి వస్తున్నారో, ఎంతగా ఆదరిస్తున్నారో తెలుసుకోండి. ఒక సూత్రం మాత్రం తప్పకుండా పాటించాలి. ఏ చెట్టుకైతే కాయలుంటాయో, ఆ చెట్టుకే రాయి పడుతుంది. తెలంగాణ ప్రభుత్వం గొప్పగా అభివృద్ధి చేస్తోంది కాబట్టి తప్పకుండా ఇవన్నీ వస్తాయని మాకు తెలుసు. అయినా మీ విజ్ఞతకు వదలిపెడుతున్నాను. మేము మొదట్లోనే అప్పీల్ చేశాం. కొత్త రాష్ట్రాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉందని చెప్పాం. ప్రతిరోజూ మనం పేద వాళ్లం, పేదవాళ్లమని కుమిలి పోయేకంటే, యస్, వుయ్ ఆర్ అనే పద్ధతిలో, ఒక ప్రోగ్రెసివ్ మ్యానర్‌లో, పాజిటివ్ కోణంలో రాష్ట్రాన్ని డెవలప్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పంతో వుంది. అభివృద్ధి కోసమే, కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కోసమే రుణాలు తెస్తాం తప్ప, దాన్ని ఎక్కడా కూడా ఇతరత్రా దుబారా చేసే ప్రశ్నే ఉత్పన్నం కాదని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

### గిరిజన సహకార సంస్థ ఏర్పాటు

ప్రశ్న నెం.2383(76)

శ్రీ గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ల, ఎం.ఎల్.సి.:– గౌరవనీయ షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గిరిజనులు సేకరించిన వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరను ఇప్పించేందుకు గాను గిరిజన సహకార సంస్థను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ వివరములు; మరియు

(ఇ) గిరిజన సహకార సంస్థచే జరిపే వ్యవసాయోత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్ మరియు నిల్వ మరియు వాటికి చెల్లిస్తున్న కనీస మద్దతు ధర వివరాలేమిటి?

గిరిజన అభివృద్ధి శాఖామంత్రి గారి తరఫున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ ఈటల రాజేందర్):– (అ) అవునండీ.

(ఆ) చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణ, పిడిఎస్ సరఫరాలు, గిరిజనులకు డిఆర్ అమ్మకాలు, టిడబ్ల్యు విద్యా సంస్థలకు సరఫరాలకు అదనంగా వరి, మిరప, చింతపండు వంటి కాలానుగుణ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను చెల్లిస్తూ గిరిజన రైతుల నుండి సేకరిస్తున్నది.

ఇ) వివరాలను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమైంది.

ప్రశ్న నెం.2383లోని (సి) ప్రశ్నకు జవాబుగా సభా సమక్షంలో ఉంచే అనుబంధం

సేకరణ (క్వింటాళ్ళలో)

| వరుస సంఖ్య | వస్తువు | 2014-15 | | | 2015-16 | | | 2016-17 | | | 2017-18 (2017 సెప్టెంబరు నాటికి) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సేకరించిన పరిమాణం | విలువ | మార్కెటు ధర చెల్లించినది | సేకరించిన పరిమాణం | విలువ | మార్కెటు ధర చెల్లించినది | సేకరించిన పరిమాణం | విలువ | మార్కెటు ధర చెల్లించినది | సేకరించిన పరిమాణం | విలువ | మార్కెటు ధర చెల్లించినది |
| 1. | చింతపండు | -- | -- | -- | 182.00 | 14,54,000 | రూ.80/- కేజీకి | 473.000 | 39,18.000 | రూ. 82/- కేజీకి | 224.00 | 16,75,000 | రూ. 75/- కేజీకి |
| 2. | మిర్చి | 266.000 | 18,23,000 | రూ.68/- కేజీకి | 1689.000 | 1,98,01,000 | రూ.117/- కేజీకి | 1415.000 | 99,39,000 | రూ. 70/- కేజీకి | 474.000 | 23,50,000 | రూ. 50/- కేజీకి |
| | మొత్తం | 266.00 | 18,23,000 | | 1871.000 | 2,12,55,000 | | 1888.000 | 1,38,57,000 | | 698.000 | 40,25,000 | |

1. 2014-15 నుండి 2017-18 (సెప్టెంబరు 2017 వరకు) సేకరించిన చింతపండు మొత్తం పరిమాణం - 879.000 క్వింటాళ్లు, విలువ రూ. 70,47,000.
2. 2014-15 నుండి 2017-18 (సెప్టెంబరు 2017 వరకు) సేకరించిన మిర్చి మొత్తం పరిమాణం - 3844.00 క్వింటాళ్లు, విలువ రూ. 3,39,13,000.

పై వస్తువులను వర్తమాన మార్కెటు ధరలతో భద్రాద్రి-కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలోని భద్రాచలం, ఏటూరు నాగారం మరియు కామారెడ్డి ప్రాంతాలలోని ఎస్‌టి రైతుల నుండి సేకరించడం జరుగుతున్నది. వీటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లందు మండలం, సుదిమల్ల గ్రామం వద్ద ప్రాసెస్ చేసి, నిల్వ చేయడమవుతున్నది. పూర్తిగా తయారైన వస్తువులను హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, వైవాసిక పాఠశాలలు, కళాశాలలు వంటి విద్యా సంస్థలకు సరఫరా చేయడంతో పాటు ఏజెన్సీ ప్రాంతాలలోని డిఆర్ డిపోలు/ సబ్-డిపోలు ద్వారా గిరిజనులకు అమ్మడమవుతున్నది.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజక వర్గం):–** అధ్యక్షా, జిసిసి ద్వారా ఇప్పటికే మన ప్రభుత్వం మిర్చి, చింతపండును సేకరించినట్లుగా మంత్రిగారు తన జవాబులో చెప్పారు. ఏజన్సీ ప్రాంతంలో గానీ, మైదాన ప్రాంతంలో గానీ ఎంతో కష్టపడి గిరిజనులు వ్యవసాయం చేసుకుంటున్నారు. వారి ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచుకునేందుకు మైదాన ప్రాంతంలో గానీ, ఏజన్సీ ప్రాంతంలో కానీ కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటారా? గిరిజనులు తేనె సేకరించడం, కూరగాయలు పండించడం జరుగుతోంది. వాటికి సరైన రీతిలో ధరలు రావాలంటే కోల్డ్ స్టోరేజీలు అవసరం కాబట్టి ప్రభుత్వం వీటిని ప్రోత్సహిస్తుందా? ఈ ఉత్పత్తులను సేకరించడానికి మండల్ లెవెల్ స్టాక్ పాయింట్స్ ఎన్ని ఉన్నాయి, ఎన్ని డిపోలు రాష్ట్రంలో ఏర్పాటు చేశారు? దయచేసి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, గిరిజనులు తెచ్చే అటవీ ఉత్పత్తులను కొనడానికి 1956లో గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ ఏర్పాటైంది. అటవీ ప్రాంతంలో నివసించే అడవి బిడ్డలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తక్కువ కాబట్టి, మోసం జరగడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, వాళ్లు సేకరించిన అటవీ ఉత్పత్తులను ఈ కార్పోరేషన్ ద్వారా కొనే పద్ధతి ఉంది. చింతపండు, కరక్కాయ వంటి 20, 22 అటవీ ఉత్పత్తులను గిరిజనులు తెస్తారు. రాష్ట్రంలో ఉట్నూరు, భద్రాచలం, ఏటూరు నాగారం ప్రాంతాలలో మూడు ఐటిడిఏ లున్నాయి. వాటికి అనుబంధంగా అనేక చోట్ల మండల ఆఫీసులు, డివిజను ఆఫీసులున్నాయి. వీటి ద్వారా గొప్పగా గిరిజనులు తెచ్చే ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాం. దానికి తార్కాణం ఏమంటే – అసెండింగ్ ఆర్డర్‌లో ఎలా పెరిగిందో చెబుతున్నాను, 2014–15లో గిరిజన ఉత్పత్తుల సేకరణ కోసం రూ.106.35కోట్లు ఖర్చు పెడితే, 2015–16లో 137.76 కోట్లు ఖర్చు పెట్టాం, అంటే దాదాపు రూ.31కోట్లు పెంచుకున్నాం. 2016–17 ఆర్థిక సంవత్సరంలో రూ.143.84 కోట్లు ఖర్చు చేశాం. 2017–18లో ఇప్పటి వరకు రూ.59కోట్లు ఖర్చు పెట్టాం.

**11.20 ఉ.** గిరిజన ప్రాంతాల్లోనే కాకుండా, మైదాన ప్రాంతాల్లో కూడా పసుపు, మిర్చి వంటి ఇతరత్రా పంటలను నేరుగా సేకరించడం జరుగుతోంది. ప్యాడీ వంటి తదితర పంటలను గిరిజన కార్పోరేషన్ మరియు సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ అనుసంధానం చేసుకొని సేకరించడం

జరుగుతోంది. ఇప్పటికే అనేక ప్రాంతాలో 18 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్స్ కట్టుకున్నాము. అవసరమైతే కోల్డ్ స్టోరేజ్‌లు కూడా కట్టుకుంటాం.

అధ్యక్షా, గిరిజనుల నుండి ఎంత విలువ కలిగిన సరుకు వచ్చినా కొనడానికి, నిల్వ చేసుకోవడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆవిధంగా ప్రాసెస్ చేసిన వస్తువులను ప్రభుత్వ హాస్టళ్ళలో, రెసిడెన్షియల్ హాస్టళ్ళలో ఉండే పిల్లల కోసం ఖర్చు పెడతాం కాబట్టి, ఇది నాణ్యతకు ప్రతిరూపం కాబట్టి, తప్పకుండా ప్రయత్నం చేస్తామని తమరిద్వారా తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల పట్ల ఒక స్పెషల్ ఫోకస్ ఉంటుందనీ, వారి పట్ల స్పెషల్ కన్సర్న్ ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని చెబుతూ, వాళ్ళకి ఏ అవసరమున్నా కూడా, బడ్జెట్ అనే కోణం కాకుండా, మానవీయ కోణంలో వారిని ఆదుకుంటుందని, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తమరిద్వారా తెలియజేస్తున్నాను.

**శ్రీ సభావత్ రాములు నాయక్:–** అధ్యక్షా, జిసిసికి సంబంధించిన ట్రైబల్ ఏరియాలో చింతపండు, గోందు వంటి పలు పదార్థాలను రైతులు తీసుకువస్తారు. కొంత దళారీ వ్యవస్థ అక్కడక్కడ ఉంది. వీళ్ళను నేరుగా జి.సి.సి.కి పోకుండా, వాళ్ల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని, వాళ్ళను నడిమిట్ల ఆపుకొని తక్కువ రేట్లకు తీసుకుంటున్నారు. అటువంటి దళారులపైన శాఖ పరంగా ఏమైనా చర్యలు తీసుకోగలరేమో గౌరవ మంత్రివర్యులు తెలుపవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్ :–** అధ్యక్షా, ఇంతకు మునుపు కూడా నేను చెప్పాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి బ్రోకర్ల మీద, దళారుల మీద ఉక్కుపాదం మోపి వారిని అణచివేయడం ఖాయం. కాబట్టి, అటువంటి విషయాలు మీ దృష్టికి వస్తే ప్రభుత్వానికి చెప్పండి, వెంటనే చర్యలు తీసుకుంటాం.

## రంగారెడ్డి జిల్లా, బండ్లగూడ ఖల్సా వద్ద సూరం చెరువులో భవన అక్రమ నిర్మాణం

ప్రశ్న నెం.2150(77)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, టి. సంతోష్‌కుమార్, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పాత నగరంలోని బండ్లగూడ వద్ద, రంగారెడ్డి జిల్లా, బండ్లగూడ ఖల్సా గ్రామం, మండలంలోని సర్వే నెం.62లో సూరం చెరువు ఎఫ్‌టిఎల్‌లో అతిపెద్ద భవనాన్ని నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవ ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. హైదరాబాదులో ఎప్పుడూ నీళ్ళు ఉండాలనే ఉద్దేశ్యంతో కులీకుతుబ్‌షా డైనాస్టీ, మొఘల్ డైనాస్టీ, నిజామ్ డైనాస్టీల కాలంలో హైదరాబాదు చుట్టు ప్రక్కల వందల కొద్దీ చెరువులను త్రవ్వించారు. ఈ చెరువులను ఏవిధంగా రక్షించుకోవాలనే విషయంపై గతంలో ఎన్నోసార్లు ఈ సభలో చర్చించడం జరిగింది. ప్రత్యేక చర్చను కూడా చేపట్టడం జరిగింది. ఇప్పుడు సూరం చెరువులోని శిఖం భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేయకుండా ఆపండి అని అడుగుతున్నాను. ఇంకా ఆ చెరువును అభివృద్ధి పరచాలని కోరుతున్నాను. ఆ చెరువులో నీళ్లు ఉంటే వాతావరణం కూడా బాగుంటుంది. కాబట్టి, అలాంటి చెరువులు, లేక్‌లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ.ల పరిధిలో, ఇరిగేషన్‌లో ఉన్న చెరువుల, లేక్‌ల వివరాలను ఇవ్వాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. వాటిలో ఏమైనా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే, వాటిని ఖచ్చితంగా ఆపేసి, ఆ చెరువులను కాపాడాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

جناب محمد محمود علی (Janab Md. Mahmood Ali): بنڈلہ گوڑہ خاسہ Village Survey No.62 سے متعلق TS.No.1, Book No.E, Ward No.264۔ ریونیو ریکارڈ میں آئے رام اور گئے رام کی حیثیت سے درج کیا گیا۔ HMD کی جانب سے جاری کردہ فہرست کے مطابق سورم چیرو ایک notified تالاب ہے NGC No.25/88 میں پاس کردہ Tribunal Land Grabber فیصلے کیخلاف چند افراد نے VP No.17664/2013 ہائی کورٹ میں فائل کیا ہے جہاں سے ۔Correspondent کو مداخلت نہ کرنے کیلئے interim order جاری ہوا۔ اس زمین پر ہونے والے ناجائز تعمیرات کے خلاف Primary Fisher Man Co-operative Society Limited. کی جانب سے ہائی کورٹ میں Public Interest litigation No.220/215 فائل کرکے Status order حاصل کیا گیا ہے۔ فی الوقت ہائی کورٹ میں یہ کیس چل رہا ہے۔ Status order کا وہ کیس چلنے کی وجہ سے وہاں پر کوئی قسم کی مداخلت نہیں ہے۔ اب اس وقت وہاں کوئی تعمیر نہیں ہو رہی ہے۔ پہلے تعمیر جو ہوئی تھی۔ اس کے لئے ہائی کورٹ کی ہدایت پر تحصیلدار، بنڈلہ گوڑہ منڈل اس سلسلہ میں کاروائی کر رہے ہیں۔ Agriculture Department کے ساتھ میٹنگ کے بعد ان سب کا تحفظ کیا جائے گا۔

## "క్యాడ్‌వార్మ్" క్రింద ప్రాజెక్టుల వివరణాత్మక ప్రాజెక్టుల నివేదికలు (డి.పి.ఆర్.లు)

ప్రశ్న నెం.2442(78)

శ్రీ పురాణం సతీష్‌కువవార్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో చేపట్టిన సిఏడిడబ్ల్యుఎఆర్ఎమ్ ప్రాజెక్టుల వివరాలు ఏమిటి;

(ఆ) సదరు విషయానికి సవివరమైన ప్రాజెక్టు నివేదికలును (డిపిఆర్‌లు) రూపొందించడమయిందా;

(ఇ) అయితే, ఈ అంశం క్రింద పనులను నిర్వహిస్తున్న ఏజెన్సీల వివరాలు ఏమిటి?

గౌరవ సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు):- (అ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనపరిషత్తు ప్రశ్న నెం.2442 కి వివరాలు

| వరుస సంఖ్య | ప్రాజెక్టు పేరు | సిసిఏ (హెక్టార్లలో) | సిఏడి పనుల అంచనా వ్యయం (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 1. | ఇందిరమ్మ వరద నీటి కాలువ సిఏడి ప్రాజెక్టు | 93587 | 232.970 |
| 2. | జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల సాగునీటి పథకం సిఏడి ప్రాజెక్టు | 248685 | 985.388 |
| 3. | రాజీవ్ భీమా ఎత్తిపోతల సాగునీటి పథకం సిఏడి ప్రాజెక్టు | 82153 | 286.350 |
| 4. | ఎస్ఆర్ఎస్‌పి-II సిఏడి ప్రాజెక్టు | 73138 | 272.613 |
| 5. | నీల్వాయి సిఏడి ప్రాజెక్టు | 5260 | 18.269 |
| 6. | రాలివాగు సిఏడి ప్రాజెక్టు | 1327 | 4.607 |
| 7. | మతాడివాగు సిఏడి ప్రాజెక్టు | 3340 | 12.376 |
| 8. | శ్రీ కొమరం భీం సిఏడి ప్రాజెక్టు | 9915 | 39.660 |
| 9. | పాలెంవాగు సిఏడి ప్రాజెక్టు | 4100 | 8.721 |
| 10. | జగన్నాధపురంలోని పెద్దవాగు సిఏడి ప్రాజెక్టు | 6073 | 52.550 |
| 11. | గొల్లవాగు సిఏడి ప్రాజెక్టు | 3845 | 15.380 |
| | | 531423 | 1928.884 |

(ఆ) అవునండీ.

(ఇ) పనులను ఇంకా అప్పగించలేదు.

**శ్రీ పురాణం సతీష్‌కుమార్ (స్థానిక సంస్థలు - ఆదిలాబాద్):-** అధ్యక్షా, ప్రశ్న (ఇ)ను నేను అడిగాను. "వర్కింగ్ ఏజెన్సీలను నియమించారా" అని నేను అడగలేదు. "డిపిఆర్ ఏజెన్సీలను మీరు డిసైడ్ చేశారా" అని నేను అడగడం జరిగింది. క్యాడ్‌వార్మ్(CADWARM) క్రింద 11 ప్రాజెక్టులను తీసుకుంటున్నట్లు నోటులో ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, కొమురంభీం అసిఫాబాద్ జిల్లాలో వట్టివాగు ప్రాజెక్టు ఉంది. 25,500 ఎకరాల ప్రతిపాదిత ఆయకట్టుతో నిర్మించిన ఆ ప్రాజెక్టు, గత పాలకుల నిర్లక్ష్యం వలన కనీసం నాలుగైదు వేల ఎకరాలకైనా సాగునీరందించే పరిస్థితి లేని కారణంగా, గత సమావేశాల్లో ఈ విషయమై ప్రస్తావించగా, క్యాడ్‌వార్మ్ క్రింద రూ.77.00 కోట్లు వెచ్చించి, ఆ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీలను, కాలువలను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు, చివరి పొలం వరకు నీళ్ళు అందిస్తామని ఆరోజు చెప్పడం జరిగింది. కానీ, క్యాడ్‌వార్మ్ క్రింద తీసుకున్న ఈ 11 ప్రాజెక్టులలో వట్టివాగు ప్రాజెక్టును చూపించడం జరగలేదు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులకు, పూర్తయిన ప్రాజెక్టులకు డి.పి.ఆర్.లను ఎప్పటిలోగా సిద్ధం చేస్తారు? వీలైనంత తొందరగా ఈ డిపిఆర్‌లను కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లయితే, వచ్చే సీజన్‌లోనైనా ఆయకట్టును పెంచుకునే అవకాశముంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్న చాలా విలువైనది. కానీ, సమయం తక్కువగా ఉన్నందున వీలైనంత వివరంగా చెప్పే ప్రయత్నం చేస్తాను. వారన్నట్లు నోట్‌లో తెలిపిన 11 ప్రాజెక్టులు, ఇప్పటికే ఏ.ఐ.బి.పి. క్రింద ఇంక్లూడ్ అయ్యాయి కాబట్టి, క్యాడ్‌వార్మ్ క్రింద ముందుగా 11 ప్రాజెక్టులను పంపడం జరిగింది. ఈ 11 ప్రాజెక్టులు కాకుండా మన రాష్ట్రంలో మరో 28 ప్రాజెక్టులు కూడా తయారు చేయడం జరుగుతోంది. ముందుగా పంపిన 11 ప్రాజెక్టులు ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు గనుక, వాటి డి.పి.ఆర్.లు సిద్ధంగా ఉన్నాయి, అందుకే వీటిని పంపాం. అయితే, ఇప్పటికే పూర్తయిన 28 ప్రాజెక్టులకు, డి.పి.ఆర్.లను ఫైనలైజ్ చేసేందుకోసం ఏజెన్సీలను షార్ట్‌లిస్ట్ చేశాం. ఆ ఏజెన్సీలకు కొన్ని కొన్ని ప్రాజెక్టులను అప్పజెప్పి, తద్వారా డి.పి.ఆర్.లను తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి కూడా పంపిస్తాం. ఈ 28 ప్రాజెక్టుల్లో గౌరవ సభ్యులు కోరిన "వట్టివాగు ప్రాజెక్టు" కూడా

ఉంది. 28 ప్రాజెక్టుల పేర్లు- ప్రియదర్శిని-జూరాల, నాగార్జున సాగర్, గుండ్లవాగు, అలీ సాగర్, గుత్ప, ఏఎంఆర్-ఎస్ఎల్‌బీసీ, సింగూరు, దిండి, నిజాం సాగర్, ఆర్డీఎస్, కడెం ప్రాజెక్టు, మూసీ ప్రాజెక్టు, ఆసిఫ్ నహర్, కోటిపల్లి వాగు(రంగారెడ్డి జిల్లా), గణపురం ఆనకట్ట, పోచారం, కౌలాస్ నాలా, స్వర్ణ, వట్టివాగు, ఎన్టీఆర్ సాగర్, పి.పి.రావు, సాత్నాలా, అప్పర్ మానేర్, శనిగారం, పాఖాల, గడ్డన్న వాగు, తాలిపేరు, నల్లవాగు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 50 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుండి 50 శాతం నిధులు తీసుకొని, చిట్టచివరి ఆయకట్టుకు పూర్తిస్థాయి నీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపొందించబడింది. దేశంలో మన రాష్ట్రం నుంచే ఎక్కువ ప్రాజెక్టులను ఈ కార్యక్రమంలో ఇంక్లూడ్ చేయడం జరిగింది.

**మిస్టర్ ఛైర్మన్:-** క్వశ్చన్ అవర్ ముగిసినట్లుగా సభ్యులు భావించాలి. సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలను వాయిదా వేయడం జరిగింది.

## II. సభా కార్యక్రమం

### 1. వాయిదా తీర్మానం

గౌరవ సభ్యులు ఎన్. రామచంద్ర రావు గారు, "తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన నోటిఫికేషన్లు, ఉద్యోగ ఖాళీలు మరియు నిరుద్యోగ సమస్యలపై సభను వాయిదా వేసి వెంటనే చర్చించాలని" ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమయింది.

### 2. ప్రత్యేక ప్రస్తావనలు

(a) **శ్రీ కాటేపల్లి జనార్థన్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో మాడపాటి హన్మంతరావు, హనుమాన్ వ్యాయామశాల పాఠశాల, ఆంధ్ర విద్యాలయం వంటి ఎంతో చరిత్ర కలిగిన పాఠశాలలున్నాయి. ఇంకా, రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్ మండలంలో గురుకుల విద్యాలయం, ఎన్.వి.సైన్స్ కళాశాల, వి.వి. కాలేజ్, ఆంధ్ర మహిళా సభవంటి ఎంతో చరిత్ర కలిగిన ఎయిడెడ్ విద్యాసంస్థల్లో దశాబ్దాల కాలంగా నియామకాలను నిలుపుదల చేయడం జరిగింది. దానివల్ల, ఆ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. కాబట్టి, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని అక్కడ నియామకాలపై ఉన్నటువంటి బ్యాన్‌ను ఎత్తివేసి, నియామకాలను వెంటనే చేపట్టి, తద్వారా ఆ విద్యాసంస్థల్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ నియామక ప్రక్రియ పూర్తయ్యే లోపుగా, గురుకుల పాఠశాలలో విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లుగా, ఎయిడెడ్ పాఠశాలల్లో పదవీ విరమణల వల్ల ఏర్పడ్డ ఖాళీలలో కూడా విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి రిపోర్టు చేస్తాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(b)**శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్:-** అధ్యక్షా, వంజరి కులస్తులు నాకు ఇచ్చిన రిప్రజెంటేషన్‌ను మీద్వారా, ప్రత్యేక ప్రస్తావన ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలనే దృక్పథంతో మీకు తెలియజేస్తున్నాను. "సుగాలి" జాతిగా పేరు కలిగిన "వంజరి" కులస్తులు, 30.06.1977 వరకు ఎస్.టి.జాబితాలో ఉన్నారు. 23.02.1979లో ఈ వంజరి కులాన్ని ఎస్.టి.జాబితా నుండి తొలగించి, బి.సి.(డి)-32 గా మార్చారు.

"వంజరి" అంటేనే వనంలో తిరగడం కాబట్టే, వీరికి వంజరి అనే పేరు వచ్చింది. వీరి వృత్తిని గమనించినట్లయితే, వీరు అడవుల్లో సంచరిస్తూ, సుగాలి అనే పేరుగలిగిన సంచార జాతిగా జీవిస్తున్నారు. వీరు పశువులను మేపుకుంటూ, అడవుల్లో సంచరిస్తూ, విస్తరాకులు కుట్టుకుంటూ, గోనె సంచులు కుడుతూ, వ్యవసాయ కూలీలుగా మాత్రమే కాకుండా ఎద్దుల మీద నిత్యావసర వస్తువులను మేసుకొని గ్రామ గ్రామాన అమ్ముకోవడం కులవృత్తిగా జీవిస్తున్నారు. కాబట్టి, 1977 వరకు ఎస్.టి. జాబితాలో ఉన్న వంజరి/సుగాలి కులస్తులను, 23.02.1979లో ఎస్.టి. జాబితా నుండి తొలగించడం జరిగినందున, వారిని తిరిగి ఎస్.టి.జాబితాలో చేర్చే అంశాన్ని పరిశీలించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సమాధానం పంపిస్తాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(c) **శ్రీ పూల రవీందర్:-** అధ్యక్షా, గతంలో కేంద్ర ప్రభుత్వ పథకం ఆర్.ఎం.ఎస్.ఏ.(రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాభియాన్) క్రింద పోస్టులను మంజూరు చేసి, వాటిని

హైస్కూల్స్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని జిల్లాల్లో ఉన్న టీచర్స్‌కు ఇచ్చే జీతాల విషయంలో “డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్” నుండి ఇబ్బందులు కలుగుతూ ఉంటోంది. మేము ఆ విషయమై ప్రయత్నం చేస్తే, ఒక నెల తరువాత వారికి జీతాలు క్లియర్ అవుతున్న పరిస్థితి ఉంది. అదేవిధంగా, పదవీ విరమణ వల్ల సబ్జెక్ట్ టీచర్స్ పోస్టుల్లో ఖాళీలు ఏర్పడుతున్న సందర్భాల్లో, ఆ సబ్జెక్ట్ టీచర్‌ను ఆరోజుతో పంపించకుండా, ఆ విద్యా సంవత్సరం చివరి వరకు అంటే, ఏప్రిల్ 23 వరకు ఆ పోస్టులో కొనసాగించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(d) **శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, ఇది పౌర సరఫరాల శాఖకు సంబంధించినటువంటి అంశం. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో నిజమైన లబ్ధిదారుడికి, నిర్దిష్టమైనటువంటి తూకంతో కూడిన సరుకును అందజేయడానికి, బోగస్ లబ్ధిదారులను ఏరివేయడానికి “ఇ–పాస్ సిస్టమ్”ను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, “ఇ–పాస్ విధానం” అమలులోకి తీసుకున్నామనే ఉద్దేశ్యంతో, ఆహార భద్రత కార్డులు, రేషన్ కార్డులను జారీ చేయడంలో జాప్యం జరుగుతోంది. కాబట్టి, “ఇ–పాస్ సిస్టమ్”తో సంబంధం లేకుండా, ఆహార భద్రత కార్డులు, రేషన్ కార్డులను ఎప్పటిలోగా అందించే ఏర్పాట్లు చేస్తారో తెలపవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను..

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

e)

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! Finance Minister صاحب یہاں بیٹھے ہوئے ہیں، GST کے بارے میں One Country One Tax کی بات کی جارہی ہے' اس کے بعد Finance Minister صاحب کا بھی Statement آیا کہ 35 اور ایسی چیزیں ہیں جس سے GST مستثنیٰ دیا جائے گا۔انہوں نے دلّی میں Statement بھی دیا۔ہم ان سے یہ جاننا چاہتے ہیں One Country One Tax نظریہ کے بعد پٹرول، ڈیزیل اور گیس کی قیمت ہر ماہ بڑھتی ہی جارہی ہے۔آپ اگر دیکھیں گے 2014 میں اور 2014 سے پہلے Worldwide، ایک بیارل کروڈ آئیل کی قیمت 140 ڈالر تو اب یہ 51 to 52 ڈالر ہے۔اس سے یہ معلوم ہوا کہ فی لیٹر پٹرول کی قیمت 35 روپیے ہوگی لیکن آج 73 روپے فی لیٹر حیدرآباد میں دیا جا رہا ہے ۔ اس طریقہ سے ڈیزیل بھی 63 روپے فی لیٹر آج کا ریٹ ہے، لیکن اگر کروڈ آئیل کا process نکال کر دیکھیں گے تو 25 روپے میں ڈیزیل کی قیمت ہونی چاہئے ۔ہم آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کر رہے ہیں کہ وہ Government of India کو pressurise کریں یا نہیں تو آپ VAT ہٹادیں، VAT کی شرح کم کریں' کیوں کہ دوسرے ممالک جیسے سری لنکا، پاکستان میں اس کی قیمتیں بہت کم ہیں جبکہ وہاں پر پٹرول کی پیداوار ہی نہیں ہوتی۔اس طرح سے اسٹیٹ Tax بہت زیادہ ہے۔اسے کم کروائیں' یا نہیں تو One Country One Tax کے دائرہ میں GST لے کر آئیں' پٹرول، ڈیزیل اور گیس کی قیمتوں میں ہر ماہ 4 روپے 50 پیسے کا اضافہ ہو رہا ہے۔اس طرح سبسیڈی کے نام پر پوری سبسیڈی ہی نکالی جارہی ہے اور قیمتوں میں اضافہ کیا جا رہا ہے۔ میں آپ کے ذریعہ Finance Minister سے یہ گزارش کر رہا ہوں کی اسٹیٹ کے اندر VAT کم کریں یا پھر اس کو GST کے دائرہ میں لائیں ۔

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, గౌరవనీయులు షబ్బీర్ అలీ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. పరిశీలిస్తాం.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

11.40 ఉ. f) **శ్రీ బలసాని లక్ష్మీనారాయణ :–** అధ్యక్షా, ఇటీవలి కాలంలో మహిళలకు ఎక్కువగా గర్భాశయ ముఖద్వారం వద్ద మరియు చెస్ట్ వద్ద క్యాన్సర్‌లు వస్తున్నాయి. ఈ వ్యాధులు ఎక్కువగా గిరిజన ప్రాంతాల్లోనే వస్తున్నాయని ఈమధ్య కాలంలో చేయబడిన ఒక సర్వేలో తేలింది. కాబట్టి, ఈ వ్యాధుల బారిన పడకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో గిరిజన ప్రాంతాల్లో పెద్దఎత్తున అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గిరిజనులను చైతన్యం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మారెడ్డి:–** అధ్యక్షా, సభ్యులు అడిగిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం దానిని పరిశీలిస్తుంది.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(g) **శ్రీమతి ఆకుల లలిత (శాసనసభ నియోజకవర్గం):** అధ్యక్షా, రాష్ట్రంలోని జనాభాలో 58శాతం బిసిలున్నారు. కాబట్టి, దామాషా ప్రకారం విద్య, ఉద్యోగాలు మరియు లోకల్ బాడీల్లో బిసిలకు 30శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నాను. అధ్యక్షా, ప్రభుత్వం బిసి కమీషన్ ఏర్పాటు చేసినప్పటికీ, దానికి అధికారాలేమి ఇవ్వలేదు. రాష్ట్రంలోని ఎంబిసిలకు ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించింది. అలాగే బిసిలకు కూడా రూ.30కోట్లు కేటాయించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బిసి విద్యార్థులకి ప్రభుత్వం ఇంకా రూ.11,000కోట్ల ఫీజ్ రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉంది, వాటిని కూడా చెల్లించాలని కోరుతున్నాను. 20 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ 11 ఫెడరేషన్స్ ఏర్పాటు చేసింది, వాటిని ప్రభుత్వం రద్దు చేయాలని అనుకుంటున్నట్లుగా తెలిసింది. కాబట్టి, వాటిని రద్దు చేయకుండా కొనసాగించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, ఈ రాష్ట్రం 85శాతం అణగారిన వర్గాలకు నిలయమని గౌరవ ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. కాబట్టి, మా బడ్జెట్, అందులో కేటాయింపులు గానీ వారి కోసమే ఉంటాయి. ఏదో వారిని చులకన చేశారనే భావన మంచిది కాదు. కాబట్టి,

తప్పకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అడుగులో అణగారిన వర్గాల శ్రేయస్సే ఎజెండాగా ఉంటుంది.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(h) **శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు – హైదరాబాద్):–** అధ్యక్షా, ఈరోజు సోషల్ మీడియా, అడ్వాంటేజ్ కంటే ఎక్కువగా డిస్అడ్వాంటేజ్ అయింది. సోషల్ మీడియాలు ఐనటువంటి స్కాప్, ఇన్స్టాగ్రామ్, లింగ్డిన్, గూగుల్ప్లస్ వంటివన్నీ ఇంటర్లింక్ కంపెనీలు. ఇవన్నీ కూడా ఫారిన్ కంపెనీలు, వాటి లాస్ అంతా కూడా ఫారిన్కి సంబంధించినవే. వారి ఓన్ లా పెట్టి వారు నడిపిస్తున్నారు. ముఖ్యంగా మన దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ ఎక్కువగా వాడేది ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్. ఈమధ్య కాలంలో ఎక్కువగా ఫేస్బుక్లో క్రైమ్ జరుగుతుంది. ఎవరంటే వారు విచ్చలవిడిగా ఫేక్ అకౌంట్స్ పెట్టి, ఫేక్ అకౌంట్స్ ద్వారా ఎవరినీ ఉపేక్షించకుండా గౌరవ ప్రధాన మంత్రి గారి మీద, గౌరవ ముఖ్యమంత్రి గారి మీద, గౌరవ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల మీద ఇష్టం వచ్చినట్లు కామెంట్స్ చేసి వారియొక్క పర్సనల్ ఇమేజీని అసాసినేషన్ చేస్తున్నారు.

ఫేస్బుక్లో ఎక్కువగా సెక్స్ అట్రాక్షన్, మనీస్కామ్, బ్లాక్మెయిలింగ్, హరాస్మెంట్, సైబర్ పూలింగ్ లాంటి క్రైమ్ జరుగుతుంది. ఇందులో అన్నింటికంటే ముఖ్యంగా బ్లూవేల్ అనే గేమ్ని ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. దానిని డేరింగ్గేమ్ అని అంటారు, దానికి యంగ్స్టర్స్ అంతా కూడా అట్రాక్షన్ అవుతున్నారు. అందులో 10 టాస్క్లిస్తారు. అందులో భాగంగా కట్ యువర్ హ్యాండ్, కట్ యువర్ లిప్స్, స్లీప్ ఆన్ది ట్రాక్, జంప్ ఫ్రమ్ది బిల్డింగ్, యు బర్న్ యువర్ సెల్ఫ్ అనేటువంటి వివిధ టాస్క్లన్నీ ఇస్తుంటారు. ఈ గేమ్ వల్ల ఇప్పటికే పది నుండి ఇరవై మంది సుసైడ్ చేసుకున్నారు.

ఇలాంటివన్నీ కూడా సొసైటీలో ఒక పెద్ద భారంగా మారాయి. వీటివల్ల పిల్లల భవిష్యత్ అంతా కూడా పాడైపోతోంది. వీటిని నియంత్రించడానికి, కర్బ్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా చట్టాలు రూపొందించడానికి అవకాశం ఉందా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన రాష్ట్రంలో సైబర్పై చట్టాలున్నప్పటికీ, వాటిని ఇంకా బలోపేతం చేస్తూ, ఒకవేళ ఇటువంటి గేమ్లకి గానీ, ఇతరత్రా వాటికి రిజిస్ట్రేషన్ ఏమైనా ఉందా? ఉంటే వాటిపై చర్యలు తీసుకోడానికి చట్టాలు రూపొందించి వాటిని కంట్రోల్ చేయడానికి ఏమైనా అవకాశాలున్నట్లయితే తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన అంశం, చాలా సీరియస్ అంశం. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి, తప్పకుండా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

## 3. పిటిషన్

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, ప్రభుత్వ పబ్లిక్ హెల్త్ సూపర్వైజర్స్ వేతనాలతో సమానంగా ప్రభుత్వ హెల్త్ సూపర్వైజర్స్కు అదే రకమైన వేతనాలు చెల్లించాలని Telangana Indian Medicine Doctors Welfare Association తరఫున తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే, వారి, వీరి అర్హతలు ఒకే రకమైనవి మరియు వృత్తి కూడా ఒకే రకమైనటువంటిది.

(పిటిషన్ను గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది.)

**మిస్టర్ ఛైర్మన్:–** 'టీ' విరామం కొరకు సభను 15 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

('టీ' విరామం కొరకు సభ ఉదయం 11.47 గంటలకు వాయిదా పడింది.)

12.00 మ. ('టీ' విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.08 గంటలకు పునఃప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

### 4. ANNOUNCEMENT

**MR. CHAIRMAN:-** I am to announce to the House that lunch has been arranged today for the Hon'ble Members in the dining hall of the Jubilee Hall. As such all the Members are requested to participate in the lunch. The Press is also invited to participate in the lunch.

## III. లఘు చర్చ

### కె.సి.ఆర్. కిట్స్పై స్వల్ప వ్యవధి చర్చ

మిస్టర్ ఛైర్మన్ : కెసిఆర్ కిట్స్ అనే అంశం మీద మాట్లాడవలసిందిగాను మరియు దానికి సంబంధించిన ముఖ్యాంశాలను వివరించవలసిందిగా సంబంధిత శాఖ మాత్యులు డా. సి. లక్ష్మారెడ్డి గారిని కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మా రెడ్డి:–** అధ్యక్షా, ఈ కెసిఆర్ కిట్స్ అనే పథకం వెనుక ఉన్న నేపథ్యం ఏమిటంటే, ప్రభుత్వం పేదలకు ఎంసిహెచ్ సర్వీసులను సమకూర్చడంలో సంబంధం కలిగి

ఉంది. రాష్ట్రంలో సంస్థాగత ప్రసవాల సంఖ్య 92 శాతంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ సౌకర్యాల ద్వారా ప్రసవాలు చాలా స్వల్పంగా 31 శాతం మాత్రమే ఉన్నాయి. పేద ప్రజలు ప్రసవాల కోసం తమ స్వంత వనరుల నుండి అధికంగా ఖర్చు చేస్తున్నారు. సి–సెక్షన్ల రేట్లు చాలా ఎక్కువగా 58 శాతం ఉండగా ప్రత్యేకించి ప్రైవేటు ఆసుపత్రులలో 74 శాతంగా ఉన్నాయి.

ఈ పథకం యొక్క లక్ష్యాలు ఏమిటంటే, 1) మాతృత్వ మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్)ని తగ్గించడం, 2) నవజాత శిశువుల మరణాల నిష్పత్తి (ఐఎంఆర్)ని తగ్గించడం, 3) నాణ్యమైన సంరక్షణను కల్పించడం, 4) గర్భిణీ స్త్రీల వేతన నష్టాలను పూరించడం, 5) నాణ్యమైన ఎఎన్‌సి చెకప్‌లను జరిగేలా చూడడం, 6) ప్రభుత్వ సంస్థలలో ప్రసవాలను పెంపొందించడం, 7) విచక్షణా రహిత సి–సెక్షన్లను కనీస స్థాయికి తేవడం నిమిత్తం "కెసిఆర్ కిట్స్" కార్యక్రమంగా పిలిచే ఒక కొత్త చర్యను ప్రారంభించడమయింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు పేట్లబురుజులోని ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రిలో 02.06.2017 తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం క్రింద సమకూర్చే ఆర్థిక సహాయ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| విడత | మొత్తం | షరతులు |
|---|---|---|
| 1వ | రూ.3,000/- | • గర్భధారణను ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యంలో రిజిస్ట్రేషన్ చేయడం.<br>• ఐఎఫ్ఎ మాత్రలు, టిటి ఇంజెక్షన్‌తో మెడికల్ అధికారులతో కనీసం రెండు ఎఎన్‌సి చెకప్‌లు. |
| 2వ | రూ.5,000/- (ఆడ శిశువు) రూ.4,000/- (మగ శిశువుకు) | • ప్రసవాన్ని ప్రజారోగ్య సంస్థలో నిర్వహించడం, ప్రసవం తరువాత బేబి పౌడరు, సబ్బు, బేబి ఆయిల్, దోమతెర, బేబి పరుపు, నవజాత శిశువుకు 2 డ్రెస్‌లు, తల్లికి రెండు చీరలు మొదలైనవి 15 వస్తువులలో కిట్‌ను కూడా ఇవ్వడమవుతుంది. |
| 3వ | రూ.2,000/- | • 3½ నెలల వయస్సులో మొదటి టీకా |
| 4వ | రూ.3,000/- | • 9 నెలల వయస్సులో శిశువుకు మీజిల్స్ వ్యాక్సిన్, విటమిన్–ఎ, జెఇ మొదటి డోస్‌ను ఇవ్వాలి. |

ద్రవ్యరూప ప్రయోజనానికి అదనంగా క్రింది చక్కని నాణ్యమైన వస్తువులతో కూడిన ఒక తల్లి–బిడ్డ కిట్‌ను ప్రసవానంతరం వెనువెంటనే అందించడమవుతుంది.

1. శిశువు బెడ్‌తో పాటు దిండు మరియు దోమతెర – 1
2. శిశువు సంరక్షణ కొరకు పొడి నీటి ప్రూఫ్ మ్యాట్ – 1
3. శిశువు షార్ట్ దుస్తులు
4. శిశువును చుట్టే దుస్తులు – 2
5. శిశువు డైపర్స్ – 2
6. కిట్ బ్యాగ్ – 1
7. శిశువు పౌడర్ 200 గ్రాములు – 1
8. శిశువు షాంపూ 100 ఎంఎల్
9. శిశువు తైలం 200 ఎంఎల్ –1
10. శిశువు సబ్బు 100 గ్రాములు – 1
11. శిశువు సబ్బు డబ్బా – 1
12. శిశువు ఆట వస్తువు – 1
13. ప్లాస్టిక్ బాస్కెట్ – 1
14. రెండు చేనేత చీరలు
15. తల్లికోసం 75 గ్రాముల సబ్బు

<u>కెసిఆర్ కిట్ కార్యక్రమంలో క్రింది ప్రమేయాలను చేపట్టడమయింది.</u>

(i) సురక్షిత మైన మాతృత్వం కోసం సమగ్ర అప్రోచ్
(ii) జనన ప్రణాళిక
(iii) లేబర్ రూంలను ప్రమాణీకరించడం
(iv) మొదటి రిఫరల్ యూనిట్లను పటిష్టపరచడం
(v) గిరిజన, మారుమూల ప్రాంతాలలో స్పెషాలిటీ సర్వీసులు
(vi) హైరిస్క్ గర్భిణులను కనిపెట్టడం
(vii) వెనక్కు తీసుకురావడంతోపాటు రిఫరల్ రవాణా
(viii) ఉచిత మందులు, రోగ నిర్ధారణలు
(ix) నైపుణ్య ఆధారిత సమర్థ శిక్షణ
(x) ప్రసవ పూర్వ చెకప్‌లు, ప్రసవం నిమిత్తం గర్భిణులను తీసుకువెళ్లడం
(xi) రిఫరల్ విధానాన్ని పటిష్టపరచడం (ఇంటినుండి కేంద్రానికి, అంతర్గత కేంద్రాలు, తిరిగి వదిలి పెట్టడం)

గర్భిణులను కనిపెట్టడం, హైరిస్క్ గర్భిణులు, నవజాత శిశువులు ప్రత్యక్షప్రయోజన బదిలీ (డిబిటి) ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బును బదిలీ చేయడం కోసం ఒక కొత్త సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయడమయింది.

కెసిఆర్ కిట్ కార్యక్రమం అమలులో భాగంగా సమకూర్చిన సర్వీసులను మెరుగుపరచడానికి అనేక ఇతర ఎంసిహెచ్ కార్యకలాపాల అదనపు భారాన్ని భరించడానికి ప్రారంభ చర్యలను చేపట్టడమయింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**1. మానవ వనరులు :-** సిహెచ్‌సిలు, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రులలో పనిచేయడానికి డాక్టర్లు, ఇతర పారా-మెడికల్ సిబ్బంది వంటి వివిధ కేడర్లలోని 3943 రెగ్యులర్ కొత్త పదవులను ఏర్పాటు చేయడమయింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | కేడరు | ఏర్పాటు చేసిన పదవుల సంఖ్య |
|---|---|---|
| 1. | డాక్టర్లు | 2397 |
| 2. | నర్సులు | 968 |
| 3. | పారా-మెడికల్ | 442 |
| 4. | పరిపాలన | 136 |

పైన పేర్కొన్న పదవులతోపాటుగా, ఎన్‌హెచ్‌ఎం క్రింద 500 స్టాఫ్ నర్స్‌ల పదవులను ఏర్పాటు చేయడమయింది. ప్రధాన ఆసుపత్రులలో అదనపు పని భారాన్ని తట్టుకోవడానికి ఎన్‌హెచ్‌ఎం క్రింద 110 స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించడమయింది. రాష్ట్రంలో మానవ వనరుల నిర్వహణ సమాచార వ్యవస్థను (హెచ్‌ఆర్‌ఎంఐఎస్) అమలు చేయడమయింది.

**2. మౌలిక సదుపాయాలు:-** జిల్లా ఆసుపత్రులకు 150 పడకల తొమ్మిది మాతా, శిశు ఆరోగ్య బ్లాకులను ఏర్పాటు చేసి, అనుబంధించడమయింది. మరో ఏడు 100 పడకలు, ఐదు 50 పడకలు ఎంసిహెచ్ బ్లాకులను మంజూరు చేయడమయింది. 231 లేబరు రూములను ప్రమాణీకరించడమయింది, 95 లేబరు రూములను ఇప్పటికే పూర్తి చేయడమయింది.

పూర్తి చేసిన ఎంసిహెచ్ బ్లాకుల వివరాలు :

| వరుస సంఖ్య | పని | స్థలం |
|---|---|---|
| 1. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | సుల్తాన్ బజార్, హైదరాబాద్ |
| 2. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | జిల్లా ఆసుపత్రి, జనగామ |
| 3. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | జిల్లాఆసుపత్రి,మహబూబ్‌నగర్ |
| 4. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | జిల్లా ఆసుపత్రి, నల్గొండ |
| 5. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | జిల్లా ఆసుపత్రి, సంగారెడ్డి |
| 6. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | జిల్లా ఆసుపత్రి, ఖమ్మం |
| 7. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | జిల్లా ఆసుపత్రి, కరీంనగర్ |
| 8. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | జిల్లా ఆసుపత్రి, తాండూరు |
| 9. | 150 పడకల ఎంసిహెచ్ బ్లాకు | జిల్లా ఆసుపత్రి, కింగ్‌కోఠి |

**3. 102 సర్వీసులు:-** ఎఎన్‌సిలకు గర్భిణీ స్త్రీలను తీసుకురావడం, ఎఎన్‌సిలకు ప్రసవానికి తీసుకురావడం, ప్రసవం, ప్రసవం తర్వాత వదిలిపెట్టడం, టీకాలు వేయడం వంటి వాటికోసం గిరిజన ప్రాంతాలలో ప్రస్తుతం 50 వాహనాలు సర్వీసులను అందిస్తున్నాయి. నెలలో మరో 200 వాహనాలను సమకూర్చడమవుతుంది.

**4. ప్రత్యేక నవజాత శిశు సంరక్షణా యూనిట్లు:-** రాష్ట్రంలో ప్రస్తుతానికి 22 ప్రత్యేక నవజాత శిశు సంరక్షణా యూనిట్లు ఉన్నాయి. ఈ యూనిట్లు ప్రతి సంవత్సరం వేలమంది శిశువులను రక్షిస్తున్నాయి. ఈ సంవత్సరం మరో 9 కొత్త యూనిట్లను ఏర్పాటు చేయడమవుతుంది.

**5. ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు:-** జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రులలో 20 ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను ఏర్పాటు చేయడమవుతుంది.

**6. మిడ్ వైఫరీ కోర్సు:-** ఈ సంవత్సరం నుండి నైవాసిక 18 నెలల మిడ్ వైఫరీ కోర్సును ప్రారంభించడమవుతున్నది. ఒక బ్యాచ్‌లో 30 మంది సభ్యులు ఉంటారు. ఈ కోర్సు కరీంనగర్, జిల్లా ఆసుపత్రిలో 2017, నవంబరు 15 నుండి ప్రారంభమవుతుంది. యుకె మిడ్ వైఫరీ కన్సల్టెంటు ఉచితంగా మిడ్ వైఫరీ మార్గదర్శకత్వం, మద్దతును ఇస్తున్నారు. లేబరు రూములలో 3-5 సంవత్సరాల పని అనుభవం ఉండి, మాతృత్వ ఆరోగ్యానికి సంబంధించి ఆసక్తి ఉన్నవారితో డెలివరీ పాయింట్లన్నింటి నుండి ఈ కోర్సులో శిక్షణ పొందడానికి 30 మంది స్టాఫ్ నర్సులను (సర్వీసులో ఉన్నట్టి శాశ్వత, ఒప్పంద) ఎంపిక చేయడమయింది.

<u>కెసిఆర్ కిట్ ప్రస్తుత స్థితి :</u>

| | | |
|---|---|---|
| 1. నమోదైన గర్భిణీ స్త్రీల మొత్తం సంఖ్య | : | 560720 |
| 2. 2017, జూన్ 2వ తేదీ తర్వాత చేసిన ఎఎన్సిల సంఖ్య | : | 352721 |
| 3. ప్రసవాల సంఖ్య | : | 93927 |
| 4. లబ్ధిదారులకు పంపిణీ చేసిన కిట్ల సంఖ్య | : | 91148 |
| 5. బదిలీ చేసిన మొత్తం, ఖర్చు చేసిన వ్యయం | : | 84.87 కోట్లు |

(31.10.2017 నాటికి)

కెసిఆర్ కిట్టును విజయవంతంగా అమలు చేసిన తర్వాత, ప్రభుత్వ ఆరోగ్య సంస్థలలో ప్రసవాలు బాగా పెరిగాయి. 2017, జనవరి నెలలో ప్రసవాల సంఖ్య 17,543, ఈ సంఖ్య 2017 సెప్టెంబరులో 26,898 కి పెరిగింది. అంచనా వేసిన ప్రసవాలను పురస్కరించుకొని ఇది 2017, జనవరిలో 32.9 శాతంగా ఉండి, 2017, సెప్టెంబరులో 50.44 శాతానికి పెరిగింది.

| వరుస సంఖ్య | నెల | ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య | అంచనా వేసిన ప్రసవాలకిగాను ప్రభుత్వఆరోగ్య సంస్థలలోడెలివరీల శాతం |
|---|---|---|---|
| 1. | 2017, జనవరి | 17543 | 32.90 |
| 2. | 2017, ఫిబ్రవరి | 16158 | 30.30 |
| 3. | 2017, మార్చి | 18534 | 34.76 |
| 4. | 2017, ఏప్రిల్ | 20895 | 39.18 |
| 5. | 2017, మే | 21549 | 40.41 |
| 6. | 2017, జూన్ | 22074 | 41.40 |
| 7. | 2017, జూలై | 26698 | 50.07 |
| 8. | 2017, ఆగస్టు | 26837 | 50.33 |
| 9. | 2017, సెప్టెంబరు | 26898 | 50.44 |

ఈ రకంగా గతంలో 30 శాతం నుండి దాదాపు 55 శాతానికి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య ప్రతి నెల పెరుగుతూ వస్తోంది. దీనివలన ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:-** కెసిఆర్ కిట్స్ అనే లఘు చర్చ పైన శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మరియు శ్రీమతి ఆకుల లలిత గారిని ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీమతి ఆకుల లలిత:-** అధ్యక్షా, రెండవసారి మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. కెసిఆర్ కిట్ పథకం బాగానే అమలు జరుగుతోంది. ఈ కిట్ ద్వారా ప్రభుత్వం తమకు రూ.12,000 లేదా రూ.13,000 ఇస్తుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆసుపత్రులలో బీద వర్గాల వారు రావడం జరుగుతోంది. అంతకుముందు కూడా నేను దీని గురించి ప్రస్తావించాను. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన సిబ్బంది, నర్సులు లేరు. చాలా మంది బాలింతలు రక్తహీనత వల్ల చనిపోతున్నారు. సరిపోను బెడ్స్ లేవు. ఉన్న బెడ్ షీట్స్‌ను ప్రతిరోజు మార్చమని చెప్పినా, మార్చడం లేదు. అటువంటివి చాలా సమస్యలు ఉన్నాయి.

గ్రామాలలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లలో డాక్టర్లు లేరు, లేబర్ రూములు కూడా లేవు. అక్కడ ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు నొప్పులు వచ్చినప్పుడు పట్టణానికి రావాలంటే దాదాపు 30, 40 కిలోమీటర్ల దూరం వరకు రావలసి వస్తుంది. అటువంటప్పుడు కొంతమంది దారి మధ్యలోనే ప్రసవించడం జరుగుతోంది. కాబట్టి అటువంటివి జరగకుండా సరైన చర్యలు తీసుకోవాలి. ఉదాహరణకు... మా నిజామాబాద్ జిల్లా, బోధన్ మండలంలోని పగిడిపల్లి అనే గ్రామంలో ప్రభుత్వం కొత్తగా పిహెచ్‌సి సెంటర్‌ని కట్టడం జరిగింది. కానీ, ఎప్పుడు చూసినా ఆ ఆసుపత్రికి తాళం వేసి ఉంటుంది. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన సిబ్బంది, పారా-మెడికల్, నర్సింగ్, రేడియాలజిస్టులు, అనెస్తీషియా డాక్టర్లు లేరు. కాబట్టి ప్రభుత్వం దానిమీద దృష్టి పెట్టి, తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్):-** అధ్యక్షా, కెసిఆర్ కిట్ పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఇప్పుడు మా సోదరి శ్రీమతి ఆకుల లలితగారు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న సమస్యల గురించి చెప్పడం జరిగింది. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు లేని రాష్ట్రాన్ని తెలంగాణకు అప్పజెప్పడం జరిగింది. ఇవ్వాళ దానిని సరిచేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు సంబంధిత శాఖ మంత్రిగారు తీసుకుంటున్నటువంటి చర్యలకు ఈరోజు రాష్ట్రం మొత్తం చాలా ఆశ్చర్యపోతున్నది. సంతోషపడుతున్నది.

12.20 మ. నిజానికి ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే విద్యా, వైద్య రంగాలు అభివృద్ధి చెందాలి. విద్యను బాగా అభ్యసించిన వ్యక్తి తప్పకుండా సమాజానికి మరియు అతని కుటుంబానికి ఉపయోగపడతాడు. వైద్యం అన్ని రకాలుగా అందుబాటులో

ఉంటే తను ఆరోగ్యంగా ఉండి సమాజంలో సేవలు చేసే అవకాశం వస్తుంది. వైద్యానికి పెద్ద పీట వేస్తూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న అనేక విషయాలను పొందుపరిచి ఒక పుస్తకాన్ని వైద్యశాఖ మంత్రిగారు డా.సి. లక్ష్మారెడ్డిగారు మన ముందు పెట్టడం జరిగింది. ఇందులో గ్రాఫిక్స్ లేవు. ఇందులో మనం నడుచుకుంటూ వస్తుంటే వెనకాల నుండి నీళ్లు పారుతున్నట్లుగా చూపించేటటువంటి అంశాలు ఏమి లేవు. ఇందులో కేవలం పత్రికల్లో వచ్చినటువంటి విషయాలు మాత్రమే ఉన్నాయి. కెసిఆర్ కిట్‌ను తీసుకున్న మహిళలు ఆనందంతో పులకరించి పోయినటువంటి ఫోటోలను మాత్రమే దీనిలో పొందు పరచడం జరిగింది. చేసే విషయాలను చెప్పేటటువంటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని చెప్పడానికి ఈ పుస్తకమే నిలువెత్తు నిదర్శనం.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న చర్యలు కడుపులో బిడ్డ పడింది మొదలు ఆ బిడ్డకు పెండ్లి ఖర్చులు ఇచ్చేంత వరకు ప్రతి బాధ్యతను తన భుజాల పైన వేసుకొని ఆ బాధ్యతల విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గకుండా చర్యలు చేపట్టారు. కడుపులో బిడ్డ పడగానే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో పౌష్టికాహారం(పాలు, గ్రుడ్లు)ని అందించడం జరుగుతోంది. అదే విధంగా ఆరోగ్యకరమైన బిడ్డనే తల్లి కనాలనే లక్ష్యంతో తమ సొంత బిడ్డలాగా ప్రసవం జరగాలనే ఆలోచనతో పథకాలను ప్రవేశపెట్టి దేశంలో ఏ రాష్ట్రం చేయని కార్యక్రమాలను మన ముఖ్యమంత్రిగారు చేపట్టారు. వాటిని తప్పకుండా రాష్ట్ర ప్రజలు హర్షిస్తారు. పెద్ద మనసుతో కాంగ్రెస్ పార్టీ కూడా హర్షిస్తుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే వారు ఎలాగూ చేయలేకపోయారు అనే భావన ఉంది కాబట్టి, చేస్తున్న మంచి పనులలో వారి సహకారం ఉంటుందనే భావన మాకు ఉంది.

గతంలో ఆడబిడ్డ పుట్టగానే అమావాస్యనాడు పుట్టిందని, ఇంకా వివిధ రకాలైన మాటలు మాట్లాడేవారు. కానీ నేడు ఆడపిల్ల పుట్టగానే మహాలక్ష్మి పుట్టిందనే పరిస్థితులు తెలంగాణలో కనిపిస్తున్నాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆడపిల్లలపైన అనేక పాటలు బాధతో పాడుకునే సందర్భాలు ఉండేవి.

"నిండు అమావాస్యనాడు ఓ లచ్చాగుమ్మడి, ఆడపిల్ల పుట్టినది ఓ లచ్చా గుమ్మడి అత్త చూడలేదు ఓ లచ్చాగుమ్మడి, మొగుడు ముద్దాడ లేదు ఓ లచ్చాగుమ్మడి"

వంటి పాటలు పాడుకుంటూ ఆడపిల్ల మీద జాలి చూపించేవారు. కానీ ఈనాడు ఆడపిల్ల పుడితే ఇంటిల్లిపాది సంతోషంగా ఉంటున్నారు. ఎందుకంటే కడుపులో పడగానే ఆసుపత్రికి వెళితే అనేక రకాలైన వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగింది. అదే విధంగా నాలుగు విడతల్లో డబ్బులను అందజేయడం జరుగుతోంది. గతంలో ప్రసవానికి ఆసుపత్రికి వెళితే బిడ్డ పుట్టడానికి, లేదా పుట్టిన తరువాత ఆ బిడ్డకి ఆరోగ్యం బాగోలేకపోతే పుస్తెలు లేదా భూములు అమ్ముకొని వైద్యం చేయించుకునే పరిస్థితులు కనపడేవి. ఈనాడు హైదరాబాదుకు ఆరు ప్రధాన రహదారులు ఉన్నాయి. ఆ రహదారులలో ఆసుపత్రులకు సంబంధించిన పెద్ద పెద్ద బోర్డులు కనిపిస్తాయి. అవి రాత్రిపూట చూస్తే రెస్టారెంట్ల బోర్డుల్లాగా కనిపిస్తాయి. రెస్టారెంట్ల వారు ప్రజలను ఏ విధంగా అయితే రుచికరమైన భోజనం దొరుకుతుందని ప్రజలను ఆకర్షిస్తారో ఆ విధంగా ఉంటున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులను వెనక్కి నెట్టి ప్రభుత్వ ఆసుపత్రులు ముందుకు వస్తున్నాయి. కొత్త ఆసుపత్రులను కట్టాలనే ఆలోచన చేయడం, 100 పడకలు గల ఆసుపత్రులను 150 పడకలు గల ఆసుపత్రులుగా మార్చాలనే నిర్ణయం తీసుకోవడం ఆసుపత్రుల బలోపేతానికి , పేదవాడికి వైద్యం విషయంలో ఇబ్బంది కలుగకుండా ఉండాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు, ఆ శాఖ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డిగారు తీసుకున్న చర్యలకు ప్రతి ఒక్కరు సంతోషపడుతున్నారు. అందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఉన్న అరకొర భూముల్లో పంటలు సరిగ్గా పండక గతంలో తెలంగాణలో ఉన్న (హైదరాబాదు కాకుండా) 9 జిల్లాల్లో దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారు. నీళ్లు లేక వ్యవసాయం చేసుకునే పరిస్థితులు లేనటువంటి పరిస్థితుల్లో ఆరోగ్యం బాగోలేకపోతే మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లుగా ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వమే ప్రజల ఆరోగ్యం గురించి బాధ్యత తీసుకున్నది. అమెరికా లాంటి బాగా అభివృద్ధి చెందిన దేశాలల్లో ఇలాంటి చర్యలు తీసుకుంటారు. మన రాష్ట్రానికి విదేశాల నుండి వచ్చిన కేంద్ర మంత్రి, విదేశాంగ మంత్రి ఇతర ప్రముఖులు మొదలగు వారు వైద్యం మరియు కెసిఆర్ కిట్ విషయంలో అభినందించి అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని ఈ విషయాల గురించి తెలుసుకొని వెళ్లడం జరుగుతోంది.

గతంలో ఆడపిల్లను కన్న తలిదండ్రులు పెండ్లి చేయడానికి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న పరిస్థితులను

మనం చూడటం జరిగింది. ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రిగారు మరియు నేను వరంగల్ పర్యటనలో ఉన్నారు. ఇల్లు కాలిపోయిన ఒక కుటుంబంలోనివారు ట్రైబల్ అమ్మాయి పెండ్లికి ఇబ్బందులు పడుతున్నారు. ఆ సందర్భంలో మేము అక్కడ నుండి వెళుతున్నాము. వారు ముఖ్యమంత్రి కెసిఆర్‌గారిని కలిసి ఇటువంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని అడిగిన వెంటనే కుటుంబానికి పెద్ద దిక్కుగా ఆ బిడ్డ బాధ్యతను తీసుకొని పెండ్లి చేసిన సంఘటనలు తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ ఉద్యమంలో జరిగాయి. అటువంటి పరిస్థితులను కళ్లారా చూసిన మన ముఖ్యమంత్రిగారు బిడ్డ పుట్టిన దగ్గర నుండి ఆ భారం కుటుంబానికి ఉండొద్దని తను ముఖ్యమంత్రి కాగానే నెల రోజుల్లోనే ప్రభుత్వం బాధ్యత తీసుకొని పథకాలను ప్రవేశపెట్టింది.

ఆడపిల్లలను కని చెత్త కుండీల పాలు చేస్తున్న సంఘటనలను, మరియు చనిపోయిందన్న పాప మళ్లీ బ్రతికిందన్న ఉదంతాలను పేపర్ల ద్వారా తెలుసుకొని ఎందుకు ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని సమీక్షించడం జరిగింది. దానికి కారణం ఆడపిల్ల అని తెలుసుకున్నారు. బాగా ఆలోచించి తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్ల పుడితే మహాలక్ష్మిగా భావించాలని ప్రారంభించిన పథకమే ఈ కెసిఆర్ కిట్ పథకం. ఈ పథకాన్ని అందరూ మెచ్చుకుంటున్నారు. గౌరవ సభ్యురాలైన సోదరి శ్రీమతి ఆకుల లలిత గారు చెప్పినట్లుగా ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ మధ్య కాలంలో నేను భువనగిరికి వెళ్లిన సందర్భంలో 100 పడకలు గల ఆసుపత్రిలో దాదాపు 50 మంది రోగులు వరండాలో ఉన్నారు. ఆ సమయంలో అక్కడ ఉన్న ఎం.ఎల్.ఎ.గారు, నేను చూసి వచ్చిన తరువాత ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారికి ఆ మాట చెప్పడం జరిగింది. 50 మందికి వసతులు లేని ఆసుపత్రి ఉంది సరిగ్గా చూసుకోవడం లేదనే పద్ధతిలో నేను చెప్పే ప్రయత్నం చేశాను. దానికి ముఖ్యమంత్రిగారు, "ఆ డాక్టర్ల గొప్పదనం, సిబ్బంది సహకారం లేకపోతే ఆ 50మంది ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఇబ్బందులు పడే వారు కదా" అనే కొత్త కోణంలో ఆలోచించి నాతో అన్నారు, అదే ఆయన దార్శనికతకు నిదర్శనం. ఆయన చాలా సందర్భాల్లో ఈ విషయాలను తెలియజేశారు. అవి పత్రికలల్లో కూడా వచ్చాయి. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది వచ్చిన వారిని క్షేమంగా ఇంటికి చేర్చాలనే లక్ష్యంతో సాధారణ ప్రసవం జరగాలనే విధంగా పని చేస్తున్నారు.

ఇంతకు ముందు మంత్రి డా.సి.లక్ష్మారెడ్డిగారు ప్రభుత్వ వైద్యం పైన ప్రజలకు నమ్మకం కుదరడం వలన ప్రైవేటు ఆసుపత్రులు అన్ని ఖాళీలు అయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రిగారి మీద నమ్మకం కుదిరింది. దీనిని ఖచ్చితంగా అమలు చేస్తారనే విశ్వాసం ప్రజల్లో కలిగింది. వైద్యం బాగుండాలనే ఆలోచనతో ఆ శాఖలో ఎప్పటికప్పుడు మంత్రిగారు సమీక్షలు చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులను పర్యవేక్షిస్తూ మంచి వైద్యాన్ని అందించడం వలన వైద్యశాఖ మంత్రిగారి ఆలోచన పైన నమ్మకం పెరిగింది. ప్రజలు ఆమోదించి, అభినందిస్తున్నారు.

ఈ పథకం ప్రారంభంలో అధికారులు, డాక్టర్లు, శ్రీ రాజేశ్వర్ తివారీ మొదలగువారు 15 వస్తువులతో కూడిన కెసిఆర్ కిట్‌ను దాదాపు 2,50,000 మందికి మాత్రమే పరిమితమవుతుందని తెలిపారు. కానీ ఇప్పటికే 4,50,000 నమోదు అయినట్లుగా ప్రభుత్వ వెబ్‌సైటులో మనకి కనిపిస్తుంది. డాక్టర్లకు బాధ్యత పెరుగుతున్న సందర్భంలో మనం కూడా తప్పకుండా మౌలిక సదుపాయల విషయంలో బాధ్యతగా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

ఇక్కడ ఉన్న సభ్యులందరూ కూడా ప్రజలతో మమేకమై ఉంటాం కాబట్టి, మా దగ్గరకు అనేక మంది రోగులు వస్తూ ఉంటారు. సి.ఎమ్. రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీ వంటి పథకాల క్రింద సహాయం చేయమని వస్తున్న వారిని చూస్తుంటే చాలా బాధగా ఉంటుంది. ఎందుకంటే వైద్యం కోసం నాయకులను లేదా సన్నిహితులను అప్పులు అడిగి వైద్యం చేయించుకొనే పరిస్థితులు ఉండకూడదు అనే ఉద్దేశంతో ప్రభుత్వమే తగిన వైద్య సౌకర్యాలను కల్పించింది. వైద్యశాఖ మంత్రిగారు లేదా ప్రిన్సిపల్ సెక్రటరీగారు ఇక్కడే ఉన్నారు. వారి టీమ్ చక్కగా పని చేసి, మంచి ఫలితాలను తీసుకొస్తూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తోంది.

ఇంత గొప్ప కార్యక్రమం జరుగుతుంటే అక్కడక్కడ బ్లాక్ స్పాట్స్ పడతాయి. అలాంటి మచ్చలు తెలంగాణ ప్రభుత్వం మీద పడకూడదు. నిజానికి పై స్థాయి అధికారులు చాలా చక్కగా పనిచేస్తున్నప్పటికీ టీవీలలో, పత్రికలలో అప్పుడప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల గురించి వార్తలు వస్తూనే ఉన్నాయి. పేట్ల బురుజులో ప్రసూతికి వచ్చిన అమ్మాయి దగ్గర రూ.1000/- క్రింది స్థాయి ఉద్యోగులు తీసుకున్నారన్న వార్తలు వచ్చాయి. తదుపరి రోజు ఆ విధంగా డబ్బులు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోబడ్డాయనే మరొక వార్త

మంత్రి గారు ప్రకటన ఇచ్చినట్లుగా కూడా పత్రికలలో రావడం జరిగింది. ఈ విషయాన్ని బట్టి చూస్తే మంత్రిగారు ఎంత అప్రమత్తంగా ఉన్నారో అర్థం అవుతుంది. బాధ్యత పెరిగినప్పుడు విమర్శలు కూడా వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి కాబట్టి, చాలా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఆదివాసులు, తండాలలో ఉండే వారు ఎక్కువగా ఊరికి దూరంగా ఉంటారు. వారు తండాల నుండి PHCకి రావడానికి చాలా ఇబ్బందులు పడతారు. దానికి సంబంధించిన విషయంలో 102 వాహనాన్ని ప్రవేశపెడుతున్నట్లుగా మంత్రిగారు తెలిపారు. చాలా సంతోషం. మనం అనేక విషయాలను టీవీలలో, పేపర్లలలో కొన్ని వార్తలు ఆటోలలో, బస్‌లలో ప్రసవించినట్లుగా వార్తలు వస్తుంటాయి. 102 కు ఫోన్ చేసిన వెంటనే వాహనం అందుబాటులోకి వచ్చేటట్లుగా ఆలోచన చేసి ప్రకటన చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

తెలంగాణ వ్యాప్తంగా అనేక గిరిజన తండాలు ఉన్నాయి. వారికి ఈ సౌకర్యం ప్రవేశపెడుతున్నట్లుగా తెలిసే విధంగా ఎటువంటి చర్యలను తీసుకుంటున్నారు. ఎందుకంటే ఏ ప్రభుత్వమైనా పథకాన్ని ప్రవేశపెట్టేటప్పుడు మంచి లక్ష్యంతోనే ప్రవేశపెడుతుంది. దానిని అమలు చేసే విషయంలో కొన్ని అవకతవకలు జరుగుతాయి. అలా జరగకుండా చూడవలసిన బాధ్యత కూడా మన పైనే ఉంటుందనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఈ పుస్తకంలో చూపించినట్లుగా ఏ ఆసుపత్రులకు వెళ్లినా బెడ్‌షీట్లు, ఆపరేషన్ రూమ్‌లు చాలా శుభ్రంగా బాగుంటున్నాయి. ఈ మధ్యకాలంలో గవర్నర్ గారే స్వయంగా గాంధీ ఆసుపత్రికి వెళ్లి రెండు, మూడు సార్లు చికిత్స చేయించుకోవడం జరిగింది. ఆ స్ఫూర్తితో నేను కూడా అదే ఆసుపత్రికి వెళ్లి శారీరక సంబంధమైన పరీక్షలు చేయించుకోవడం జరిగింది. మనం వెళితే వేరే వారు వెళతారు అనేదే కాకుండా మన లాంటి వారికి కూడా విశ్వాసం పెరుగుతుంది. ఈ ప్రభుత్వం పట్ల, ఈ వైద్య విధానం పట్ల ప్రజలకు ఎంత మక్కువ ఉందో మనకు అర్థమవుతుంది. ఈ కార్యక్రమంలో ఎక్కడ కూడా చిన్న చిన్న పొరపాట్లు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులను కోరుతున్నాను.

మంచి కార్యక్రమాలను అమలు చేసేటప్పుడు కొన్ని ఆర్థిక పరమైన ఇబ్బందులు వస్తుంటాయి. కానీ ఎట్టి పరిస్థితుల్లో వెనుకకు వెళ్లకుండా ప్రజలకు అందుబాటులో ఉండి మంచి చేస్తున్న కార్యక్రమం కాబట్టి, దీనిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇంత మంచి కార్యక్రమం మీద మాట్లాడే అవకాశం, పేద వర్గాల కోసం మాట్లాడే అవకాశం, మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని అభినందించే అవకాశం ఇచ్చిన తమరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు (స్థానిక సంస్థలు - కరీంనగర్):-** అధ్యక్షా, కెసిఆర్ కిట్ అనే పథకం గురించి మాట్లాడడానికి అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రేపటి తరాన్ని తయారు చేసే మాతృమూర్తులు మహిళలు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో, ఎక్కడ మహిళలు ఆదరించబడతారో అక్కడ అంతా సుభిక్షంగా ఉంటుందని, మంచి జరుగుతుందని మన గౌరవ ముఖ్యమంత్రిగారి అభిప్రాయం. ఆకాశంలో సగం, సమాజంలో సగం, సంసారంలో కూడా సగభాగంగా ఉన్నవారు మహిళలు. సమాజంలో సగభాగం ఉన్నటువంటి మహిళలు అభివృద్ధి చెందకుండా ఆ సమాజం అభివృద్ధి చెందినట్లు కాదని మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. అందుకని మాతృమూర్తులైన మహిళల కోసం, ఆరోగ్య రక్షణ, ఆత్మ గౌరవం, వారి యొక్క అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమం కోసం మానవీయ కోణంతో మన గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక చర్యలను తీసుకోవడం జరిగింది.

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

దానిలో భాగంగానే అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి, కెసిఆర్ కిట్, మహిళలకు రూ.12,000ల ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు మహిళల యొక్క అభివృద్ధి కోసం తీసుకోబడినటువంటి కార్యక్రమాలు. ఈనాడు అత్యధిక ప్రజలు పేదరికంతో బాధపడడానికి కారణం విద్యా,వైద్యం పైన పెట్టే ఖర్చులు పెరగడం. కనుక ఈ విద్య, వైద్య కార్యక్రమాలను ప్రభుత్వ రంగంలో భాగా అభివృద్ధి పరిచినట్లైతే ప్రజలకు అది ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు మహిళల యొక్క అభివృద్ధి కోసం చాలా కార్యక్రమాలను చేపట్టారు. అందులో కెసిఆర్ కిట్ అనేది ప్రధానమైన కార్యక్రమం.

12.40 ప. ఈ కెసిఆర్ కిట్‌ను ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య గతంలో కంటే చాలా ఎక్కువగా ఉంది. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే, వారికి ఏ రకమైన ఇబ్బందీ కలుగకూడదని, రెండువేల రూపాయల విలువచేసే, 15 వస్తువులతో కూడిన ఒక కిట్‌ను గర్భిణీ స్త్రీలకు

అందజేయడం జరుగుతున్నది. ఈ కిట్ ద్వారా మాతా, శిశువుల ఆరోగ్యం కొరకు, వారి సంరక్షణ కొరకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ కెసిఆర్ కిట్‌ను కేవలం 15 వస్తువులు, రెండువేల రూపాయల విలువ అనే భావనతో చూడకుండా, దాని వెనక ప్రభుత్వానికి ఉన్న గొప్ప ఉద్దేశ్యాన్ని మనం అర్థం చేసుకోవలసి ఉంది. ఎందుకంటే పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రేపటి సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి పిల్లలు అనేవారు గొప్ప సంపదగా మనం గుర్తించాలి. వారు రేపటి సమాజానికి గొప్ప ఆర్థిక వనరులు. కాబట్టి అటువంటి పిల్లలు పూర్తి ఆరోగ్యంతో, మంచి బలిష్టంగా పుట్టాలంటే, శిశువు గర్భంలో ఉన్నప్పుడు ఆ తల్లికి మంచి ఆహారము, పౌష్టిక ఆహార పదార్థాలు ఉండాలనే ఉద్దేశ్యంతోటి రూ.12వేల ఆర్థిక సహాయాన్ని కూడా మహిళలకు మూడు విడతలలో అందజేయడం జరుగుతున్నది. దీని వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటంటే మహిళలు గర్భిణీలుగా ఉన్నప్పుడు కుటుంబ పోషణ కొరకు కాయకష్టం చేయవలసి ఉంటుంది. ఆ రకంగా పనులు చేస్తున్నప్పుడు వారి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. దానితోపాటు గర్భంలో ఉండే శిశువు ఆరోగ్యం కూడా దెబ్బ తిని, బలహీనంగా తయారయ్యే అవకాశం కూడా ఉంది. కనుక గర్భిణీగా ఉన్నప్పుడు ఆ స్త్రీలు అవస్థ పడుకుంటూ కూలిపనులకు వెళ్లడము, శారీరక కష్టం చేయడం అనేది ఎంతో బాధాకరం. మన సమాజానికి అవమానకరం అనే ఉద్దేశ్యంతో, ఒక మానవీయ కోణంతో గర్భిణీగా ఉన్న స్త్రీలకు రూ.12వేలు మూడు విడతలుగా ఆర్థిక సహాయం అందించి, తద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడి, పుట్టబోయే శిశువు ఆరోగ్యాన్ని కూడా కాపాడాలనే మంచి ఆలోచనతో ఈ రూ.12వేల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నది.

ఈ కిట్‌లో ఉండే వస్తువులు ఎంతో ముఖ్యమైనవి, విలువైనవి మరియు ఉపయోగకరంగా ఉండేవని ఇందాక మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ వస్తువులు మంచి నాణ్యతతో కూడిన, బ్రాండెడ్ వస్తువులు. ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ల సంఖ్య పెరుగుతున్నది. దాదాపు రెండువేల కోట్ల రూపాయలు ఈ ఆపరేషన్ల ద్వారా వసూలు చేస్తున్నారు. ఎప్పుడైతే ఈ కెసిఆర్ కిట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందో అప్పటినుండి ఈ మహిళల గర్భ కోతకు చెక్ పెట్టినట్లయింది. ఈ కిట్ ద్వారా చాలామంది మహిళలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం, అక్కడే వారు ప్రసవాలు చేసుకోవడానికి ముందుకు రావడంతో, ఈ కెసిఆర్ కిట్ అనేది పెద్ద సూపర్ హిట్ అయ్యింది.

అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందించడం, పాలు, గుడ్లు అందించడం, ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా వారికి ఇవన్నీ అందిస్తున్నదంటే, మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి మరియు గౌరవం ఉందో దీనిని బట్టి మనకు అర్థం అవుతుంది. అదే విధంగా అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా ఎక్కడో మారుమూల ప్రాంతాలలో ఉన్న మహిళలు చెకప్ కొరకు ఆసుపత్రికి రావడానికి ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుంది. వారికి సరైనటువంటి రవాణా సౌకర్యాలు లేనటువంటి పరిస్థితుల్లో, అటువంటి వారిని ఆసుపత్రులకు తీసుకువచ్చి, మరల వారిని ఇంటికి చేర్చడం కొరకు ఈ అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా వాహనాలు ఏర్పాటు చేసి, వారికి మంచి ఆరోగ్య సేవలను అందించడం జరుగుతున్నది.

మన సమాజంలో స్త్రీల యొక్క స్థాయి మెరుగుపడకుండా, వారి అభివృద్ధి జరగకుండా ముందుకు వెళ్లలేము అనే ఉద్దేశ్యంతో, మహిళలను అన్ని రకాలుగా తీర్చిదిద్దడం కొరకు వారి ఆత్మ గౌరవాన్ని, ఔన్నత్యాన్ని పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో ఈ ప్రభుత్వం చేపట్టడం జరిగింది. అందులో భాగమే ఒంటరి మహిళలకు నెలకు వెయ్యి రూపాయల పింఛను. స్త్రీ నిధి క్రింద రూ.10లక్షలు వడ్డీలేని ఋణం. ఇవన్నీ కూడా మహిళల ఆత్మ విశ్వాసాన్ని పెంచి, వారికి సాధికారత కలిగించే పథకాలే. ఇంతకుముందు ఆడపిల్ల పుట్టింది అంటేనే తల్లిదండ్రులు గుండెల మీద కుంపటిలాగా భావించేవారు. పెంచి పెద్దచెయ్యడం, చదువు చెప్పించడం, తరువాత పెళ్లి చెయ్యడం అనే బాధ తల్లిదండ్రులకు ఉండేది. దానిని గమనించిన మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆడపిల్ల పెళ్లికి షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ.75వేలు అందించి, ఆడపిల్ల పెళ్లి సులువుగా జరిపించే మంచి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇంతకుముందు ఆడపిల్ల పుడితే తల్లిదండ్రులు బాధపడేవారు. విచారించేవారు. కాని ఈ పథకాల వల్ల నేడు ఆడపిల్ల పుడితే వారు సంతోషపడుతున్నారు. ఆనందంగా ఉండగలుగుతున్నారు.

గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటేనే ప్రజలు భయపడేవారు. కారణం అక్కడ అరకొర సౌకర్యాలు ఉండడమే. మన సినిమాల్లో కూడా ఆ పరిస్థితిని ఉదహరిస్తూ.... నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు... అని పాటలు పెట్టడం మనకు తెలిసిందే. కాని నేడు

కెసిఆర్‌గారు పెట్టిన ఈ కెసిఆర్ కిట్ వలన గానీ, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న రూ.12వేల ఆర్థిక సహాయం వలనగానీ, లేదా ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గాని, అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా గానివ్వండి, ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. నేను వస్త బిడ్డో సర్కారు దవాఖానకు అని పాటలు కూడా పాడుకునే పరిస్థితి వచ్చింది అంటే, వైద్యానికి టిఆర్‌ఎస్ ప్రభుత్వం, కెసిఆర్‌గారు ఎంత విలువని ఇస్తున్నారు, దాని ప్రాధాన్యతను ఎంత గుర్తించారు అనడానికి దీనిని నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

అదే విధంగా స్త్రీలలో సాధికారత పెంపొందాలంటే వారి పేరు మీద స్వంత ఆస్తి ఉండాలి. స్వంత ఆస్తి స్త్రీల యొక్క మానసిక వికాసానికి, ఆత్మ విశ్వాసానికి, వారి ఔన్నత్యానికి తోడ్పడుతుంది. అందుకొరకే మహిళలను సాధికారత దిశగా నడిపించడానికి వారి పేరుమీదనే ఆస్తి ఉండడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు డబుల్ బెడ్ రూం ఇళ్లు గాని, దళితులకు మూడు ఎకరాల భూమిగాని ప్రవేశపెట్టడం జరిగిందో, ఆ మూడు ఎకరాల భూమిగాని, డబుల్ బెడ్ రూం ఇళ్లుగాని మహిళల పేరు మీదనే రిజిస్టర్ చేసి, వారికే హక్కును కల్పించడం జరుగుతున్నది అంటే మహిళలపట్ల గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉన్న అభిమానానికి నిదర్శనంగా మనం చెప్పుకోవచ్చు. ఒక దేశం అభివృద్ధి చెందినదా, లేదా తెలుసుకోవడానికి ఆ దేశంలో స్త్రీలు ఎంతమటుకు అభివృద్ధి చెందారు, వారు తమ హక్కులను ఎంతవరకు ఉపయోగించుకుంటున్నారు, వారు ఎంత స్వేచ్ఛగా జీవిస్తున్నారు అనే అంశాల మీద ఆధారపడి ఉంటుంది అని డా. అంబేద్కర్‌గారు చెప్పిన మాటలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు మహిళల పట్ల ఎంతో అభిమానంతో, గౌరవంతో ఈ కార్యక్రమాలను అమలుచేస్తున్నారు.

అదే విధంగా ఈ రోజు పేదరికం గాని, పేదరికం వల్ల కలిగే బాధలుగాని ఎక్కువగా మహిళలే అనుభవించే అవకాశం ఉంటుంది. ఈ రోజు బీడీ కార్మికులు ఎంతో కష్టపడి, రోగాల పాలవుతూ, పనులు చేసుకుంటున్నారు. అటువంటి మహిళా బీడి కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున జీవన భృతిని కలిగిస్తూ, వారిని ఆర్థికంగా శక్తివంతులుగా చెయ్యాలి, వారికి ఆత్మగౌరవాన్ని కల్పించాలన్నదే ముఖ్యమంత్రిగారి ధ్యేయం. నేడు మహిళలు ఉద్యోగాలు, చదువుల కొరకు, ఇతరత్రా పనుల మీద బయటకు వెళుతుంటారు. అటువంటప్పుడు వారిని వేధించే పోకిరీల నుండి రక్షించడానికి, వారి భద్రత కొరకు She Teamsను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రకంగా మహిళా అభివృద్ధే దేశాభివృద్ధి, మహిళల యొక్క క్షేమమే రాష్ట్రం యొక్క క్షేమం అనే భావనతో గౌరవ ముఖ్యమంత్రిగారు సమాజంలో సగ భాగం ఉన్నటువంటి మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ఇన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరచి, ప్రభుత్వ ఆసుపత్రికి ఇష్టపడి వెళ్లే విధంగా ప్రభుత్వం మంచి వైద్య విధానాన్ని అనుసరిస్తున్నది. దీనిని మరింత విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను. గౌరవ సభ్యురాలు శ్రీమతి ఆకుల లలితగారు ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలు లేవు, డాక్టర్లు లేరు అనే విషయాన్ని చెప్పడం జరిగింది. అయితే అందులో కొంత నిజం ఉన్నప్పటికీ, మరొక విషయం మనం గమనించాలి. ఈ రోజు ఈ కెసిఆర్ కిట్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు ఎక్కువ జరుగుతున్నందు వల్ల, రూ.12వేల ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాల సంఖ్య పెరుగుతున్నది కనుక కొంత సౌకర్యాల కొరతగానీ, కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, వాటిని పాజిటివ్‌గా తీసుకుని, సౌకర్యాల కల్పనకు కృషి చేయవలసిన అవసరం ఉన్నది. వారు వ్యతిరేక భావనతో అన్నారని నేను అనడం లేదు. వాస్తవ పరిస్థితి ఏమిటంటే స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. అక్కడ బెడ్స్ లేకపోయినా కూడా, వరండాలలో, బల్లలు వేసి, ట్రీట్‌మెంటు ఇస్తున్నారంటే అంత అధిక సంఖ్యలో మహిళలు రావడమే. అందుకు ప్రభుత్వం కొత్తగా ఆసుపత్రులను నిర్మించడం ద్వారా ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ, మహిళలకు మంచి వరం లాంటి, గొప్ప వరం లాంటి కెసిఆర్ కిట్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి, విజయవంతంగా నడిపిస్తున్న ఈ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ చర్చలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. జై తెలంగాణ.

**శ్రీమతి ఆకుల లలిత:-** అధ్యక్షా, పౌష్టిక ఆహారంతో పాటు, ఆర్థిక సహాయాన్ని కూడా ప్రెగ్నెన్సీ సమయంలో అందజేస్తే బాగుంటుంది. అలాగే చాలామంది బాలింతలు రక్తహీనతతో చనిపోతున్నారు. ప్రతి ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు కూడా ఏర్పాటు చేయాలి. గతంలో మేము బంగారు తల్లి అనే పథకం పెట్టాము. నేడు దానిని తీసివేశారు. అప్పుడు మేము గర్భిణిగా ఉన్నప్పటి నుండి డెలివరీ అయి, బాలిక

పదవ తరగతి వరకు ఆర్థిక సహాయం అందించాము. బంగారు తల్లి పథకం తీసి వేసి, దాని స్థానంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి అనే పథకాలు పెట్టారని తెలియజేస్తున్నాను. మరొక విషయం ఏమిటంటే నార్మల్ డెలివరీకి ఇబ్బందిగా ఉన్నప్పుడు మంచి గైనిక్ సర్జన్‌ను ఏర్పాటుచేసి, అదే ఆసుపత్రిలో ప్రసవం జరిపించాలి. ఎందుకంటే ప్రైవేటు ఆసుపత్రికి వెళితే రూ.30వేలు,40వేలు బిల్లు వసూలు చేస్తున్నారు. దాని గురించి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

**డా. ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు - నిజామాబాద్):-** అధ్యక్షా, కెసిఆర్ కిట్ అనే అంశంపై మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మొదటగా తమకు నా ధన్యవాదాలు. ఈ కిట్‌ను డెలివరీ అయిన మహిళకు ఇవ్వడంతో పాటుగా, రూ.12వేల ఆర్థిక సహాయం చేయడం అన్నది ఈ పథకంలో ముఖ్యమైన రెండు అంశాలు. ఇందులో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే మాతా,శిశువుల ఆరోగ్యాన్ని సంరక్షించడం. ముఖ్యంగా Maternal Mortality Rate (MMR) and Infant Mortality Rateగానీ తగ్గించడమే ముఖ్యమైన ఉద్దేశ్యం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ, ఉద్యమనాయకుడైన మన కెసిఆర్‌గారి ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య శాఖ అన్ని విధాలుగా పురోగతి చెంది, ఈ రోజు National average కంటే చాలా తక్కువగా మన Maternal Mortality Rate గానీ, Infant Mortality Rate గాని ఉన్నది. ఈ మూడున్నర సంవత్సరాలలో ఆరోగ్య రంగం చాలా అభివృద్ధి చెందింది. అయినప్పటికి మాతాశిశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ శిశువు మంచి ఆరోగ్యంగా జన్మించాలి, పుట్టిన బిడ్డకు immunization schedule సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. భావి భారతపౌరులు మంచి ఆరోగ్యంగా ఉండాలి. వారికి జన్మనిచ్చిన తల్లి కూడా మంచి ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కెసిఆర్ కిట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ కెసిఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టే కార్యక్రమంలో నేను కూడా పాల్గొనడం జరిగింది. ఆ నాడు మహిళలు కెసిఆర్ కిట్టును అందుకుంటున్నప్పుడు వారి కళ్లలో ఆనందం నేను చూశాను. తమ భర్త దగ్గర నుండిగాని, తల్లిదండ్రుల దగ్గర నుండి కాని తమకు అలాంటి కిట్ దొరకదని వారు ఆనందపడడం నేను చూశాను. ఈ సందర్భంగా నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

ఈ పథకం ద్వారా చేస్తున్న ఆర్థిక సహాయం వెనక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ఒక మహిళ ఎప్పుడైతే గర్భం దాలుస్తుందో అప్పటినుండి మొదటి మూడు నెలలపాటు తేలిక పనులు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. తరువాత మూడు నెలలు ఆమెకు ఖచ్చితంగా విశ్రాంతి అవసరం ఉంటుంది. ఆ విధంగా రెస్టు తీసుకునేటప్పుడు ఆమె పోషణ ఎవరు చూడాలి? మన తెలంగాణలో అయితే మొదటి ఆరు నెలలు అత్తగారింట్లో ఉంటుంది. తరువాత పురిటికి పుట్టింటికి వస్తుంది. ఎందుకంటే అత్తగారింట్లో ఆమెకు విశ్రాంతి దొరకదు కాబట్టి. ఆమెకు సేవ చేయడానికి అత్తగారింట్లో భర్తగాని, అత్తగారు కాని అందుబాటులో ఉండకపోవచ్చు కనుక. అందుకని ఆమె తల్లిగారింటికి వెళ్లి, రెస్టు తీసుకోవడం మనం సామాన్యంగా చూస్తుంటాము.

ఆ విధంగా స్త్రీ గర్భవతిగా ఉన్నప్పుడు ఆమెకు వచ్చే వేతనాన్ని కోల్పోతుంది కాబట్టి అటు అత్తగారికి, ఇటు పుట్టింటి వారికి భారంగా మారుతుంది. ఆమె పోషణ కూడా బీద కుటుంబాల వారికి కష్టంగా మారుతుంది. ఒక్కొక్కసారి విసుక్కోవడం కూడా జరుగుతుంది. మన ముఖ్యమంత్రిగారు వీటన్నింటి గురించి ఆలోచన చేసి, స్త్రీలు ఆ విధంగా కోల్పోతున్న రోజువారి ఆదాయాన్ని కోల్పోకుండా, వారి ఆహారం వారికి అందేటట్లు, రెస్టు కూడా దొరికేటట్లు, కుటుంబానికి ఆ మహిళ భారం కాకుండా ఉండేటట్లు ఈ financial support అనేది ఇవ్వడం జరుగుతున్నది.

ఈ ఆర్థిక సహాయాన్ని మొత్తం నాలుగు విడతలుగా అందించడం జరుగుతుంది. మొదట Registration of pregnancy timeలో ఒక మూడువేల రూపాయలు ఇస్తున్నారు. అలాగే రెండవ విడతగా డెలివరీ అయిన తరువాత ఆడపిల్ల అయితే రూ.5,000, మగపిల్లవాడయితే రూ.4000 ఇస్తున్నారు. మొదటి విడతకు, రెండవ విడత సహాయానికి ఆరు నెలల వ్యవధి ఉంటుంది. ఈ రెండవ విడత సహాయాన్ని డెలివరీ సమయానికి కొంత ముందుగా అందిస్తే బాగుంటుందని నా యొక్క సలహా. అదే విధంగా డెలివరీ అయిన మూడు నెలలకు మొదటి ఇమ్యునైజేషన్ సమయంలో మరొక రెండువేల రూపాయల సహాయాన్ని మూడవ విడతగా అందిస్తున్నారు. అది చాలా మంచిది. కాని శిశువుకి 9 నెలల తరువాత ఇచ్చే నాలుగవ విడత సహాయం కూడా కొంత re-schedule చేసినట్లయితే వారికి ఉపయోగకరంగా ఉంటుందని నా సూచన.

1.00 మ. ఈరోజు ఈ కార్యక్రమం అనుకున్న దాని కంటె గొప్పగా జరుగుతోంది. 100% institutional deliveries జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టింది. గతంలో 70శాతం ప్రైవేటు సెక్టారులో జరిగితే, 30 శాతం మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేవి. ఈ కిట్లు ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు 50 శాతానికి పెరిగాయి. ఎంతో పకడ్బందీగా, ఒక పద్ధతి ప్రకారం ఈ స్కీము అమలవుతోందంటే పేద ప్రజలకు ఇది ఎంతవరకు ఉపయోగపడుతుందో మనం చెప్పవచ్చు. 50 శాతం కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవుతున్నాయంటే it is a great achievement అని నేను భావిస్తున్నాను.

ఇంతకు ముందు కొంత మంది సభ్యులు మాట్లాడారు. నిజానికి కొన్ని ల్యాప్సెస్ ఉన్నాయి. Maternity wards, children wardsలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా వరకు ఇంప్రూవ్ అయింది. Infant wardsలో యన్ఐసియులు కూడా స్టార్ట్ చేయడం జరిగింది. లేబర్ రూమ్స్‌ని చాలా వరకు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. Institutional deliveries 30 నుంచి 50 శాతానికి పెరిగాయి కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్థలం సరిపోవడం లేదు. ఈ విషయాన్ని ఇంతకు ముందు కర్నె ప్రభాకర్ గారు కూడా చెప్పారు. స్థలం సరిపోక వరండాలలో కాన్పులు జరుగుతున్న పరిస్థితి ఉంది. ఇప్పుడున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిపోదు, ప్రతి గర్భిణీ కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నపుడు, సిజేరియన్ సెక్షన్ లేకుండా నార్మల్ డెలివరీ కావాలని లక్ష్యం పెట్టుకున్నపుడు, ఇప్పుడు 50 శాతం ఉండవచ్చు, భవిష్యత్తులో 70 శాతం కావచ్చు, ఇప్పుడున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో మనం మీట్ కాలేము. Not only infrastructure, man power కూడా చాలా అవసరం. ఉదాహరణకు చెబుతున్నాను. నిజామాబాదులో 500 పడకల సామర్థ్యం గల డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్ ఉంది. అక్కడ 150 పడకల మెటర్నిటీ వార్డుంది. డాక్టర్స్‌ని రిక్రూట్ చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది, ఆ ప్రాసెస్ పూర్తి చేయడం ఆలస్యం కావచ్చు. అక్కడ ముగ్గురు గైనకాలజిస్టులు మాత్రమే ఉన్నారు. వర్క్ లోడ్ పెరిగి కేసులను క్లియర్ చేయలేకపోతున్నారు. ఒక డాక్టర్ 12 గంటలు చేయగలడేమో కానీ 24గంటలు పని చేయలేడు. పని భారం పెరుగుతోంది, పని భారం తట్టుకోలేక చివరికి లీవులో వెళుతున్న పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి పీడియాట్రిషన్స్, గైనకాలజిస్టులను రిక్రూట్ చేయడానికి ఒక స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఒక సలహా ఇవ్వదలుచుకున్నాను. కెసిఆర్ కిట్స్ గానీ, ఫైనాన్షియల్ బెనిఫిట్స్ కానీ కేవలం గవర్నమెంటు హాస్పిటల్స్‌లో డెలివరీ అయిన వాళ్లకే ఇస్తామనడం కరెక్టు కాదని నా ఆలోచన. ఎందుకంటే ఆరోగ్యశ్రీ క్రింద దాదాపుగా 1200 రోగాలు కవర్ అవుతున్నాయి. ప్రైవేటు హాస్పిటల్స్‌లో కూడా ఆరోగ్య శ్రీ క్రింద ట్రీటుమెంటు పొందడానికి మనం అనుమతిస్తున్నాం. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న అన్ని ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఈ పథకం క్రింద ఎలా చేస్తున్నాం కాబట్టి అదే మాదిరిగా ప్రైవేటు హాస్పిటల్స్‌లో డెలివరీ అయిన వాళ్లకు కూడా ఈ కెసిఆర్ కిట్లు, ఫైనాన్షియల్ బెనిఫిట్స్ ఎక్స్‌టెండ్ చేయాలని సూచిస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే – గవర్నమెంటు హాస్పిటల్స్‌లో పని భారం పెరిగింది, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేదు, స్టాఫ్ సరిపడ లేరు. నిజంగా మన వాళ్లు ఎవరైనా ఉంటే గవర్నమెంటు హాస్పిటల్‌లో వరండాలో డెలివరీ కావలసిన పరిస్థితి ఏర్పడితే చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలా చేయడం కరెక్టు కాదనిపిస్తోంది.

రెండు డెలివరీస్‌కి కిట్స్ ఇస్తున్నారు. ఫస్ట్ డెలివరి ఒక డాక్టర్ దగ్గర అయింది. తర్వాత డెలివరీకి సంబంధించి తల్లి ఏమనుకుంటుందంటే – మొదటి కాన్పు బాగా జరిగింది, బేబీ ఆరోగ్యంగా ఉంది కాబట్టి రెండో కాన్పుకు కూడా అక్కడికే వెళ్లాలనుకుంటుంది. డాక్టర్ మీద నమ్మకం ఉంటుంది, డాక్టర్ – పేషంట్ రిలేషన్‌షిప్ మెయిన్‌టెయిన్ అవుతుంది కాబట్టి, రెండో కాన్పుకు కూడా అదే డాక్టర్ దగ్గరకి వెళ్లాలని అనుకుంటుంది. అటువంటి సందర్భంలో మీ డాక్టర్‌ని మార్చుకోండి, కేవలం గవర్నమెంటు హాస్పిటల్స్‌లో డెలివరీ అయిన వాళ్లకే కెసిఆర్ కిట్లు, ఫైనాన్షియల్ బెనిఫిట్ ఇస్తామంటే అది కరెక్టు కాదనిపిస్తోంది. కొన్ని పరిమితులకు లోబడి, ప్రైవేటు సెక్టారులోని హాస్పిటల్స్‌లో డెలివరీ అయిన వాళ్లందరికీ కూడా ఈ కిట్లు ఇస్తే బాగుంటుందని నా సలహా. దీంట్లో కొన్ని కారణాలున్నాయి. కొన్ని high risk pregnancies ఉంటాయి. అమ్మ ఒడి కార్యక్రమం క్రింద 102 సర్వీసు పెట్టాం. డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లో సదుపాయాలుంటాయి, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఉండవు. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్‌కి 50 కిలోమీటర్లలో ఒక తండా ఉంటుంది. ఎమర్జెన్సీ ఉన్నా 102 సర్వీసు రావడానికి టైము పట్టవచ్చు, they cannot really travel to the district head-quarter hopsital. In the meanwhile, ఎక్కడో బయట గైనకాలజిస్టు ఉన్న ప్రైవేటు హాస్పిటల్‌లో ట్రీటుమెంటు తీసుకోవచ్చు. అవకాశాలను బట్టి సేఫ్టీని చూసుకుంటారు కాబట్టి మ్యాండేటరీగా గవర్నమెంటు హాస్పిటల్స్‌లో డెలివరీ అయిన వాళ్లకే కెసిఆర్ కిట్లు ఇస్తాం,

ప్రైవేటు హాస్పిటల్‌లో డెలివరీ అయిన వాళ్లకు ఇవ్వమని చెప్పడం కొంచెం న్యాయంగా కనిపించడం లేదు. మంత్రిగారు ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. మౌలిక సదుపాయాలు సరిగా లేని ఎక్కడో దూరంగా ఉండే వాళ్లు ఎమర్జెన్సీలో ప్రైవేటు హాస్పిటల్స్‌లో డెలివరీ అయితే వాళ్లకు కూడా ఈ కిట్లు ఇస్తే బాగుంటుందని నా సలహా.

తొమ్మిది ఆసుపత్రుల్లో maternity and child కొరకు ఒక్కొక్కటి 150 పడకల సామర్థ్యంతో ప్రత్యేకంగా బ్లాకులు ఏర్పాటు చేసినట్లు మంత్రిగారు ఇచ్చిన రిపోర్టులో ఉంది. పేషంట్స్‌కి చాలా లాభం చేకూరుతోంది. నేను కోరేదేమంటే – అన్ని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్స్‌లో సెపరేటుగా ఒక మెటర్నటీ అండ్ ఛైల్డ్ బ్లాకు ఏర్పాటు చేస్తే ఆసుపత్రి నిర్వహణ కానీ, అడ్మినిస్ట్రేషన్ కానీ, హైజీన్ కానీ, ఐసోలేషన్ ఆఫ్ ది పేషంట్స్ ఈజీ అవుతుందని తెలియజేస్తున్నాను.

నిజామాబాదులో ఉన్న హాస్పిటల్ congestedగా ఉంది. నిజామాబాదులో పది సంవత్సరాల క్రితం 150 పడకల సామర్థ్యంతో ఒక ఇయస్ఐ హాస్పిటల్‌ను ఏర్పాటు చేశారు. కానీ అక్కడ ఏమీ జరగడం లేదు. హాస్పిటల్ అంతా ఖాళీగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటుతో మాట్లాడి, ఆ హాస్పిటల్‌లో ఛైల్డ్ అండ్ మదర్ కోసం ప్రత్యేకంగా ఒక బ్లాకును వాడుకుంటే బాగుంటుంది, ఆవిషయాన్ని కూడా పరిశీలించ వలసిందిగా కోరుతున్నాను.

తెలంగాణ ప్రభుత్వం హెల్త్ సెక్టారులో తీసుకున్న ఆరోగ్య లక్ష్మి, అమ్మ ఒడి, కెసిఆర్ కిట్, institutional deliveries... చాలా పాపులర్ అయ్యాయి దేశంలో. ఆరోగ్య తెలంగాణాలో భాగంగా ప్రభుత్వం మంచి సేవలు అందిస్తోంది. చక్కటి స్కీములు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, నేను ఉపన్యాసం చేయకుండా మంత్రిగారిని కొన్ని ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నాను. కెసిఆర్ కిట్ విషయంలో ఎవ్వరికీ అనుమానం లేదు. గ్రామీణ ప్రాంతంలో ఉండే వాళ్లకి మేము గతంలో చాలా బెనిఫిట్స్ ఇచ్చాం. గతంలో కాంగ్రెస్ పార్టీ రాజీవ్ ఆరోగ్య శ్రీ, 108 సర్వీసు, 104 సర్వీసు లాంటి స్కీములను ప్రవేశపెడుతూ, దేశంలోనే ఒక నూతన విధానాన్ని ఏర్పాటు చేయడం వల్ల లక్షలాది మంది బెనిఫిట్ పొందారు. గ్రామీణ ప్రాంతాల వాళ్లు, టౌన్లలో ఉన్నవాళ్లంతా బెనిఫిట్ పొందారు. మీరు చెబుతున్న కెసిఆర్ కిట్‌కి సంబంధించి పబ్లిసిటీ ఎక్కువ ఉంది. డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్ హాస్పిటల్స్ గ్రామాలకు సుమారుగా 50 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. దాని వల్ల గ్రామీణ మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు తండా నుంచి ఒక మహిళ మాచారెడ్డి మండలం, అన్నారం విలేజ్‌లోని పిహెచ్‌సికి పోతే అది తాళం వేసి ఉంది. డాక్టర్లు లేరు. అక్కడ లేబర్ రూము లేదు. ఎలాంటి సదుపాయాలు లేవు. అక్కడ వాళ్లు ఏమన్నారంటే, కామారెడ్డికి తీసుకొని పోండమ్మా అని చెప్పారు. కామారెడ్డి ఏరియా హాస్పిటల్‌కి పోకముందే ఆమె చనిపోయింది, పిల్ల చనిపోయింది. అన్ని పత్రికలలో ఈ విషయం వచ్చింది. అన్నారం టు కామారెడ్డి 35 కిలోమీటర్లు ఉంటుంది. అలాంటివి ఎన్నో కేసులు జరుగుతున్నాయి. ఏదైనా ఒక స్కీమును ప్రారంభించినపుడు కొన్ని ఇబ్బందులుంటాయి. కేవలం ప్రచారానికే పరిమితం గాకుండా అవసరమైన చర్యలు తీసుకోండి.

మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఏమి చెప్పారంటే – వంద పడకలున్న డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్కదాన్ని కూడా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చేయలేదు. నిజామాబాదే కాదు ఎక్కడా కాలేదు. హైదరాబాదును వదిలేస్తే గతంలో 9 జిల్లాలుండేవి, ఇప్పుడు 31 జిల్లాలు అయ్యాయి. ఈ 31 జిల్లాల్లో ఎప్పటిలోగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తారు? అందులో మెటర్నిటి బ్లాక్‌ను సెపరేటుగా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాను.

ఇక పేట్లబురుజు హాస్పిటల్ విషయానికి వస్తే – మీకు తెలుసు, నేను ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా ఉన్నపుడు హైకోర్టు వాళ్లు ఆ బిల్డింగు కావాలని అడిగారు. నిజాం కాలం నాటి ఆ బిల్డింగును మాకు ఇవ్వండని హైకోర్టు వాళ్లు అడిగితే దానికి బదులు ప్రక్కన ఉన్న పోలీసు ల్యాండు వారికి ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే నెంబర్ వన్ హాస్పిటల్‌గా దాన్ని కట్టించాం. గత సమావేశాలలో కూడా అటెండెంట్స్‌కి సంబంధించిన సదుపాయాల గురించి అడగడం జరిగింది. ఆ మెటర్నిటి హాస్పిటల్‌కి ఎవరు వచ్చినా ఆ పేషంటుతోబాటు అమ్మనో, అత్తనో, లేక ఒక మగ మనిషో వచ్చి ఆమె కాన్పు అయ్యేంత వరకు ఉండవలసి ఉంటుంది. ప్రతి పేషంటుకి ఇద్దరు లేక ముగ్గురు అటెండెంట్స్ వస్తారు. అక్కడ పేషంట్స్‌కి సదుపాయాలు బాగా వున్నాయి కానీ అటెండెంట్స్‌కి ఎటువంటి సదుపాయాలు లేవు. ప్రక్కన అలాట్ చేసిన ల్యాండులో ఒక భవనం నిర్మించి అందులో అటెండెంట్స్‌కి

సదుపాయలు కల్పిస్తే బాగుంటుంది. కనీసం బెడ్లు ఇవ్వండి, ఒక్కొక్క బెడ్‌కి రూ.5 లేదా రూ.10 ఛార్జ్ చేయండి. నిత్య కృత్యాలు తీర్చుకోవడానికి లెట్రిన్స్, బాత్రూములు వంటివి ఏర్పాటు చేయండి. అక్కడ డెలివరీస్ పెరిగాయి, బెడ్లు లేక డెలివరీ అయిన మహిళలను నేల మీద పడుకోబెడుతున్నారు. చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మీరు కొంచెం ఫాస్టుగా చేయండి. దీనికి మీరు రూ.98కోట్ల బడ్జెటు పెట్టారు. ఇంత పబ్లిసిటీ చేసి కేవలం రూ.98కోట్లు పెట్టారు. మీరొకసారి కేరళ విజిట్ చేయండి. పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి వాళ్లు ఏవిధమైన చర్యలు తీసుకున్నారో తెలుస్తుంది. అందాల కేరళ – ఆరోగ్యం భళా! అని పేపర్లలో వచ్చింది. బడ్జెట్‌వైజ్‌గా ఇచ్చారు. హెల్త్ సిస్టం ఎంత బాగుందో తెలుసుకోండి. ప్రత్యేకించి డెలివరీస్‌కి సంబంధించి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ రాష్ట్రంలో ఎంత బాగా జరుగుతోందో తెలుసుకోవడానికి ఒకసారి విజిట్ చేసి రండి.

ఉస్మానియా హాస్పిటల్‌ను పరిశీలించండి, అక్కడ శానిటేషన్ ఎలా వుందో చూడండి. దుబ్బాక శాసనసభ్యుని మిస్సెస్ గాంధీ హాస్పిటల్‌కి వెళితే, ట్రాలీ లేకపోతే ఆమే సొంతంగా ట్రాలీ తీసుకెళ్లిన విషయం మనకి తెలుసు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ శ్రీ ఇ.యస్.యల్. నరసింహన్‌గారు పర్సనల్‌గా గాంధీ హాస్పిటల్‌కి వెళ్లి అక్కడ అరేంజ్‌మెంట్స్/ఫెసిలిటీస్ సరిగా లేవని చెప్పడం జరిగింది. మీరు ఈ హెల్త్ సెక్టారులో అనుకున్న టార్గెటుని రీచ్ కాలేకపోతున్నారు. పేట్లబురుజు హాస్పిటల్‌కి మా పార్టీ మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లి చూసి వచ్చారు. ఇబ్బందులను తెలుసుకున్నారు. ఇదే హౌస్‌లో నేను కూడా పర్సనల్‌గా చెప్పాను. పేట్లబురుజు హాస్పిటల్‌లో జరుగుతున్న అవకతవకల గురించి, పేషంట్స్‌కి జరుగుతున్న అన్యాయం గురించి, అటెండెంట్స్ బాధలు చెప్పాను. ఇది ముఖ్యమైన విషయం కాబట్టి సీరియస్‌గా తీసుకొని, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కెసిఆర్ కిట్లని చెప్పకుండా, ముఖ్యంగా గ్రామీణ మహిళలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోండి. మా ఏరియాలో కామారెడ్డి, నిజామాబాదు హాస్పిటల్స్‌కి వస్తారు. ఎల్లారెడ్డిలో పెద్ద హాస్పిటల్ ఉంది కానీ అక్కడ ఎవ్వరూ లేరు. 30శాతం సిబ్బంది మాత్రమే ఉన్నారు, 70 శాతం ఖాళీ. డెలివరీస్ చేయడానికి ఒక్క మహిళా డాక్టర్ కూడా లేరు. మత్తు మందు ఇచ్చే డాక్టరు లేరు. ఈ కిట్ గురించే చెప్పకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు డెవలప్ చేయడానికి ప్రయత్నించండి. ఈ కార్యక్రమం బాగానే ఉంది, మేము విమర్శించడం లేదు. ఈ కార్యక్రమంలో ఎన్ని ఇబ్బందులున్నాయో మా సభ్యురాలు శ్రీమతి ఆకుల లలితగారు చెప్పారు. Being a professional doctor, డా.భూపతిరెడ్డి గారు కూడా మంచి సలహాలు ఇచ్చారు. ఆ పార్టీ, ఈ పార్టీ అనకుండా మంచి సలహాలు ఇస్తే వాటిని స్వీకరించండి. ఈ కార్యక్రమాన్ని మంచిగా ముందుకు తీసుకెళ్లండి. సిజేరియన్ సెక్షన్స్‌లో ఇండియాలోనే కాదు, ప్రపంచంలోనే మనం నెంబర్–2 గా ఉన్నాం. అలా గాకుండా నార్మల్ డెలివరీస్ జరగడానికి అన్ని చర్యలు తీసుకోండి.

మీరు రిక్రూట్ చేసి పోస్టింగ్ ఇచ్చిన డాక్టర్లు గ్రామాలకు పోవడం లేదు, 30శాతం వెనక్కి వస్తున్నారు. వాళ్లు ఎందుకు గ్రామాలలో ఉండకుండా వెనక్కి వస్తున్నారో పరిశీలించండి. ఒక మంచి ప్యాకేజీ ఇచ్చి, ఇన్‌సెంటివ్స్ ఇచ్చి ప్రోత్సహించండి. మీరు మూడు సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తే, ప్రమోషన్స్‌లో ప్రాధాన్యత ఇస్తామని కానీ, అడిషనల్‌గా జీతాలు ఇస్తామని గానీ చెప్పండి. గవర్నమెంటు మెడికల్ కాలేజీల్లో సీట్లు తక్కువగా ఉంటున్నాయి కాబట్టి ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కోట్లు ఖర్చుపెట్టి మెడిసిన్ చదువుతున్నారు. అలా చదువుకున్న వాళ్లు ఏమంటున్నారంటే – కోట్లు ఖర్చు చేసి చదువుకున్నాం, పదివేల రూపాయలకు మేము గ్రామీణ ప్రాంతాలకు పోతామా అనే ఆలోచనలో ఉన్నారు. ఆ విషయాన్ని కూడా పరిగణన లోకి తీసుకోండి. ప్రైవేటు కాలేజీల నుండి డిగ్రీలు తీసుకొని వచ్చిన వాళ్లు గ్రామ ప్రాంతాలకు వెళ్లడానికి సిద్ధంగా లేరు. ఇష్యూస్ ఉన్నాయి. ఒక్క రోజులోనే అంతా అవుతుందని నేను అనుకోవడం లేదు. మీరు కూడా డాక్టర్ కాబట్టి, దీన్ని సీరియస్‌గా తీసుకొని గ్రామీణ మహిళల ప్రాణాలు కాపాడండి, పసిపిల్లల ప్రాణాలు కాపాడండి.

**డా. సి. లక్ష్మారెడ్డి:–** అధ్యక్షా, కెసిఆర్ కిట్‌పై జరిగిన షార్ట్ డిస్కషన్‌లో గౌరవనీయులు యల్‌ఓపి షబ్బీర్ అలీ గారు, శ్రీమతి ఆకుల లలిత గారు, కర్నె ప్రభాకర్ గారు, నారదాసు లక్ష్మణ్‌రావు గారు, డాక్టర్ భూపతి రెడ్డి గారు పాల్గొని కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. కొన్ని చిన్న చిన్న విమర్శలు తప్ప చాలా వరకు అప్రిషియేషన్ వచ్చింది. చాలా సంతోషం. ఇదొక గొప్ప కార్యక్రమం. కెసిఆర్ గారు ఒక విజన్‌తో చేపట్టిన కార్యక్రమం. గతంలో రాష్ట్రంలో కావచ్చు, దేశంలో కావచ్చు, ఏ ప్రభుత్వాలైనా సరే, ఏ పథకాలు పెడితే ఎన్ని ఓట్లు వస్తాయనే ఆలోచించారే తప్ప ఏ పథకం పెడితే ప్రజలకు

లాభం కలుగుతుందనే దిశలో ఆలోచన చేయలేదు. కానీ మన ముఖ్యమంత్రిగారు ఒక గొప్ప విజన్‌తో, ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచీ ప్రజల బాగోగుల పట్ల, ప్రజల సంక్షేమం పట్ల, ఈ రాష్ట్రం పట్ల ఒక విజన్‌తో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దీంట్లో ముఖ్యంగా ప్రతి మానవునికి ఆరోగ్యమన్నది చాలా ముఖ్యమైనది. అన్నిటికన్నా ఆరోగ్యం ముఖ్యం కాబట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా, ఆరోగ్యాన్ని బాగు చేసే దిశగా ఎన్నో కార్యక్రమాలతో ముందుకు పోతున్నాం. ఎంతో విజన్‌తో ప్రవేశపెట్టిన కెసిఆర్ కిట్, ఒక మంచి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే కడుపులో బిడ్డ పడినప్పటి నుంచి ఆ బిడ్డ పుట్టి పెద్దగయ్యేంతవరకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. గతంలో మనం చూశాం, ఇప్పుడు కూడా చూస్తున్నాం. పేదరికంలో ఉండే చాలా మంది స్త్రీలు గర్భం దాల్చినప్పటి నుంచి సరైన ఆహారం తీసుకోక, సరైన మందులు వేసుకోక, బలహీనంగా ఉండి, రక్తం లేక వాళ్లకి ప్రసవం సమయానికి చాలా కాంప్లికేషన్స్ వస్తున్నాయి. స్టడీ చేస్తే, 50 శాతం గర్భిణులు రక్తహీనతతో ప్రసవానికి వస్తున్నారనే విషయం వెల్లడైంది. దాంతో కొన్ని కాంప్లికేషన్స్ రావడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో కాన్పు సమయంలో తల్లులు కానీ, బిడ్డలు కానీ చనిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో మన రాష్ట్రంలో ఐయంఆర్, యంయంఆర్ చాలా ఎక్కువగా ఉండేది. దేశంలో కూడా ఎక్కువగా ఉండేది. అయినా మన రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఈ ఐయంఆర్, యంయంఆర్ ను చాలా వరకు తగ్గించగలిగాం.

ప్రసవానికి ముందు, ప్రసవ సమయం, ప్రసవం తర్వాత.. అని ఈ కార్యక్రమాన్ని మూడు భాగాలుగా తీసుకున్నాం. ప్రసవానికి ముందు ఏమేమి చర్యలు తీసుకోవాలి, ఏమి చర్యలు తీసుకుంటే గర్భిణి ప్రసవ సమయానికి మంచిగా, ఆరోగ్యంగా తయారవుతుందో నోటులో చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. గర్భిణీ స్త్రీగా నమోదు అయినప్పటి నుంచి స్పెషల్ కేర్ తీసుకొని, చెకప్స్ చేస్తూ అవసరమైన ట్రీటుమెంటు అందించి, ప్రసవం సమయానికి ఆరోగ్యవంతమైన తల్లిగా రూపొందించడం జరుగుతుంది.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

1.20 ప. గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్‌గా చెకప్స్ నిర్వహిస్తున్నాం. వాళ్ళకు అవసరమైన సూచనలు, సలహాలిస్తాం. దానితోపాటు వారి ఆరోగ్య పరిస్థితిపై ట్రాకింగ్ కూడా నిర్వహిస్తున్నాం. కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు హై-రిస్క్ ఉన్న సందర్భాల్లో చాలా ఇబ్బందులు కలుగుతాయని చెప్పడం జరిగింది. నార్మల్ డెలివరీ అయితే ఏ హాస్పిటల్‌లో చికిత్స చేయాలి, వాళ్ళకి ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటే ఏ హాస్పిటల్‌లో చికిత్స చేయాలి అని ముందుగానే నిర్ణయించడం జరుగుతుంది. అందుకే, వాళ్ళ ఆరోగ్య స్థితిని రెగ్యులర్‌గా ట్రాకింగ్ చేయడం ద్వారా, వాళ్ళకి హై-రిస్క్ ఉందనుకుంటే, వాళ్ళను తప్పకుండా హైరిస్క్ సెంటర్లకు పంపి మంచి సదుపాయాలతో చికిత్స చేయడం జరుగుతోంది.

డెలివరీ సందర్భంగా అవసరమైన సౌకర్యాలన్నింటినీ పెంచడం జరిగింది. సోదరీమణి, గౌరవ సభ్యురాలు శ్రీమతి ఆకుల లలిత గారు ఈమధ్య కాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినట్లు లేరు. ఎందుకంటే, వారు మాట్లాడుతూ, విరిగిపోయిన మంచాలు, పడిపోయిన కుర్చీలు వంటి గతంలో ఉండేటువంటి పరిస్థితుల గురించి చెప్పారు. అదంతా గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల గురించి ప్రజల్లో ఉండే నానుడి. ఇప్పుడు, గౌరవ ముఖ్యమంత్రిగారి సూచనల ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్నిరకాల సౌకర్యాలను మెరుగుపరచడం జరిగింది. 10,000 కొత్త బెడ్స్ ఇవ్వడం జరిగింది. కొత్త పరుపులు ఇవ్వడం జరిగింది. కొత్త ఐ.వి. స్టాండ్లు ఇవ్వడం జరిగింది. ఒక లక్ష కొత్త బెడ్‌షీట్స్ అందించడం జరిగింది. అవికూడా పింక్, వైట్ అనే రెండు రంగులలో ఇవ్వడం జరిగింది. ప్రతీరోజు బెడ్‌షీట్లను మార్చేవిధంగా, ఒక రోజు పింక్, మరొక రోజు వైట్ బెడ్‌షీట్స్‌ను ఉపయోగించవలసి ఉంటుంది. ఇప్పుడు హాస్పిటల్‌కు వెళ్తే, అక్కడ మంచి వాతావరణం కనిపిస్తుంది. ఆ విషయాన్ని సోదరీమణి గమనించాలని కోరుతున్నాను.

అదేవిధంగా, గతంలో ఉన్న డెలివరీ రూములకు, ఇప్పటి డెలివరీ రూములకు చాలా మార్పులు తీసుకురావడం జరిగింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నార్మ్స్ ప్రకారం ఎల్‌డిఆర్ కాన్సెప్ట్‌లో లేబర్ డెలివరీ రూములను కొత్తగా మెరుగుపరచడం జరిగింది. ఇప్పటికే 231 డెలివరీ రూములను మెరుగుపరచడం జరిగింది. మిగిలిన వాటిని కూడా త్వరలో మెరుగుపరుస్తాం. కొన్ని ఆసుపత్రుల్లో ఇంకా కొన్ని విభాగాలను మెరుగుపరచవలసి ఉంది. ఆ దిశగా కూడా చాలా కార్యక్రమాలు చేస్తున్నాం. అదేవిధంగా, 3వ ఫేజ్‌లో భాగంగా, డెలివరీ అయిన తరువాత పుట్టిన బిడ్డను జాగ్రత్తగా చూడడానికి, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా

జరిగేట్లు చూడడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ చర్యలన్నింటి ద్వారా ఒక మంచి ఆరోగ్యవంతమైన బిడ్డ పుట్టేందుకు అవకాశమేర్పడుతుంది. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమయ్యేందుకు అవకాశం ఏర్పడుతుంది.

దీనితోబాటు, ఆరోగ్యానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు కూడా పరోక్షంగా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. వాటిలో ముఖ్యమైనది, "మిషన్ భగీరథ" కార్యక్రమం. ఈ కార్యక్రమం కేవలం ప్రజలకు త్రాగడానికి స్వచ్ఛమైన మంచినీరు అందించడం కోసమే కాదు, పరోక్షంగా ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి కూడా ఉపయోగపడుతుంది. గతంలో త్రాగేందుకు మంచినీరు అందుబాటులో లేక, బోరు నీళ్లను త్రాగేవారు. కొన్ని ప్రాంతాల్లో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండడంతో అక్కడి ప్రజలు ఫ్లోరోసిస్ వ్యాధులతో, కిడ్నీ వ్యాధులతో బాధపడేవారు. త్రాగేందుకు సురక్షిత మంచినీరు లేక గతంలో ప్రజలు రకరకాల ఇబ్బందులు పడిన విషయం మనందరికీ తెలుసు. దాన్ని దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ముందుచూపుతో "మిషన్ భగీరథ" కార్యక్రమాన్ని చేపట్టి, రాష్ట్ర ప్రజానీకానికి సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దానివల్ల, ప్రజల ఆరోగ్యం బాగుపడడంతోపాటు, వారి జీవితాలు కూడా బాగుపడతాయి.

గతంలో, మా మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో ఒక మాట అంటుండేవారు. ఎవరైనా ఒక నెల రోజులపాటు హైదరాబాదులో ఉండి వస్తే, "వీడికి హైదరాబాదు నీళ్ళు పడ్డాయి/గండిపేట నీళ్ళు పడ్డాయి/మంజీర నీళ్ళు పడ్డాయి, చాలా తెల్లగైండు, చాలా చిక్కగైండు" అని మాట్లాడుకునేవాళ్ళు. వాస్తవం అధ్యక్షా. ఎందుకంటే, ఉపరితల జలాలు తాగితే, సురక్షితమైన త్రాగునీరు అందుబాటులోకి వస్తే ప్రజల ఆరోగ్యం దానంతటదే బాగుపడుతుంది. అదేవిధంగా, మొత్తం తెలంగాణ ప్రజలందరికీ కూడా ఉపరితల జలాలు, సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ఈ "మిషన్ భగీరథ" కార్యక్రమం చాలా తోడ్పడుతుంది.

అదేవిధంగా, "మిషన్ కాకతీయ". "మిషన్ కాకతీయ" ద్వారా సాగునీరు అందించడం లక్ష్యం. కాగా, బోర్ల ద్వారా వచ్చిన నీటితో పంటలు పండిస్తే, ఆ పంటలకు తెగుళ్ళు ఎక్కువగా సోకుతాయి, ఎరువులు ఎక్కువగా అవసరం పడతాయి. దానివల్ల ప్రజల ఆరోగ్యంపై పరోక్షంగా ప్రభావం పడుతోంది. అదే ఉపరితల జలాల ద్వారా పంటలను పండిస్తే, ఆ పంటకు ఎరువులు తక్కువ పడతాయి, పురుగుమందుల వాడకం కూడా తక్కువగా ఉంటుంది. ఆవిధంగా చేతికివచ్చే పంట కూడా మంచి బలమైన ఆహారంగా ఉంటుంది కాబట్టి, ప్రజల ఆరోగ్యం కూడా మెరుగుపడేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుంది.

మంచి గాలి కూడా ప్రజల ఆరోగ్యానికి అవసరం. "హరితహారం" ముఖ్య ఉద్దేశ్యం కూడా అదే. కలుషిత వాతావరణంతో ప్రజలు ఎన్నో అనారోగ్యాలకు గురవుతున్నారు. ఈ "హరితహారం" కార్యక్రమం ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది. ఈవిధంగా ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజల ఆరోగ్యం మెరుగుపడేందుకు ప్రయత్నం చేస్తోంది.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ముందుచూపుతో, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో పురోగమించేవిధంగా, ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించే దిశగా మంచి మంచి కార్యక్రమాలను చేపట్టారని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు ఇందాక మాట్లాడుతూ, కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. సోదరీమణి, శ్రీమతి ఆకుల లలిత గారు కొన్ని ఆసుపత్రులను నిర్మించినా, ప్రారంభించలేదని చెప్పారు. ఆ విషయం నిజమే. సిబ్బంది కొరత ఉంది. సిబ్బంది నియామక ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. సిబ్బంది నియామకం పూర్తి కాగానే, ప్రారంభించవలసిన ఆసుపత్రులను వెంటనే ప్రారంభించడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

పెద్దలు, గౌరవనీయులు, షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల గురించి ప్రస్తావించడం జరిగింది. ఇప్పటికే అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డయాలసిస్ సెంటర్లు, ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్స్, ల్యాబ్ ఫెసిలిటీస్‌ను పూర్తిస్థాయిలో కల్పించడం జరిగింది. అందువల్ల, బీద ప్రజలకు అత్యవసర సేవలు అందుబాటులోకి వచ్చాయి. గతంలో, జిల్లా ఆసుపత్రుల్లో కూడా ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్స్ లేక, ఆ ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారు. 350 పడకలున్న కరీంనగర్ లాంటి పెద్ద ఆసుపత్రుల్లో కూడా గతంలో ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్స్ లేవు. కరీంనగర్, నిజామాబాద్ ఆసుపత్రుల్లో మెడికల్ కాలేజీ వచ్చిన తరువాత ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్స్‌ను

ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, అన్ని జిల్లా ఆసుపత్రుల్లో ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్స్, డయాలసిస్ సెంటర్లు, డయాగ్నొసిస్ ఫెసిలిటీస్‌ను కల్పించడం ద్వారా, ఇప్పటికే ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

అటెండెంట్ బ్లాకుల ఏర్పాటు గురించి, గౌరవ సభ్యులు షబ్బీర్ అలీ గారు ప్రస్తావించారు. ఇప్పటికే, చాలా ఆసుపత్రుల్లో అటెండెంట్ బ్లాకులను ఏర్పాటు చేయడం జరిగింది. పేట్లబురుజులోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్థలాభావం ఉంది. అందుకోసం, ప్రక్కనే ఉన్న పోలీసు శాఖకు చెందిన స్థలం కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. ఆ స్థలం లభ్యం కాగానే అక్కడ కూడా అటెండెంట్ బ్లాకులను ఏర్పాటు చేస్తాం.

అదేవిధంగా, దినపత్రికల్లో అక్కడక్కడా వచ్చే నెగటివ్ వార్తల గురించి ప్రస్తావించడం జరిగింది. ఈమధ్య కాలంలో ఆరోగ్య శాఖ గురించి వచ్చినన్ని పాజిటివ్ వార్తలు గతంలో ఎప్పుడూ రాలేదు. గతంలో ఆరోగ్య శాఖకు సంబంధించిన నెగటివ్ వార్తలు ఎక్కువగా ఉంటూ, పాజిటివ్ వార్తలు చాలా తక్కువగా ఉండేవి. ఇప్పుడు నెగటివ్ వార్తలు చాలా తక్కువగా ఉంటున్నాయి. ఎక్కడో ఒకటి తప్ప, నూటికి నూరు శాతం అన్నీ పాజిటివ్ వార్తలే వస్తూ ఉన్నాయి. దాదాపు 200 పాజిటివ్ వార్తలు "కేసిఆర్ కిట్" పథకం గురించి రావడం జరిగింది.

కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, "కేసిఆర్ కిట్" అనేది మహిళల కార్యక్రమమని మాట్లాడడం జరిగింది. వాస్తవం అధ్యక్షా. ఈ పథకం మహిళలతోపాటు, మొత్తం సమాజ ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమం.

గౌరవ సభ్యులు భూపతిరెడ్డి గారు మాట్లాడుతూ, 4 విడతలుగా ఇస్తున్న ఆర్థిక చేయూతని గురించి ప్రస్తావించారు. చివరి వరకూ తల్లీ, బిడ్డలకు అన్ని రకాల ఆరోగ్య సేవలు క్రమం తప్పకుండా అందాలనే ఆలోచన చేసి ఈ కార్యక్రమాన్ని జాగ్రత్తగా రూపొందించడం జరిగింది. బిడ్డ పుట్టిన 9 నెలల వరకు 4 విడతలుగా ఇచ్చే ఆర్థిక చేయూతను మొదటి విడతలో రూ.3,000/-, రెండవ విడతలో రూ.4,000/-లుగా ఇస్తూ, చివరగా బిడ్డ పుట్టి, ఆ బిడ్డకు వ్యాక్సినేషన్ పూర్తి అయ్యిన తరువాత రూ.3,000/-లు ఇవ్వడం జరుగుతోంది. ఇప్పుడు ప్రసవం అయిన తరువాత నుండి ఇచ్చే మొత్తంలోంచి కొంత మొత్తాన్ని ప్రసవానికంటే ముందు ఇచ్చేవిధంగా సర్దుబాటు చేస్తే ఎలావుంటుందనే ఆలోచన కూడా చేస్తున్నాం. నిపుణులతో, పథక లబ్ధిదారులైన గర్భిణీ మహిళలతో కలిసి ఆలోచించి ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ప్రైవేటు ఆసుపత్రులకు కూడా "కేసిఆర్ కిట్" పథకాన్ని వర్తింపజేయాలని గౌరవ సభ్యులు కోరడం జరిగింది. అది సాధ్యం కాదు. ప్రభుత్వ ఆసుపత్రులకే ఈ కార్యక్రమం పరిమితం కావాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులను బలపరచడం జరుగుతోంది. ఈ కార్యక్రమం రూపుదిద్దుకునే దశలోనే, భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు ఎంతవరకు పెరిగే అవకాశముంది? అందుకు తగ్గట్లుగా ఎటువంటి చర్యలు తీసుకోవాలి? అని ముందుగానే ఒక అంచనాకు వచ్చి, ఆ విధమైన చర్యలను ఇప్పటికే చేపట్టడం జరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని నిర్ణయించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం అనేది ఇబ్బందికరంగా ఉంటుంది.

సిజేరియన్ ఆపరేషన్స్ మన రాష్ట్రంలో చాలా ఎక్కువగా ఉన్నాయి. చాలా రోజులుగా ఈ విషయం పెద్దగా వెలుగులోకి రాలేదు. ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయనే విషయం వాస్తవం. ఈమధ్య కాలంలో, "కేసిఆర్ కిట్" పథకం అమలులోకి వచ్చిన తరువాత, ప్రభుత్వాసుపత్రుల్లో సహజ ప్రసవాలు పెరగడం వల్ల, సిజేరియన్ ఆపరేషన్స్ కూడా చాలా వరకు తగ్గాయి. గతంతో పోలిస్తే, ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా సిజేరియన్ ఆపరేషన్లు తగ్గుముఖం పట్టాయి. ఎందుకంటే, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాం. ప్రైవేటు ఆసుపత్రుల్లో జరిగే సర్జరీల వివరాలను ప్రతీ నెలా తప్పనిసరిగా ప్రభుత్వానికి నివేదిక పంపాలనే కండిషన్‌ను కూడా విధించాం. అంతేకాకుండా, ప్రైవేటు ఆసుపత్రుల్లో జరిగే సర్జరీల విషయమై ప్రభుత్వ డాక్టర్ల ద్వారా చెక్‌చేయడం జరుతున్నందున, సర్జరీలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ, మంచి కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వాన్ని అభినందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా, గౌరవ సభ్యులు చేసిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకొని, మున్ముందు మంచి నిర్ణయాలు తీసుకొని, బ్రహ్మాండమైన కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్ళి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని, ఆరోగ్యవంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించేందుకు నిరంతర కృషిచేస్తామని తెలియజేస్తున్నాను.

**శ్రీ కర్నె ప్రభాకర్:-** అధ్యక్షా, "కేసీఆర్ కిట్" అనేది చాలా చక్కని కార్యక్రమం. అందరూ కూడా నిజంగా చాలా బాగుందని చెప్తున్నారు. దానిలో అనుమానమేమీ లేదు. ఇలాంటి మంచి కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో అప్పుడప్పుడూ కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయని పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. పేట్లబురుజులో ఈమధ్య కాలంలో పేషెంట్ల నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని టీవీల్లో వచ్చింది. ఎందుకంటే, కొందరు అటువంటి సంపాదనకు వారసత్వంగా అలవాటుపడి ఉన్నారు. వాళ్ళను నియంత్రించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు:-** అధ్యక్షా, మంత్రిగారు చాలా చక్కగా వివరించారు. వాస్తవంగా కూడా చాలా పురోగతి కనిపిస్తోంది. ముఖ్యంగా హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో రోజు రోజుకూ పేషెంట్లు ఎక్కువ అవుతున్నారు. ఆ ఆసుపత్రి లోపల చాలా చక్కని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని తీసుకువస్తున్నారు. కానీ, మొన్న పడిన వర్షాలకు చాలా చోట్ల లీకేజి జరుగుతోంది. ప్రభుత్వం దగ్గర కొత్త భవనాలను నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. ఆ ప్రతిపాదన ఏ దశలో ఉందనే విషయంలో మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా, ప్రభుత్వం మంచి మంచి పథకాలను ప్రవేశపెట్టినందున, గతంలో కంటే కూడా ఎక్కువగా పేషెంట్లు ప్రభుత్వాసుపత్రులకు పోతున్నారు. దానివల్ల ఏర్పడుతున్న ఓవర్‌క్రౌడ్‌ను ఏవిధంగా అధిగమిస్తారో మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): منسٹر صاحب پرمشن۔اس لئے' کیوں کیہ بی بی نگر کے ہاسپٹل کو AIMS میں تبدیل کرنے کا وعدہ کیا تھا اب اس کا کونسا موقف ہے۔ outpatient تو شروع کردیا گیا' بڑی بلڈنگ' وسیع تر اراضی ہے اس کو جس طریقہ سے develop ہونا تھا نہیں کیا گیا۔ یہاں پر ایک علحدہ عمارت میں زچگی خانہ کا شعبہ قائم کیا جائے۔ بلڈنگ بہت بڑی ہے، اور زمین بھی hundred acres of land ہے، اس کو بھی develop کیا جائے۔

**శ్రీ సబావత్ రాములు నాయక్ :-** అధ్యక్షా, "కేసీఆర్ కిట్" పథకం చాలా మంచిగా ఉంది. నేను నీలోఫర్ ఆసుపత్రిలో పుట్టాను. పుట్టగానే, ఒక తెల్లటి గుడ్డలో చుట్టి అటు పడేశారని మా అమ్మ చెప్పింది. నేనూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే పుట్టాను. అందుకే ఈ విషయం ప్రస్తావిస్తున్నాను. అటువంటిది "కేసీఆర్ కిట్"లో "జాన్సన్ అండ్ జాన్సన్" ఉత్పత్తులున్నాయి. ఈ "జాన్సన్ అండ్ జాన్సన్" ఉత్పత్తుల్ని ఎస్సీ, ఎస్టీలు ఎక్కడ చూడగలరు, బిసిలు ఎక్కడ చూడగలరు? మైనారిటీలు ఎక్కడ చూడగలరు? ఇది చాలా మంచి కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని మరింత మంచిగా చేసేందుకు ఇంకా సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుంది.

**డా. సి. లక్ష్మారెడ్డి :** అధ్యక్షా, కర్నె ప్రభాకర్ గారు చెప్పినట్లు అక్కడక్కడ పేషెంట్ల నుండి డబ్బులు వసూలు చేసే విషయం గురించి చూస్తే, గతానికంటే ప్రస్తుతానికి చాలా వరకు తగ్గింది. అటువంటి చర్యలకు పాల్పడిన వాళ్ళను ఇప్పటికే సస్పెండ్ చేయడం జరిగింది. అదేవిధంగా, క్రిందిస్థాయి సిబ్బందికి సంబంధించిన జీతాలను పెంచడం జరిగింది. దానివల్ల, పేషెంట్ల నుండి డబ్బులు వసూలు చేయడం కొంతమేర తగ్గింది.

బీబీనగర్ నిమ్స్ గురించి పెద్దలు అడగడం జరిగింది. అక్కడ ఎయిమ్స్ హాస్పిటల్ గురించిన ప్రతిపాదనలున్నాయి. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమయంలో పార్లమెంటులో ఈ విషయమై చెప్పడం జరిగింది. కానీ, అది పూర్తి స్థాయిలో ఆచరణకు రాలేదు. కేంద్ర ప్రభుత్వం నుండి తగిన నిర్ణయం వచ్చిన తరువాత ఎయిమ్స్ గురించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతానికి బీబీనగర్‌లో ఇప్పటికే ఉన్న నిమ్స్ ఆసుపత్రిలో ఓ.పీ. సేవలను ప్రారంభించడం జరిగింది. తొందరలోనే ఐ.పి. సేవలను కూడా ప్రారంభిస్తాం.

ఎం.ఎస్.ప్రభాకర్ రావు గారు చాలా మంచి సూచనలను ఇస్తారు. మొన్ననే ఫెర్టిలిటీ గురించి మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలోకి దాన్ని తీసుకుంటే బాగుంటుందని చెప్పడం జరిగింది. వెంటనే, అధికారులతో సంప్రదించి, తొందరలోనే ప్రభుత్వ రంగంలో ఫెర్టిలిటీ సెంటర్‌ని ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఉస్మానియా భవనం విషయంలో హెరిటేజ్ ప్రాబ్లమ్ ఉంది. ఆ భవనాలు ఏవిధంగా ఉంటే బాగుంటుందని ఆలోచనలు చేస్తున్నాం. తొందరలోనే దాన్నికూడా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది.

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:-** 8 నవంబరు 2017, బుధవారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(Then the House adjourned at 1.37 P.M. to meet again at 10.00 A.M. on 8th November, 2017.)

* * *

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**